ప్రభాత
# నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | TGTEL/25/A0100 | వాస్తవాలే వార్తలుగా..

20.7.2025
ఆదివారం Sunday
సంపుటి (volume): 1
సంచిక (Issue): 45
పేజీలు : 20
Pages : 20
వెల రూ. 2.00
Published from : Hyderabad
Circulated to : Telangana

## రిపోర్టర్లు కావలెను
జర్నలిజంలో ఆసక్తి ఉన్నవారికి
నేటి సాక్షి ఆహ్వానం పలుకుతుంది.
తెలుగు రాష్ట్రాలలో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తి, అనుభవం ఉన్నవారు ఈ క్రింది నంబర్లకు కాల్ చేసి సంప్రదించగలరు.
9119949944
7897222788 - 7897222789

## 'మెట్‌పల్లి క్లబ్'పై సిండికేట్ కన్ను!?



.. వివరాలు 6లో

- రూ.2 కోట్లు స్వాహాకు రంగం సిద్ధం?
- వాస్తవ విలువ కంటే తక్కువ ధరకు టెండర్?
- 50 ఏళ్లుగా పెరుగుతూ వస్తున్న 'ఆస్తి'కి ఎసరు?
- 400 మంది సభ్యుల్లో తొలితరం వ్యవస్థాపకులంతా మృతి
- మధ్యలో వచ్చిన 186 మందిలో కొందరు 'క్లబ్' ఆస్తి కైంకర్యానికి ప్లానింగ్!
- వైరలవుతోన్న 'మెట్‌పల్లి-క్లబ్' యవ్వారం



## అమ్మా బైలెల్లినాదో

'తెలంగాణ రాష్ట్ర పండుగ' బోనాల జాతర
'ఆషాఢ'మంతా గ్రామదేవతలకు 'రక్తతర్పణ'లే!
కులాలు వారీగా ఇంటికో బోనం

05

## కులగణనతో అభ్యున్నతి

- బీసీలకు సామాజిక న్యాయం
- కులగణన కేవలం డేటా సేకరణ కాదు
- తెలంగాణ మెగా హెల్త్ చెకప్
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- ప్రభుత్వానికి నివేదిక అందచేసిన జస్టిస్ సుదర్శన్ రెడ్డి




**హైదరాబాద్ :** రాష్ట్రంలో జరిగిన కులగణన కేవలం డేటా సేకరణ కాదని.. ఇది తెలంగాణ మెగా హెల్త్ చెకప్‌గా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభివర్ణించారు. రాష్ట్రంలో బీసీల అభ్యున్నతికి, సామాజిక న్యాయం అమలు చేసేందుకు కులగణన ఉపయోగపడుతుందన్నారు. కులగణనపై సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్ రెడ్డి నేతృత్వంలోని నిపుణుల కమిటీ ఎంసీహెచ్‌ఆర్‌డీలో సీఎం రేవంత్‌రెడ్డితో సమావేశమైంది. 300 పేజీల నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది. కులాల వారీగా వెనుకబాటుతనాన్ని విశ్లేషించిన కమిటీ.. కొత్త పాలసీలతో పాటు ప్రస్తుత విధానాలను మెరుగుపరిచేందుకు అవసరమైన సూచనలను నివేదికలో పొందుపర్చింది. కమిటీ సూచనలపై కేబినెట్‌లో చర్చించి ప్రభుత్వం నిర్ణయాలు తీసుకోనుంది. వెనుకబాటుతనంలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల మధ్య తేడాలు, వాటికి కారణాలను కూడా అధ్యయనం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలో నిర్వహించిన సర్వే చరిత్రాత్మకమైందని.. దేశానికి రోల్ మోడల్‌గా మారుతుందని నిపుణుల కమిటీ అభిప్రాయపడింది. రాష్ట్రంలో చేపట్టిన కులగణనను అధ్యయనం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం నియమించిన స్వతంత్ర నిపుణుల కమిటీ ప్రభుత్వానికి తమ నివేదికను సమర్పించింది. ఎంసీహెచ్‌ఆర్డీలో జరిగిన సమావేశంలో

మిగతా 2 లో



## 2026 నాటికి కాజీపేటలో రైల్వేకోచ్‌ల ఉత్పత్తి

### 750 కోట్లతో రైల్వే మాన్యుఫాక్చరింగ్ యూనిట్

కాజీపేట రైల్వే మానుఫ్యాక్చరింగ్ ప్రా జెక్ట్ వల్ల చాలా మందికి ఉపాధి అవ కాశాలు కలుగుతాయని రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ అన్నారు. దేశం లోనే ఇది.. పెద్ద రైల్వే మానుఫ్యాక్చరిం గ్ యూనిట్ అని.. వందేభారత్ బోగీ లు కూడా ఇక్కడే తయారవుతాయ ని వెల్లడించారు. 2026 నాటికి కా జీపేటలో రైల్వే కోచ్‌ల ఉత్పత్తి ప్రారం భం అవుతుందని.. కాజీపేట నుంచి త్వరలోనే 150 లోకోమోటివ్‌లు కూడా ఎగుమతి అవుతాయని కేంద్రమంత్రి చెప్పారు. త్వరలోనే కాజీపేట కోచ్ ఫ్యాక్టరీలో మెట్రో కోచ్‌లు కూడా తయావుతాయని రైల్వే మంత్రి చెప్పారు.

- శరవేగంగా సాగుతున్న కోచ్ ఫ్యాక్టరీ పనులు
- వందేభారత్ బోగీలు కూడా ఇక్కడే తయారీ
- పనులను పరిశీలించిన అశ్వినీ వైష్ణవ్, కిషన్ రెడ్డి

**హనుమకొండ :** ప్రధాని మోదీ నాయకత్వంలో భారతీయ రైల్వేలు పురోగమిస్తున్నాయని మంత్రి వెల్లడించారు. కాజీపేటలో రూ.750 కోట్లతో రైల్వే మాన్యుఫాక్చరింగ్ యూనిట్ పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. పనుల పరిశీలన నిమిత్తం శనివారం కేంద్రమంత్రులు యూనిట్‌ను సందర్శించారు. తెలంగాణలో ఇదో పెద్ద ప్రాజెక్టు అని చెప్పిన కేంద్రమంత్రి..

మిగతా 2 లో



## ఇక స్టేట్ ఫైట్

- బీఆర్ఎస్ నుంచి రావడానికి అనేక కారణాలు
- పదవుల కోసం ఏనాడూ పార్టీ మారలేదు
- ఈటెల రాజేందర్ వ్యాఖ్యలు

.. వివరాలు 3లో



## పదేళ్లు నేనే సీఎం అని ఎలా అంటారు

- ఇది కాంగ్రెస్ విధానాలకు పూర్తిగా వ్యతిరేకం
- రేవంత్ వ్యాఖ్యలపై ఎక్స్ వేదికగా రాజగోపాల్ అభ్యంతరం

.. వివరాలు 2లో



## హైకోర్టు సీజేగా జస్టిస్ ఏకే సింగ్ ప్రమాణం

రాజ్‌భవన్‌లో ప్రమాణం చేయించిన గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ
సీఎం రేవంత్ తదితరుల హాజరు

**హైదరాబాద్ :** తెలంగాణ హైకోర్టు కొత్త ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ ఆపరేశ్ కుమార్ సింగ్ (ఏకే సింగ్) ప్రమాణ స్వీకారం చేశారు. రాజ్ భవన్‌లో మధ్యాహ్నం 12:30 గంటలకు జస్టిస్ ఏకే సింగ్‌తో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి చైర్మన్ సుఖేందర్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ప్రభుత్వ సలహాదారు, డీజీపీ, హైకోర్టు న్యాయమూర్తులు, తెలంగాణ మంత్రులు తదితరులు హాజరయ్యారు.

.. వివరాలు 2లో



## మరిదితో ఎఫైర్

భర్తను కరెంట్ షాక్ ఇచ్చి చంపిన భార్య
ఢిల్లీలో మరో ఘటన

.. వివరాలు 4లో

# 2026 నాటికి కాజీపేటలో రైల్వే కోచ్‌ల ఉత్పత్తి



మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా ప్రాజెక్ట్ నిర్మాణ పనుల పురోగతిని అధికారులు కేంద్ర మంత్రులకు వివరించారు. అనంతరం అశ్విని వైష్ణవ్ మీడియాతో మాట్లాడుతూ..కాజీపేటలో మెగా రైల్వే కోచ్ ఫ్యాక్టరీని కేంద్రం నిర్మిస్తోందని..పనులు వేగంగా సాగుతున్నా యని అన్నారు. కాజీపేట రైల్వే కోచ్ పరిశ్రమ వరంగల్ జిల్లా ప్రజల చిరకాల వాంఛ అని.. ఆ కోరికను ప్రధాని నరేంద్ర మోదీ నెరవేర్చారని రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ అన్నారు. కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, రైల్వే మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ పనులను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితో కలిసి ఆయన పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతిని అధికారులు కేంద్ర మంత్రులకు వివరించారు. భవిష్యత్తులో కాజీపేట ఫ్యాక్టరీలో మెట్రో కోచ్‌లు కూడా తయావుతాయని అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. వరంగల్ ప్రజల కోరికను ప్రధాని నరేంద్ర మోడీ నెరవేర్చారని రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. కాజీపేట రైల్వేకోచ్ పరిశ్రమ అనేది వరంగల్ జిల్లా ప్రజల చిరకాల వాంఛ అని అన్నారు. కాజీపేట రైల్వే కోచ్ పరిశ్రమ అనేది 40 ఏళ్ల పోరాటమని, పివి నరసింహారావు కూడా కాజీపేట రైల్వేకోచ్ ఫ్యాక్టరీ కోసం ప్రయత్నించారని కిషన్ రెడ్డి అన్నారు. రైల్వే వ్యాగన్లు, కోచ్ లు, ఇంజిన్ల తయారీ పరిశ్రమను కాజీపేటకు ప్రధాని మంజూరు చేశారని, మోడీ ఏదైనా మాట ఇస్తే.. తప్పకుండా నెరవేరుస్తారని పేర్కొన్నారు.మోడీ గ్యారెంటీకి ప్రతిరూపమే కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ అని కోచ్ ఫ్యాక్టరీకి ప్రధాని స్వయంగా భూమిపూజ చేశారని అన్నారు. కోచ్ ఫ్యాక్టరీతో 3 వేల మందికి నేరుగా ఉపాధి కల్పిస్తామని, తెలంగాణలోని 40 రైల్వే స్టేషన్లను ఆధునికరిస్తున్నాం అని తెలియజేశారు. వరంగల్ కు ఎయిర్ పోర్టు కూడా ఇప్పటికే రావాల్సి ఉందని, ఎయిర్ పోర్టుకు భూములివ్వాలని గతంలో మాజీ సిఎం కెసిఆర్ ను కోరామని చెప్పారు. భూసేకరణ గురించి ఈ ప్రభుత్వాన్ని కూడా అడుగుతున్నామని, ఎంత త్వరగా భూమిలిస్తే.. అంత త్వరగా ఎయిర్ పోర్టు పూర్తవుతుందని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. కాజీపేట మానుఫ్యాక్చరింగ్ యూనిట్ తెలంగాణ ప్రజల చాలా ఏళ్ల కల అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు.



## హైకోర్టు సీజేగా ఏకే సింగ్ ప్రమాణం

మొదటి పేజీ తరువాయి

కాగా తెలంగాణ హైకోర్టు ఏర్పాటైన తర్వాత జస్టిస్ ఏకే సింగ్ ఏడవ చీఫ్ జస్టిస్ గా నియమితులయ్యారు. త్రిపుర హైకోర్టు సీజేగా పనిచేస్తున్న ఆయన బదిలీపై తెలంగాణకు వచ్చారు. ప్రస్తుతం తెలంగాణ హైకోర్టుకు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా వ్యవహరించిన జస్టిస్ సుజయ్ పాల్ కోల్‌కతా హైకోర్టుకు బదిలీ అయ్యారు. జస్టిస్ ఆపరేష్ కుమార్ సింగ్ 1965 జులై 7న జన్మించారు. ఆయన ఢిల్లీ విశ్వవిద్యాలయం నుంచి ఎల్ఎల్‌బీ పట్టా పొందారు. 1990 నుంచి 2000 వరకు ఉత్తరప్రదేశ్ హైకోర్టులో న్యాయవాదిగా పని చేశారు. 2001లో జార్ఖండ్ హైకోర్టులో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేశారు. 2012 జనవరి 24న జార్ఖండ్ హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2021 ఏప్రిల్ నుంచి జార్ఖండ్ రాష్ట్ర న్యాయ సేవల అథారిటీ ఎగ్జిక్యూటివ్ చైర్మన్‌గా 2022 నుంచి 2023 వరకు జార్ఖండ్ హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా పని చేశారు. 2023 ఏప్రిల్ 17న త్రిపుర హైకోర్టు సీజేగా పదోన్నది పొందగా తాజాగా ఆయనను తెలంగాణ హైకోర్టుకు సీజేగా నియమిస్తూ కొలీజియం సిఫార్సు చేసింది. ఈ సిఫార్సును రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదించారు.

## పదేళ్లు నేనే సీఎం అని ఎలా అంటారు

### రేవంత్ వ్యాఖ్యలపై ఎక్స్ వేదికగా రాజగోపాల్ అభ్యంతరం

**హైదరాబాద్, జూలై 19:** పదేళ్లూ నేనే సీఎం అని రేవంత్ రెడ్డి అనడం కాంగ్రెస్ పార్టీ విధానాలకు వ్యతిరేకం అని కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. ఇలా అనడం కాంగ్రెస్‌లో లేదని ఆయన శనివారం ట్వీట్ చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం కొల్లాపూర్ మండలం జటప్రోలులో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌కు సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 2034 వరకు ఈ పాలమూరు బిడ్డ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉంటాడని, పాలమూరు గడ్డ నుంచి ప్రభుత్వాన్ని నడిపిస్తాడని అన్నారు. అయితే ఈ వ్యాఖ్యలపై మునుగోడు కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్పందిస్తూ రేవంత్ వ్యాఖ్యలను తప్పు పట్టారు. రాబోయే పదేళ్లు నేనే ముఖ్యమంత్రి అని రేవంత్ రెడ్డి ప్రకటించుకోవడం కాంగ్రెస్ పార్టీ విధానాలకు వ్యతిరేకం అన్నారు. జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్‌లో అధిష్ఠానం ఆదేశాల మేరకు, ప్రజాస్వామ్యబద్ధంగా ముఖ్యమంత్రి ఎన్నిక ఉంటుంది. తెలంగాణ కాంగ్రెస్‌ను వ్యక్తిగత సామ్రాజ్యంగా మార్చుకునే ప్రయత్నాలను నిఖార్సయిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సహించరుని అంటూ కామెంట్ రాశారు.

## ఆర్ఎస్ ప్రవీణ్‌కు సిట్ నోటీసులు

**హైదరాబాద్, జూలై 19:** ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో విచారణలో భాగంగా మాజీ ఐపీఎస్ అధికారి, బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు సిట్ అధికారులు నోటీసులు అందించారు. నోటీసు అందుకున్న రెండు రోజుల్లో ఉదయం 11 నుండి సాయంత్రం 6 గంటల్లోపు వాగ్మూలం ఇచ్చేందుకు తమ కార్యాలయానికి రావాలని పేర్కొన్నారు. కాగా సిట్ నోటీసులపై ప్రవీణ్ కుమార్ స్పందించ లేదు. వాగ్మూలం ఇచ్చేందుకు ఆయన నిరాకరించినట్లు తెలుస్తోంది. బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా వాంగ్మూలం ఇవ్వాల్సి వస్తుందనే నిరాకరిస్తున్నట్లు సమాచారం. అయితే ఈనెల 14 న ప్రవీణ్ కుమార్‌కు సిట్ నోటీసులు ఇవ్వగా ఆయన ఇంకా స్పందించలేదు. గతంలో బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు హోదాలో.. బీఆర్ఎస్ ప్రభుత్వం తన ఫోన్ ను హ్యాక్ చేస్తుందని, ఫోన్ ట్యాపింగ్ కి పాల్పడుతుందని కేంద్ర ఎన్నికల సంఘంతో డీజీపీకి ఆయన ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. వాటి ఆధారంగానే ప్రవీణ్ కుమార్‌కు నోటీసులు ఇచ్చారు.

## జూబ్లీహిల్స్ గెలుపు మాదే: టీపీసీసీ చీఫ్

**హైదరాబాద్, జూలై 19:** జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ విజయం సాధిస్తుందని టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. అభ్యర్థిని పార్టీ కేంద్ర కమిటీ నిర్ణయిస్తుందని అన్నారు. ఎవరు పోటీలో ఉన్నా కాంగ్రెస్ విజయం లక్ష్యంగా కృషి చేస్తామని అన్నారు. బనకచర్ల విషయంలో హరీశ్‌రావు అబద్ధాలు చెబుతున్నారని విమర్శించారు. ప్రజల ఆకాంక్షల మేరకే తెలంగాణలో పాలన జరుగుతోందని వివరించారు. నిత్యం విమర్శలే లక్ష్యంగా హరీష్ రావు ఎజెండాగా ఉందన్నారు. అంతకుముందు జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో పలువురు నేతలు కాంగ్రెస్‌లో చేరారు. ఎంపీ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో మురళీగౌడ్, సంజయ్‌గౌడ్ పార్టీలో చేరారు. వారికి మహేశ్‌కుమార్ గౌడ్ కండువా కప్పి ఆహ్వానించారు.

## ఉరేసుకుని స్కూల్ టీచర్ ఆత్మహత్య

### స్నేహితుల వేధింపులే కారణమంటూ సెల్ఫీ



**మెదక్, జూలై 19:** మేడ్చల్‌లోని లాడ్జిలో మెదక్ జిల్లాకు చెందిన గవర్నమెంట్ స్కూల్ టీచర్ ఉరేసుకుని చనిపోయన ఘటన కలకలం రేపింది. మెదక్ పట్టణానికి చెందిన గవర్నమెంట్ టీచర్ కాముని రమేష్(52) శనివారం మేడ్చల్‌లోని ఓ లాడ్జిలో ఉరేసుకుని ప్రాణం తీసుకున్నాడు. చనిపోయే ముందు తీసుకున్న సెల్ఫీ వీడియోలో తన చావుకు ఫ్రెండ్స్ వేధింపులు కారణమని రమేష్ చెప్పాడు. ప్రస్తుతం హవేలీ ఘనపూర్ మండలం సర్దన జిల్లా పరిషత్ హై స్కూల్‌లో ఇంగ్లీష్ స్కూల్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న రమేష్ గతంలో తెలిసిన వారి దగ్గర పెద్ద మొత్తంలో అప్పులు చేశాడు. అప్పులు, వడ్డీలు భారమై చెల్లించలేక రమేష్ ఏడాది కిందట చేతులెత్తేశాడు. అప్పులిచ్చిన వారి ఒత్తిడితో మెదక్‌లో ఉన్న సొంత బిల్డింగ్, ప్లాట్లు అమ్మి అప్పులు చెల్లించాడు. తీసుకున్న అప్పులు చెల్లించినప్పటికీ కొందరు ఇంకా డబ్బులు ఇవ్వాలని వేధిస్తున్నారని, కోర్టులో చెక్ బౌన్స్ కేసులు వేసి ఇబ్బంది పెడుతున్నారని, భార్య, పిల్లలను రోడ్డుకు ఈడ్చారని రమేష్ ఆవేదన వ్యక్తం చేశాడు. తన మరణానికి కారణం అయిన వారిని కఠినంగా శిక్షించాలని సెల్ఫీ వీడియోలో ముఖ్యమంత్రి, మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావ్‌కు రమేష్ విజ్ఞప్తి చేశాడు. విషయం తెలుసుకున్న పోలీసులు శవాన్ని స్వాధీనం చేసుకుని పోస్ట్‌మార్టమ్‌కు పంపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## కులగణనతో బీసీల అభ్యున్నతి

మొదటి పేజీ తరువాయి

ముఖ్యమంత్రితో ఇండిపెండెంట్ ఎక్స్పర్ట్ వర్కింగ్ గ్రూప్ చైర్మన్ జస్టిస్ సుదర్శన్ రెడ్డి అధ్వర్యంలోని నిపుణులు సమావేశమయ్యారు. సీఎంతో పాటు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, ఉత్తమ్ కుమార్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్, సీతక్క, సిఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ఎంపీ మల్లు రవి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సిఎం ముఖ్య కార్యదర్శి వి. శేషాద్రి, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా, సాంఘీక సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శి ఈ.శ్రీధర్, గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి ఏ. శరత్ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. వర్కింగ్ గ్రూప్ ఛైర్మన్ జస్టిస్ సుదర్శన్ రెడ్డి, వైస్ చైర్మన్ ప్రొఫెసర్ కంచె అయిలయ్య, సభ్యులు ప్రొఫెసర్ శాంతా సిన్హా, ప్రొఫెసర్ హిమాన్షు, డా. సుఖదేవ్ తొరాట్, నిఖిల్ డే, ప్రొఫెసర్ భాంగ్య భూక్య, ప్రొఫెసర్ పురుషోత్తం రెడ్డి, ప్రొఫెసర్ జీన్ డ్రెజ్, ప్రొఫెసర్ థామస్ పికెట్టి, ప్రవీణ్ చక్రవర్తి, సెక్రటరీ అనుదీప్ దురిశెట్టి ఈ సందర్భంగా తమ నివేదికను అందించారు. ఈ సర్వే సైంటిఫిక్ అని నిరూపిత మైందని, తెలంగాణ నిర్వహించిన సర్వే చరిత్రాత్మకమని, దేశానికి రోల్ మోడల్ గా మారుతుందని నిపుణుల కమిటీ అభిప్రాయపడింది. నిపుణుల కమిటీ సమర్పించిన నివేదికలోని అంశాలను, సూచనలను కేబినెట్ లో చర్చించి ప్రభుత్వం తదుపరి చర్యలు తీసుకుంటుంది. సామాజిక న్యాయం, అన్ని వర్గాల సాధికారత లక్ష్యంగా దేశంలోనే మొదటిసారిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సామాజిక, ఆర్థిక, కుల సర్వేను నిర్వహించింది. మొదటి దశలో 2024 నవంబర్ 6వ తేదీ నుంచి డిసెంబర్ 25వ తేదీ వరకు 50 రోజుల పాటు రాష్ట్రమంతటా సర్వే నిర్వహించింది. రాష్ట్రంలో ఉన్న మొత్తం జనాభాకు చెందిన సమాచారం సేకరించేందుకు ప్రతి జిల్లాలో ప్రతి 150 కుటుంబాలను ఒక బ్లాక్ గా ఎంచుకుంది. ఒక్కో బ్లాక్ కు ఒక ఎన్యుమరేటర్ను, ప్రతి 10 మంది ఎన్యుమరేటర్లకు ఒక సూపర్వైజర్ను నియమించింది. రాష్ట్రవ్యాప్తంగా 1,03,889 మంది ఎన్యుమరేటర్లు, సూపర్ వైజర్లతో శాస్త్రీయంగా సర్వే చేయించింది. మొదటి విడతలో రాష్ట్రంలో రాష్ట్రంలో 96.9 శాతం కుటుంబాలను సర్వే చేసి ఆయా కుటుంబాల వివరాలను 36 రోజుల్లో డేటా ఎంట్రీ చేయించింది. మొదటి దశలో హౌస్ లిస్టింగ్ చేసిన కుటుంబాలు కొన్ని వేర్వేరు కారణాలతో సర్వేలో తమ వివరాలు నమోదు చేయకపోవటంతో ఫిబ్రవరి 16 నుంచి 28 వరకు రెండో విడతలో వివరాల నమోదుకు అవకాశం కల్పించింది. మీ సేవా కేంద్రాలు, జీహెచ్ఎంసీ, ఎంపీడీవో ఆఫీసులు, వెబ్సైట్ ద్వారా తమ వివరాలకు నమోదు చేయించింది. ఈ సర్వే వివరాల నివేదికను ప్రభుత్వం అసెంబ్లీకి సమర్పించింది. సర్వే ఫలితాలను అధ్యయనం చేసి విధాన నిర్ణయాలను రూపొందించేందుకు వీలుగా సర్వే డేటాను విశ్లేషించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రిటైర్డ్ సుప్రీంకోర్టు జడ్జి సుదర్శన్ రెడ్డి అధ్వర్యంలో 11 మంది సభ్యులతో స్వతంత్య్ర నిపుణుల వర్కింగ్ గ్రూప్ను ఏర్పాటు చేసింది. సర్వే ఫలితాలను విశ్లేషించి వివరణాత్మక నివేదికను అప్పగించే బాధ్యతను ఈ నిపుణుల కమిటీకి అప్పగించింది. వివిధ దఫాలుగా సమావేశాలు జరిపిన కమిటీ డేటాను సేకరించిన పద్ధతి నిశితంగా ఉందని గుర్తించింది. ప్రభుత్వ విధానాల రూపకల్పనతో పాటు ఇప్పుడు అమల్లో ఉన్న విధానాలను మెరుగుపరిచేందుకు, సామాజిక న్యాయం, సామాజిక సాధికారత మరియు వెనుకబడిన బలహీనవర్గాల వర్గాల అభ్యున్నతిని మెరుగుపరిచేందుకు సహాయపడుతుందని సూచించింది.

## నగరంలోని కాలుష్యకారక పరిశ్రల తరలింపు

### ఓఆర్ఆర్ అవతలికి వేగంగా తరలించాల్సిందే

### ఉన్నతస్థాయి సమీక్షలో డిప్యూటి సిఎం భట్టి



**హైదరాబాద్,జూలై19 :** ఓఆర్ఆర్ లోపల ఉన్న కాలుష్యకారక పరిశ్రమలన్నిటిని ఔటర్ రింగ్ రోడ్డుకు వెలుపల తరలించే పక్రియను వేగవంతం చేయాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. శనివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఆదాయ వనరుల సమీకరణ సమావేశంలో మంత్రులు, కమిటీ సభ్యులైన ఉత్తంకుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు, జూపల్లి కృష్ణారావులు పాల్గొన్నారు. పరిశ్రమల తరలింపునకు సంబంధించి విధి విధానాలు, తరలింపు కేలండర్ ను రూపొందించాలని, తరలింపు పక్రియకు తుది గడువును ఖరారు చేయాలని సబ్ కమిటీ సభ్యులు అధికారులను ఆదేశించారు. గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో ఉన్న రాజీవ్ స్వగృహ పథకం కింద వివిధ దశల్లో ఉన్న ఇల్లు, హౌసింగ్ బోర్డు ఆధ్వర్యంలో ఉన్న ఖాళీ స్థలాల విక్రయాలకు సంబంధించి సమావేశంలో సమీక్ష నిర్వహించారు. హౌసింగ్ బోర్డు ఆధ్వర్యంలో కొనసాగే బహిరంగ వేలం పక్రియ పారదర్శకంగా జరిగేలా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సబ్ కమిటీ సభ్యులు సూచించారు. సామాన్యులు, మధ్య తరగతి వర్గాలకు ఇల్లు అందుబాటులో ఉండేలా హౌసింగ్ బోర్డు అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. గత నెల రోజుల వ్యవధిలో వివిధ శాఖల ఆదాయాల పెరుగుదలపై ఆయా శాఖలో ఉన్న అధికారులు సమావేశంలో నివేదిక సమర్పించారు. కమర్షియల్ టాక్స్ శాఖలో 1.8 శాతం, స్టాంప్స్ మరియు రిజిస్ట్రేషన్ శాఖలో 3.6 శాతం, గనుల శాఖలో 7శాతం ఆదాయం పెరుగుదల ఉన్నట్టు అధికారులు మంత్రులకు నివేదించారు. సమావేశంలో చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ప్రదీప్ కుమార్ సుల్తానియా, పరిశ్రమల శాఖ స్పెషల్ సిఎస్ సంజయ్ కుమార్, గనుల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీధర్, మెట్రోపాలిటన్ ఏరియా నగర అభివృద్ధి శాఖ సెక్రటరీ,ఇలంబర్తి, హెచ్ఎండిఏ కమిషనర్ సర్ఫరాజ్, గనుల శాఖ కమిషనర్ శశాంక, కలెక్టర్లు హరిచందన, నారాయణరెడ్డి, టిజిటిడిసి మేనేజింగ్ డైరెక్టర్ వల్లూరు క్రాంతి, డిప్యూటీ సీఎం స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభాత నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
ఆదివారం 20 జూలై 2025 హైదరాబాద్


# పదవుల కోసం ఏనాడూ పార్టీ మారలేదు

- బిఆర్ఎస్ నుంచి రావడానికి అనేక కారణాలు
- ఇక నుంచి స్ట్రీట్ ఫైట్..
- హుజూరాబాద్ కార్యకర్తలతో ఈటెల రాజేందర్ వ్యాఖ్యలు



**హైదరాబాద్, జూలై 19:** హుజూరాబాద్ అనేక త్యాగాలకు అడ్డా అని బిజెపి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. హుజూరాబాద్ నుంచే అనేక పోరాటాలు చేశామన్నారు. కొందరు సామాజిక మధ్యమాల్లో తప్పుడు ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు. భారత రాష్ట్ర సమితి నుంచి బయటికి రావడానికి అనేక కారణాలు ఉన్నాయని చెప్పారు. తాను పదవుల కోసం పార్టీ మారలేదని చెప్పారు. హైదరాబాద్‌లోని శామీర్‌పేటలో హుజూరాబాద్ భాజపా కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో సీఎంగా ఉన్న కేసీఆర్‌కు నా నిర్ణయాలు మొహమాటం లేకుండా చెప్పాను. గతంలో హుజూరాబాద్ ఉపఎన్నికల్లో ప్రజల ఆత్మగౌరవం గెలిచింది. నేను అధికారంలో ఉన్నా.. ప్రతిపక్షంలో ఉన్నా.. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశా. గతంలో హుజూరాబాద్ అసెంబ్లీ ఎన్నికల్లో నా ఓటమికి చాలా మంది కుట్రలు చేశారు. ఇదే సందర్భంలో కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్‌కి పరోక్షంగా కౌంటర్ ఇచ్చారు. ఇక నుంచి అక్కడ స్ట్రీట్ ఫైట్ ఉంటుందని.. స్ట్రీట్ ఫైట్ మాత్రం ఉండదని స్పష్టం చేశారు. రాజకీయాల్లో అవమానాలు, అవహేళనలను దాటి తాను ముందుకు వచ్చానని చెప్పుకొచ్చారు. శత్రువుతో కొట్లాడవచ్చు కానీ కడుపులో కత్తులు పెట్టుకొనే వారితో పోరాటం చేయలేమని విమర్శించారు. భారతీయ జనతా పార్టీలో అన్నిరకాల అంశాలని పరిగణనలోకి తీసుకుంటారనే ఈ పార్టీలో చేరానని చెప్పుకొచ్చారు. రాజకీయాల్లో కొంతమంది ఉంటారని.. ఇతరులను ఎదగనివ్వకుండా చేయడమే వాళ్ల పని విమర్శించారు. కచ్చితంగా హుజురాబాద్ వస్తా.. మీ వెంట ఉంటానని హామీ ఇచ్చారు. తనను ఏడుసార్లు గెలిపించారని... ఎవరికీ భయపడేది లేదని రాజేందర్ స్పష్టం చేశారు. రాజకీయాల్లో చిన్న మనస్కులు, కురుస మనస్తత్వం ఉన్న వాళ్లు ఉంటారని తెలిపారు. వాళ్లు కడుపులో కత్తులు పెట్టుకొని ఉంటారుని.. అలాంటిది వారితో యుద్ధం చేయడం కష్టమే కానీ ఎదురెళ్లి నిలబడాలని చెప్పుకొచ్చారు. ఇక నుంచి హుజురాబాద్‌లో ప్రతి మండలానికి ఒక కార్యాలయం ఉంటుందని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రులు రాజశేఖర్‌రెడ్డి, రోశయ్య, కిరణ్ కుమార్ రెడ్డి ,కేసీఆర్ లాంటి వాళ్లతో తాను కొట్లాడానని గుర్తుచేశారు. సముద్రంలో తుఫాన్ వచ్చే ముందు సైలెంట్‌గా ఉంటదని చెప్పుకొచ్చారు. తన లాంటి వాళు మాట్లాడితే సమాజం రియాక్ట్ అవుతుందని.. తాను ప్రజల నుంచి వచ్చిన వాడినని, ప్రజలే తనకు న్యాయ నిర్ణేతలని ఈటెల స్పష్టం చేశారు.

# మన సంస్కృతిని కాపాడుకోవాలి

- తెలుగు వర్సిటీ ప్రతిభా పురస్కారాల్లో మంత్రి వివేక్



హైదరాబాద్, జూలై 19: మన సంస్కృతిని ను కాపాడుకోవాలని.. కల్చర్ బాగుంటేనే మంచి ఆలోచనలతో ముందుకు వెళ్తామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. శనివారం సు-రవరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్శటీలో 2024 ప్రతిభా పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి మంత్రి వివేక్ ముఖ్య అతిథిగా హాజరై.. విజేతలకు అవార్డులు ప్రదానం చేశారు. మొత్తం 12 రంగాల్లో విశేషమైన సేవలు అందించిన వారికి అవార్డులు అందజేసిన అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలుగు యూనివర్సిటీ వాళ్ళు చాలా చిన్న విషయాలను గుర్తించి అవార్డులు ఇవ్వడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడం గౌరవంగా భావిస్తున్నానని అన్నారు. మేం వీ6 ఛానెల్ పెట్టినప్పుడు ఛానెల్ లోగో ఏది పెట్టాలని చాలా ఆలోచన చేశామని.. ఎందుకంటే ఆకర్షణీయమైన లోగో ఉంటే పబ్లిక్‌తో మంచి కనెక్టవిటీ- ఏర్పడుతుందని అన్నారు. అందుకే సురవరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్సిటీకి మంచి లోగో తయారు చేసినందుకు లక్క నరేందర్‌కు అభినందనలు తెలుపుతున్నానని అన్నారు. తాను ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో చదువుకున్నప్పటికీ.. రాజకీయాల వల్ల తెలుగుతో అనుబంధం పెరిగిందని చెప్పారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు వాళ్ళను ఏకం చేయడానికి కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు మంత్రి వివేక్.



# నో బ్యాగ్‌డేలో ఆకట్టుకున్న విద్యార్థులు

కరీంనగర్, జూలై 19: జాతీయ విద్యావిధానంలో భాగంగా ప్రతి మూడో శనివారం నో బ్యాగ్ డే పాలసీని తీసుకొచ్చిన విషయం తెలిసందే. రోజూ కేజీలకొద్దీ బ్యాగులు మోస్తూ ఇబ్బంది పడే విద్యార్థులకు నెలలో ఒకరోజు పుస్తకాల మోత లేకుండా.. స్కూల్లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడమే దీని ఉద్దేశం. ఇందులో భాగంగా శనివారం కరీంనగర్ జిల్లాలో ప్రభుత్వ స్కూల్ లో నిర్వహించిన నో బ్యాగ్ డే కార్యక్రమం ఆకట్టుకుంది. దేశంలోని వివిధ సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించేలా స్టూడెంట్స్ చేసిన ప్రోగ్రామ్స్ ఇప్పుడు అందరి దృష్టినీ ఆకట్టుకున్నాయి. కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మల్లాపూర్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో నో బ్యాగ్ డే సందర్భంగా .. ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ కార్యక్రమం నిర్వహించారు ఉపాధ్యాయులు. ప్రతినెల మూడో శని వారం పుస్తకాల సంచులు లేకుండా స్కూలుకు వచ్చేలా నో బ్యాగ్స్ డే కార్యక్రమం ఈ పాఠశాలలో నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహించారు. హర్యాణా సంస్కృతి సంప్రదాయాలను విద్యార్థులు ప్రదర్శించారు. హర్యాణా సంప్రదాయ దుస్తులు ధరించి, జానపద నృత్యాలతో అలరించారు. హర్యాణా భాష, ఆచారాలు, ఆహారం, వేషభూషణాలపై విద్యార్థుల ఆకర్షణీయ ప్రదర్శనలు చేశారు. ఆ తర్వాత తెలంగాణ బోనాల పండుగను కూడా ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులు విద్యార్థులతో పోతరాజు వేషాలు వేయించి ప్రదర్శించారు. విద్యార్థుల ప్రదర్శనలను తల్లిదండ్రులు, గ్రామస్తులు, స్థానికులు చూసి మెచ్చుకున్నారు.

# బందోబస్తు ఉప్పల్‌లో క్రికెట్ అసోసియేషన్ మీటింగ్

**అంబుడ్స్‌మెన్‌గా సురేష్ కుమార్, ఎథిక్స్ ఆఫీసర్‌గా కేసీ భాను ఎన్నిక**



**హైదరాబాద్, జూలై 19:** భారీ బందోబస్తు మధ్య ఉప్పల్ స్టేడియంలో హైదరాబాద్ క్రికెట్ అసోసియేష్ జనరల్ బాడీ మీటింగ్ జరిగింది. శనివారం ఉదయం జరిగిన ఈ సమావేశంలో కొత్త అంబుడ్స్ మెన్ గా సురేష్ కుమార్, ఎథిక్స్ ఆఫీసర్ గా కేసీ భాను ఎన్నికయ్యారు. ఈ సమావేశానికి 173 క్లబ్బుల కార్యదర్శులు మాత్రమే హాజరయ్యారు. ఈ సమావేశానికి గతంలో రద్దయిన 57 క్లబ్బుల కార్యదర్శులకు అనుమతి లేదని చెప్పడంతో ఆయా కార్యదర్శులను లోపలికి వెళ్లకుండా అడ్డుకున్నారు. దీంతో ఉద్రిక్తత నెలకొంది. ఉప్పల్ స్టేడియం దగ్గర భారీ బందోబస్తు ఏర్పాటు- చేశారు. రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు ఆధ్వర్యంలో అనుమతి ఉన్న క్రికెట్ క్లబ్బుల కార్యదర్శులను మాత్రమే లోపలికి అనుమతిస్తున్నారు అయితే ఓవైపు మీటింగ్ జరుగుతుండగా అడ్డుకునేందుకు తెలంగాణ క్రికెట్ జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు అడ్డుకునేందుకు ప్రయత్నించారు. గతంలో ర్దదైన 57 క్లబ్ లను జగన్ అధ్యక్షుడు అయ్యాక తిరిగి ఎంట్రీ- ఇచ్చాయి. అయితే ఈ క్లబ్బులను ఈ 57 క్లబ్ లను యాక్టింగ్ ఐఈఆ ప్రెసిడెంట్ దల్జిత్ సస్పెండ్ చేశారు. దీంతో ఆఏః లో పాల్గొనేందుకు వచ్చిన 57 క్లబ్ కార్యదర్శులను లోపలకి రానువకుండా గేట్ దగ్గరే సిబ్బంది అడ్డుకున్నారు. రద్దుచేసిన క్లబ్బుల కార్యదర్శులను అనుమతించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ క్రికెట్ జాయింట్ యాక్షన్ కమిటీ- సభ్యులు ధర్నాకు దిగారు. దీంతో ఉప్పల్ స్టేడియం దగ్గర ఉద్రికత్త నెలకొంది. మాజీ తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ- చైర్మన్ అల్లిపురం వెంకటేశ్వర రెడ్డిని పోలీసులు అరెస్టు చేశారు. ఇటీవల హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ లో అక్రమాలు జరిగాయని తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ ఫిర్యాదు చేయడంతో రంగంలోకి దిగిన సీఐడీ హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్మోహన్ రావుతోపాటు- -టె-జరర్ శ్రీనివాస్ రావు, సీఈఓ సునీల్ కంటే, శ్రీచక్ర క్రికెట్ క్లబ్ జనరల్ సెక్రటరీ రాజేందర్ యాదవ్, శ్రీచక్ర క్రికెట్ క్లబ్ అధ్యక్షురాలు కవితలను సీఐడీ అరెస్టు చేసింది. ఈ క్రమంలో జగన్మోహన్ రావుతోపాటు- నిందితులకు మల్కాజిగిరీ కోర్టు పన్నెండు రోజుల రిమాండ్ విధించింది. ఇక ఈ అక్రమాల కేసులో రాజకీయ నాయకుల ప్రమేయంపై కూడా విచారణ జరపాలని తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ ఇటీ-వల మరోసారి సీఐడీకి ఫిర్యాదు చేసింది. ఈ సందర్భంగా మాజీ మంత్రి కేటీ-ఆర్, ఎమ్మెల్సీ కవిత పేర్లను సీఐడీకి ఇచ్చిన ఫిర్యాదులో టీసీఏ ప్రస్తావించడం గమనార్హం. బీసీసీఐ నుంచి వచ్చే నిధులను మళ్లించారంటూ టీసీఏ ఆరోపించింది.



# సాగర్ క్రస్ట్ గేట్ల నుంచి నీరు లీక్

**గతంలో మరమ్మత్తులు చేసినా కానరాని ఫలితం**

**నాగార్జునసాగర్, జూలై 19:** తాజాగా ప్రాజెక్టులోని నాలుగు క్రస్ట్ గేట్ల నుంచి నీరు లీకవుతోంది. దీంతో ఆందోళన నెలకొంది. బహుళార్థసాధక ప్రాజెక్టు నాగార్జునసాగర్‌కు ఎగువన ఉన్న శ్రీశైలం నుంచి వస్తున్న భారీ వరదతో సాగర్ జలాశయం నిండుకుండను తలపిస్తోంది. అయితే, సాగర్ క్రస్ట్ గేట్ల ద్వారా నీరు లీకేజీ కావడంతో ముప్పు పొంచి ఉందని నిపుణులు హెచ్చరికలు చేస్తున్నారు. జలశయానికి భారీగా వరద నీరు వచ్చినప్పుడల్లా స్పిల్‌వే దెబ్బతింటూనే ఉంది. వాస్తవానికి సాగర్ గేట్ల సామర్థం 20 లక్షల క్యూసెక్కులు కాగా, భారీ వరదలతో దెబ్బతిన్నచోట్ల మొదట్లో చిన్న చిన్న మరమ్మతులు చేశారు. 2009లో భారీగా వరద పోటెత్తినప్పుడు స్పిల్‌వే దెబ్బతింది. దీంతో 2010-12 లో రూ.40 కోట్లతో మరమ్మతులు చేపట్టారు. అప్పుడు జాతీయ నిర్మాణ సంస్థ (ఎన్ఏసి) సూచించిన మేరకు కాంక్రీట్ మిక్స్‌డ్ డిజైన్ ప్రకారం సిలికా ఫ్యూమ్, స్టీల్‌వైర్ ఫైబర్‌తో గుంతలను పూడ్చారు. ఆ ప్రాంతాల్లో ఎక్కడో ఒకచోట మినహాయిస్తే స్పిల్‌వే ఇంతవరకూ దెబ్బతినలేదు. మళ్లీ కొత్త ప్రాంతాల్లో గుంతలు పడినచోట అదే పద్ధతిలో మరమ్మతులు చేస్తే డ్యామ్‌కు భద్రత చేకూరుతుంది. 2012 లో స్పిల్‌వే భారీగా దెబ్బతింది. డ్యాం స్పిల్‌వేకు ఎం 60 కాంక్రీట్ వాడినప్పటికీ ఫలితం లేకపోయింది. ఏటా మరమ్మతులు చేస్తున్న పరిస్థితులు మెరుగుపడటం లేదు. ఆ తర్వాత 2013, 2020, 2021 సంవత్సరాల్లో వచ్చిన వరదలకు స్పిల్‌వేపై సుమారు 30 మీటర్ల లోపు భారీగుంతలు ఏర్పడ్డాయి. స్పిల్ వే మరమ్మతులకు నిధులు విడుదల చేయాలని ఇంజనీర్లు పలుమార్లు అప్పటి రాష్ట్ర ప్రభుత్వాలకు నివేదికలు పంపించారు.గుంతల పరిమాణం పెరగడంతో రాష్ట్ర ప్రభుత్వం 2022లో రూ.20 కోట్లు- మంజూరు చేసింది. నాగార్జునసాగర్ జలాశయానికి రోజుకు 5 నుంచి 7 లక్షల క్యూసెక్కుల మేర నీరు రావడంతో అధికారులు అంతే మొత్తంలో నీటిని దిగువకు విడుదల చేశారు. కోట్లాది రూపాయలు వెచ్చించి సాగర్‌కు ఏటా మరమ్మతులు చేస్తున్నా పరిస్థితులు మెరుగుపడటం లేదు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు స్పిల్ వే మరమ్మతు పనులకు సంబంధించి రూపకల్పనలో భాగంగా రూ.20 కోట్ల వ్యయంతో 2023 మార్చిలో మొదటి దశ పనులు ప్రారంభించి చివరి దశ పనులు 2023 అక్టోబర్‌లో పూర్తి చేశారు. అయితే ఈ పనులను చేపట్టిన స్వప్న కంస్ట్రక్షన్ గ్రూప్ కంపెనీ గతంలో ప్రాజెక్టు క్రస్ట్ గేట్ల నుంచి నీటి విడుదల ద్వారా వరద ఉద్ధృతికి ఏర్పడిన సుమారు 10 అడుగుల లోతు గుంతలను ఆధునిక పద్ధతుల ద్వారా పూడ్చామని, రాబోయే వరద ఉద్ధృతికి ఈ భారీ గుంతలకు వేసిన కాంక్రీట్ చెదిరిపోకుండా ఉండడానికి విదేశాల నుంచి ప్రత్యేకంగా తెప్పించిన 'ఎం 60 గ్రేడ్ సిలికాన్ ఫైబర్ రీ ఇన్ఫోర్స్ డ్ కాంక్రీట్'ను ఉపయోగించామని తెలిపారు. గుత్తేదార్లు చేపట్టిన మరమ్మతుల్లో నాణ్యత లేకపోవడంతో వరదల్లో మళ్లీ గుంతలు ఏర్పడ్డాయి. నిర్లక్ష్యమే ఇందుకు ప్రధాన కారణంగా కనిపిస్తోంది. గుత్తేదార్లు నిర్మాణంలో నాణ్యత లోపాలు సాగునీటి ప్రాజెక్టుల భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తున్నాయి. ప్రతి ఏటా ప్రవాహ ఉద్ధృతికి అవి పెద్దవై పోతున్నాయి. వీటిని ఉపేక్షిస్తే సాగర్ భద్రతకు ముప్పు అని ఇంజినీర్లు చెబుతున్నారు. తాజాగా ప్రాజెక్టులోని నాలుగు క్రస్ట్ గేట్ల నుంచి నీరు లీకవుతోంది. సాగర్ ప్రాజెక్టుకు మొత్తం 26 క్రస్ట్ గేట్లు- ఉన్నాయి. వాటిలో 8, 23, 24, 25వ నంబర్ క్రస్ట్ గేట్ల నుంచి వరద బయటకు వస్తోంది. నాలుగు గేట్లకు రబ్బర్ సీల్ నీరు కిందికి వెళ్తోంది. ఇలా ప్రతిరోజూ 70 క్యూసెక్కుల నీరు లీకవుతున్నట్లు- తెలుస్తోంది. అయితే మేలోనే ఆ గేట్లకు అధికారులు మరమ్మతులు చేశారు. అయినప్పటికీ నీరు లీకవుతుండటం పట్ల నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# ఉరేసుకుని గురుకుల విద్యార్థి ఆత్మహత్య

**నిజామాబాద్, జూలై 19:** ఆర్మూర్ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలో ఇంటర్ రెండవ సంవత్సరం (బైపిసి) చదువుతున్న విద్యార్థి గడ్డం సంతోష్ శనివారం చెట్టుకు ఉరివేసుకొని మృతి చెందాడు. కామారెడ్డి జిల్లా, నిజాంసాగర్ మండలం, ఆరేపల్లి గ్రామానికి చెందిన సంతోష్ ఉదయం కళాశాల ఆవరణలో నిర్వహించిన వ్యాయామంలో పాల్గొన్నాడు. కళాశాలకు వెళ్లడానికి స్నానం చేసి వస్తానని స్నేహితులతో చెప్పి టవల్ తీసుకుని కళాశాల గోడ దూకి కళాశాల గ్రౌండ్ వెనుక గల చెట్టు-కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని సహచర విద్యార్థులు తెలిపారు. పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వ హాస్పిటల్‌కు తరలించారు. విద్యార్థుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు కొనసాగిస్తున్నామని ఎస్‌హెచ్ఓ సత్యనారాయణ గౌడ్ తెలిపారు. విద్యార్థి మృతికి కారణాలు తెలియరాలేదని అన్నారు.

# స్కూల్ బిల్డింగ్‌పై నుంచి పడి టెన్త్ విద్యార్థి మృతి

**హైదరాబాద్, జూలై 19:** 10వ తరగతి విద్యార్థి స్కూల్ బిల్డింగ్ పై నుంచి కిందపడి మృతి చెందాడు. ఈ విషాధ ఘటన మియాపూర్‌లోని మధుర నగర్‌లో జరిగింది. రిజ్వాన్ (15) అనే బాలుడు మధురనగర్‌లోని సెయింట్ మార్టిన్ స్కూల్‌లో 10వ తరగతి చదువుతున్నాడు. రోజుమాదిరిగానే శనివారం పాఠశాలకు వెళ్లిన రిజ్వాన్.. ప్రమాదవశాత్తూ స్కూల్ బిల్డింగ్ నాలుగో అంతస్తు నుంచి కిందపడ్డాడు. తీవ్రంగా గాయపడిన రిజ్వాన్‌ను పాఠశాల సిబ్బంది హుటాహుటిన ఆసుపత్రికి తరలించింది. గాయాల తీవ్రత ఎక్కువగా ఉండటంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ రిజ్వాన్ మరణించాడు. కుమారుడి మృతితో రిజ్వాన్ తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపించారు.మృతుడి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు మియాపూర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. రిజ్వాన్ ప్రమాదవశాత్తూ కిందపడ్డడా.. లేక మరేదైనా కారణం ఉందా అన్న కోణంలో పోలీసులు విచారిస్తున్నారు.

ప్రభాత నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



## సంపాదకీయం




# మాయమవుతున్న మానవ విలువలు!

మాయమవుతున్నడమ్మా..మనిషన్న వాడు అన్న చందంగా మన సమాజాం తయారయ్యింది. హత్యలు, హత్యాచారాలు, అకృత్యాలు నిత్యకృత్యం అయ్యాయి. అమ్మాయిలు కనిపిస్తే అత్యాచారం చేసి చంపేస్తున్నారు. కాలేజీలకు వెళ్లాలంటేనే భయంకర పరిస్థితులు ఉన్నాయి. తోటి విద్యార్థి లేదా పాఠాలు చెప్పే టీచర్లు ఎవరు కాటేస్తారో తెలియని పరిస్థితి ఉంది. అత్యాచారంతో పాటు ఏకంగా హత్యలు చేసేస్తు న్నారు. ప్రతిఘటించినా కిరాతకంగా చంపేస్తున్నారు. మృగాళ్ల రాక్షసప్రవృత్తి మితిమీరి పోతోంది. భర్తలను చంపే భార్య..భార్యలను చంపే భర్తలు..ప్రేమ పేరుతో చంపే కుర్రాళ్లు..ఒంటరిగా వెళ్ళిన అమ్మాయిని కాపుకాసి ఎత్తుకెళ్లు హత్యాచారం చేయడం వంటివన్నీ నిత్యం చూస్తున్నాం. ఉపాధ్యాయ విద్యార్థిని పట్ల ఓ అధ్యాపకుడే వేధింపులకు పాల్పడితే..; కళాశాలకు వెళ్లిన విద్యార్థిని విగతజీవిగా తుప్పల్లో పడి ఉంటే.. మహిళలకు ఇంకేం భద్రత ఉన్నట్లు.. భర్తలను వదించుకునే భార్యల క్రమసంఖ్య పెరుగు తోంది. ప్రియుడి మోజుల చంపేవారు కొందరు.. ప్రియురాలి కోసం భార్యలను వదిలించుకునే వారు మరికొందరు... ఆస్తుల పంచాయితీల్లో అన్నాతమ్ములమనే భావన పోతోంది. అన్నను తమ్ముడు చంపడమో.. తమ్ముడిని అన్నను చంపడమో మామూలు విషయం అయ్యింది. మద్యానికి బానిసలై తల్లిదండ్రులను కడతేరు-స్తున్నారు. తల్లులను, తండ్రులను కడతేర్చడానికి వెనకాడడం లేదు. ఇలా దేశంలో ఎక్కడ చూసినా రోజుకు డజన్ల కొద్దీ సంఘటనలు వినాల్సి వస్తోంది. పోలీసులు అన్నా..జైలు అన్నా భయం లేకుండా పోతోంది. కొన్ని రోజులు జైలుకు వెళ్లి వద్దాంలే అన్న ధోరణి కనిపిస్తోంది. జైలుకు వెళతామన్న జ్ఞానం లేకుండా కడతేరు స్తున్నారు. ఇక అత్యాచార ఘటనలకు అడ్డూ అదుపు లేకుండా పోతోంది. ఇటీవల హైదరాబాద్‌లో ఓ కూతరు ప్రియుడితో కలసి తల్లిని హత్య చేయించింది. వరంగల్‌లో ప్రియురాలు మోజులో పడి భార్యను నిర్లక్ష్యం చేయడంతో ఇటీవల ఓ డెంటిస్ట్ ఆత్మహత్య చేసుకుంది. ఇలా ఒకటనికాదు..వందలకొద్దీ అనేక ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. సమాజంలో పడిపోతున్న విలువలు, పెరుగుతున్న విష సంస్కృతికి నిదర్శనంగా నిలుస్తున్నాయి.

కోల్‌కతాలో వరుస హత్యాచార ఘటనలు.. ఆందోళన కలిగించాయి. కోల్‌కత్తా లాకాలేజీ విద్యార్థినిపై సహ విద్యార్థుల అత్యాచారం,ఐఐఎం విద్యార్థినిపై కళాశాల హాస్టల్లోనే అఘాయిత్యం జరిగాయి. బెంగాల్‌లో అధికార పార్టీకి చెందిన విద్యార్థి సంఘం నాయకులు ఈ దుర్మార్గం వెనుక ఉన్నారని వార్తలు వచ్చాయి. గతేడాది ఆగస్టు 9వ తేదీన కోల్‌కతాలోని ఆర్‌జి కర్ హాస్పటల్లో జూనియర్ డాక్టర్ అత్యాచారానికి, హత్యకు గురి కావడం దేశవ్యాప్త ఆందోళనలకు దారి తీసింది. జాతీయ నేర నివారణ విభాగం గణాంకాల ప్రకారం.. దేశంలో రోజుకు 86 అత్యాచారాలు నమోదవుతున్నాయి. ఇందులో 90 శాతం దారుణాలు తెలిసిన వ్యక్తుల ద్వారానే జరుగు తుండడం గమనార్హం. బాధితుల్లో 10 శాతం మంది 18ఏళ్ల లోపు వారు కాగా, 66శాతం మంది 18-30 ఏళ్ల లోపువారు. దేశంలోని పలు ప్రాంతాల్లో జరుగుతున్న హత్యాచార ఘటనలు ఆందోళన కలిగిస్తున్నారు. దేశంలో,రాష్ట్రంలో విద్యార్థినులపై జరుగుతున్న దారుణాలు ఆందోళన కలిగిస్తున్నాయి. సామాజికంగా, శాంతిభద్రతల పరంగా మన వెనుక బాటుతనాన్ని, పాలకుల నిర్లక్ష్య, నిర్లిప్త ధోరణులను ఎత్తి చూపుతు న్నాయి. చదువుకునే చోట విద్యార్థినులకు తగిన భద్రత కరువైన సంఘటనలు ఇటీవల అనేకం వెలుగు చూశాయి. విద్యా నైపుణ్యాలను అందించి, వికాసానికి తోడ్పాడాల్సిన విద్యాలయ ప్రాంగణాలు కూడా అమ్మాయిల పట్ల అభద్రతా వలయాలుగా మారటం విచారకరం. ఒడిషాలో బిఇడి విద్యార్థిని ... తనపై లైంగిక వేధింపులకు పాల్పడుతున్న అధ్యాపకుడి మీద ఫిర్యాదు చేసినా యాజమాన్యం పట్టించుకోకపోవడం దారుణం. బాధితురాలి ఆవేదనపై సంబంధిత అధికారులు, పోలీసులు తగు విధంగా స్పందించనప్పుడు - అది వేధించేవాడికి మరింత బలమవుతుంది. ధైర్యాన్ని కూడగట్టుకొని ఫిర్యాదు చేసిన బాధితురాలి ఆత్మస్థయిరాన్ని దెబ్బ తీస్తుంది.ఈ దుస్థితే భవిష్యత్తు లో ఉపాధ్యాయినిగా ఎదగాల్సిన విద్యార్థిని బలన్మరణానికి దారి తీసింది. ఫిర్యాదు చేసినప్పుడు స్పందించని కళాశాల యాజమాన్యంపైనా, అధికారుల పైనా ఒడిశాలో పెద్దఎత్తున నిరసన వ్యక్తమవు తోంది. విద్యార్థి సంఘాలు గురువారం రాష్ట్ర బంద్ పాటించాయి. కడప జిల్లా పొద్దుటూరుకు చెందిన ఇంటర్ విద్యార్థిని కళాశాలకు వెళ్లి, గండికోటలో అనుమానాస్పద స్థితిలో విగతజీవిగా కనిపించింది. ఏం జరిగిందో పోలీసు దర్యాప్తులో తేలాల్సి ఉంది. కొద్ది రోజుల క్రితం కాకినాడ రంగరాయ వైద్య కళాశాలలో పారా మెడికల్ విద్యార్థినులు... తమను ల్యాబ్ అసిస్టెంటు, మరో ముగ్గురు సిబ్బంది లైంగిక వేధింపులకు గురి చేస్తున్నట్టు ఫిర్యాదు చేశారు. ఏలూరులోని స్పోర్ట్స్ అథారిటీ- ఆఫ్ ఇండియా కేంద్రంలో క్రీడాకారిణుల పట్ల కోచ్‌లు లైంగిక వేధింపులకు పాల్పడినట్టు- గత నెలలో వచ్చిన వార్తలు సంచలనం కలిగించాయి. చదువుకున్న చోట, శిక్షణ పొందుతున్న చోట విద్యార్థినులకు రక్షణ లేకపోవటం అత్యంత విచారకరం. తమ మాట వినకుంటే భవిష్యత్తుకు నష్టం కలిగి స్తామన్న బెదిరింపులతో కొంతమంది శిక్షకులు, అధ్యాపకులు, సిబ్బంది వికృత చేష్టలకు పాల్పడడం నిత్య కృత్యంగా మారుతోంది. ఇలాంటి వాటిపై కొద్దిపాటి సమాచారం తమ దృష్టికి వచ్చినా యాజమాన్యాలూ, అధికారులూ తక్షణ చర్యలు తీసుకోవాలి. ఏ పేరుతో ఆలస్యం చేసినా అది దుర్మార్గుల దుశ్చేష్టలకు ఊతమిచ్చినట్టే అవుతుంది. అలాగే, నేర నిరూపణ చేయటంలోనూ పోలీసు యంత్రాంగం తరచూ విఫలమవుతోంది. సంచలనం కలిగించిన ఆయేషా, రిషితేశ్వరి ఉదంతాలు రెంటిలోనూ నిందితులకు శిక్ష పడలేదు. దర్యాప్తులో చోటు- చేసుకునే వైఫల్యాలు కూడా నేర ప్రవర్తకులకు పరోక్ష ధైర్యాన్నిస్తాయి. ఈ విష సంస్కృతికి అడ్డుకట్ట వేయాలంటే కఠిన శిక్షలు విధాల్సిందే. మరణశిక్షలకు సైతం వెనకాడరాదు. అలాగే చిన్నిప్పటి నుంచే విలువలతో కూడా పాఠ్యాంశాలు బోధించాలి. మన కుటంబ వ్యవస్థ గురించి బోధనలు జరగాలి. హితోపదేశాలకు సంబంధించిన పాఠాలు చెప్పాలి. మొక్కై వంగనిది మానై వంగునా అన్నట్లుగా మన పాఠ్యాంశాలను మార్చుకోవాల్సి ఉంది. ఉరుకులు పరుగుల జీవితంలో పిల్లల నడవడిని తల్లదండ్రులు పట్టించుకోవడం లేదు. మళ్లీ మన విద్యావిధానం, విలువలు, సంస్కృతి తదితర అంశాలనో బోధనగా చేర్చి మార్పునకు కృషిచేయాల్సి ఉంది. సమజాంలో టీచర్లు ముందుగా మారాలి. రాజకీయ నాయకులు, మేధావులు ఉత్తమ విద్యావిధానం కోసం పాటుపడాలి. అప్పుడే కొంతయినా మార్పు రాగలదు.

# అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై దుమారం

- పైలట్ ఆత్మహత్యే కారణమంటూ అమెరికన్ మీడియా కథనాలు
- మండిపడుతూ పైలట్ సంఘాల లీగల్ నోటీసులు

**న్యూఢిల్లీ, జూలై 19:** అహ్మదాబాద్ విమాన ప్రమాదానికి పైలట్‌నే కారణమంటూ అంతర్జాతీయ మీడియా ఊదరగొట్టింది. పైలట్ ఆత్మహత్య చేసుకోవడం వల్లే ఎయిరిండియా బోయింగ్ విమానం కూలిపోయిందంటూ వార్తలు వండి వార్చాయి. అయితే ఈ కథనాలను మొదటి నుంచి పైలట్ సంఘాలు ఖండిస్తూనే ఉన్నాయి. తుది రిపోర్ట్ రాక ముందే ఎలా తప్పుడు కథనాలు ప్రసారం చేస్తారంటూ యూనియన్లు మండిపడ్డాయి. తాజాగా ది వాల్ స్ట్రీట్ జర్నల్, రాయిటర్స్‌లకు పైలట్ సంఘాలు లీగల్ నోటీసులు పంపించాయి. తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశాయి. పాశ్చాత్య మీడియాతో ప్రాథమిక నివేదికను తప్పుగా అర్థం చేసుకుందని పైలట్ సంఘాలు ధ్వజమెత్తాయి. ఇదిలా ఉంటే మీడియా కథనాలను అమెరికా దర్యాప్తు సంస్థ ఎన్‌టీఎస్‌బీ కూడా తీవ్రంగా ఖండించింది. ఊహాజనిత కథనాలు ప్రసారం చేస్తున్నారంటూ కొట్టిపారేసింది. ఈ నేపథ్యంలో పైలట్ సంఘాలు మండిపడుతున్నాయి. అంతర్జాతీయ మీడియా క్షమాపణ చెప్పాలని యూనియన్లు కోరారు. ఈ మేరకు ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ పైలట్స్ ది వాల్ స్ట్రీట్ జర్నల్, రాయిటర్స్‌లకు లీగల్ నోటీసు జారీ చేసింది. కాక్‌పిట్ వాయిస్ రికార్డింగ్‌లో.. పైలట్‌ల్లో ఒకరు మరొకరిని ఎందుకు కట్-ఆఫ్ చేశావని అడుగుతున్నట్లు వినబడింది. మరొక పైలట్ తాను అలా చేయలేదని ప్రతిస్పందించాడు అని ప్రాథిమక నివేదిక తెలిపింది. అయితే విమానంలో



11ఆ దగ్గర కూర్చున్న ప్రయాణీకుడు విశ్వాష్‌కుమార్ రమేష్ ప్రాణాలతో బయటపడ్డాడు. అతడు దర్యాప్తు అధికారులతో మాట్లాడుతూ.. విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే పెద్ద శబ్దం రావడంతో ఆగిపోయిందని చెప్పాడు. ఆకుపచ్చ, తెలుపు లైట్లు- మిణుకుమిణుకుమంటున్నాయని పేర్కొన్నాడు. క్రాష్ కాకుండా చూసేందుకు పైలట్లు- తీవ్ర ప్రయత్నాలు చేసినట్లు-గా రమేష్ తెలిపాడు. కానీ అంతలోనే కూలిపోయిందని చెప్పాడు. ఇక విమానం కూలిపోక ముందు కేవలం 625 అడుగుల ఎత్తులోనే ఉంది. అదే 3,600-4,900 అడుగుల ఎత్తులో ఉంటే మాత్రం విమానం ప్రమాదానికి గురి కాకుండా నియంత్రించొచ్చు. అందువల్లే పైలట్లకు సాధ్యం కాలేదు. జూన్ 12న అహ్మదాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి ఎయిరిండియా విమానం లండన్‌కు బయల్దేరింది. టేకాఫ్ అయిన కొన్ని సెకన్లకే విమానం సమీపంలోని హాస్టల్‌పై కూలిపోయింది. ఒక్కరు మినహా 241 మంది చనిపోయారు.హాస్టల్‌లో మెడికోలు కూడా చనిపోయారు. ఇలా మొత్తం 271 మంది ప్రాణాలు కోల్పోయారు. మృతుల కుటుంబాలకు ఎయిరిండియా రూ.కోటి పరిహారం అందించింది.

# అక్రమ సంబంధంతో భర్తను కడతేర్చిన భార్య

## ఢిల్లీలో వెలుగుచూసిన మరో ఘటన

**న్యూఢిల్లీ,జూలై19:** ఇష్టంలేని పెళ్లిళ్లు, అక్రమ సంబంధాలు, అత్తింటిలో వేధింపులు వంటి కారణాలతో భార్యలు భర్తలను అడ్డు తొలిగించుకుంటున్న ఘటనలు వరుసగా వెలుగు చూస్తున్నాయి. తాజాగా దిల్లీలో ఇలాంటి హత్యే ఒకటి జరిగింది. మృతుడి కజిన్‌తో కలిసి నిందితురాలు ఈ దారుణానికి ఒడిగట్టింది. దిల్లీకి చెందిన సుస్మిత జులై 13న తన భర్త కరణ్‌దేవ్(36)కు కరెంట్ షాక్ తగిలిందని ఆసుపత్రికి తీసుకొచ్చింది. అతడిని పరిశీలించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు ధ్రువీకరించారు. ప్రమాదమని నమ్మిన కరణ్ కుటుంబసభ్యులు పోస్ట్‌మార్టం అవసరం లేదని చెప్పారు. కానీ, ఈ కేసులో సుస్మిత, మృతుడి బంధువు రాహుల్ తీరుపై అనుమానం వచ్చిన పోలీసులు మృతదేహాన్ని శవపరీక్షకు తరలించారు. అటు కరణ్ సోదరుడికి కూడా అనుమానం వచ్చి సుస్మిత ఇన్‌స్టా చాటింగ్‌ను పరిశీలించాడు. అందులో ఆమె రాహుల్‌తో మర్డర్ ప్లాన్ గురించి చర్చించి నట్లు గుర్తించిన అతడు వెంటనే పోలీసులకు సమాచారమిచ్చాడు. కరణ్ అడ్డు తొలగించుకునేందుకు తొలుత నిందితులు భోజనంలో నిద్ర మాత్రలు ఇచ్చారు. తర్వాత అతడు స్పృహ కోల్పోయే వరకు ఎదురుచూశారు. మోతాదుకు మించి నిద్ర మాత్రలు వేసుకుంటే.. ఎంతసేపటిలో మరణం సంభవిస్తుందో కూడా వారు నెట్‌లో వెతికారు. ఆ మాత్రలు తీసుకున్నా కరణ్ ఊపిరి ఆగకపోవడంతో.. ప్రమాదంగా చిత్రీకరించేందుకు కరెంట్ షాక్ ఇచ్చారు. చాటింగ్ ద్వారా వెల్లడైన ఈ వివరాల ఆధారంగా పోలీసులు నిందితులను కస్టడీలోకి తీసుకున్నారు. దర్యాప్తులో ఆమె



నేరాన్ని అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు. కరణ్ తనను డబ్బు కోసం వేధించేవాడని, దాంతో తాను తీవ్ర మనోవేదనకు గురయ్యానని ఆమె వెల్లడించింది. ఘటనపై పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది.

# చురుకుగా నైరుతి రుతుపవనాలు

## తెలంగాణలో పలుచోట్ల వర్షాలు

హైదరాబాద్, జూలై 19: నైరుతి రుతు పవనాల ప్రభావంతో తెలంగాణలో రానున్న రెండ్రోజులు భారీ వర్షం కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణకేంద్రం సంచాలకురాలు కె.నాగరత్న తెలిపారు. అదేవిధంగా రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో మరో ఐదురోజులపాటు- మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందన్నారు. ఈ ఐదు రోజులు ఎల్లో అలర్ట్, మూడో రోజు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసినట్లు చెప్పారు. తెలంగాణలోని వికారాబాద్, రంగారెడ్డి, ములుగు, భద్రాద్రి, జయశంకర్, జిల్లాలకు భారీ వర్ష సూచన ఉన్నట్లు తెలిపారు. ఈ ఏడాది షెడ్యూల్ కంటే ముందుగానే నైరుతి రుతుపవనాలు రాష్ట్రంలోకి ప్రవేశించినప్పటికీ ఆశించిన వర్షాలు కురవలేదు. ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడంతో రైతులు విత్తనాలు వేసి వర్షం కోసం ఎదురుచూశారు. వర్షాలు కురవాలని పూజలు చేశారు. ఎట్టకేలకు వరుణ దేవుడు కరుణించాడు. తెలంగాణలో కుండపోత వానలు కురుస్తున్నాయి. శుక్రవారం అత్యధిక వర్షపాతం నమైదైంది. ఆకాశానికి చిల్లుపడినట్లుగా కుండపోత వానలు కురిశాయి. రోడ్లు కాలువలను తలపించాయి. లోతట్టు- ప్రాంతాలు జలమయమయ్యాయి. చెరువులు, కుంటలు జలకళను సంతరించుకుంటున్నాయి. ఈ క్రమంలో వాతావరణ శాఖ గుడ్ న్యూస్ అందించింది. తెలంగాణలో ఇక విస్తారంగా వర్షాలు కురుస్తాయని తెలిపింది. నైరుతి రుతుపవనాలు తిరిగి యాక్టివ్ అయినట్లు- తెలిపింది. మరో రుతుపవన ద్రోణి ఏర్పడే అవకాశం ఉందని.. మరో ద్రోణి ఏర్పడితే భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. రాబోయే నాలుగు రోజుల పాటు- తెలంగాణ వ్యాప్తంగా వర్షాలు కురువనున్నట్లు- తెలిపింది. ఈశాన్య బంగాళాఖాతంలో కొనసాగుతున్న రుతుపవన ద్రోణి.. దక్షిణ కోస్తా మీదుగా కొనసాగుతున్న ఉపరితల చక్రవహాక ఆవర్తనం.. నేడు తెలంగాణ తీరానికి దగ్గరగా ద్రోణి.. దక్షిణ తెలంగాణ జిల్లాల్లో నేడు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు తెలిపింది. భారీ వర్షాలు కురిసే అవకాశం.. ఉండడంతో హైదరాబాదీలు అలెర్ట్ గా ఉండాలని ఐఎండీ సూచన.. జీహెచ్‌ఎంసీ.. డీఆర్‌ఎఫ్ తో పాటు- సంబంధిత అధికారులను అలెర్ట్ చేసింది.

# భారీ వర్షాలతో అప్రమత్తంగా ఉండాలి

## హైదరాబాద్ వాసులకు మంత్రి పొన్నం సూచన

**సిద్దిపేట, జూలై 19:** హైదరాబాద్‌లో కురుస్తున్న భారీ వర్షాల దృష్ట్యా లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. జిహెచ్‌ఎంసి విభాగం ప్రత్యేక చర్యలు తీసుకుందని అన్నారు. హైదరాబాద్‌లో వర్షాలపై స్వయంగా ముఖ్యమంత్రి



ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. లోతట్టు ప్రాంతాలలో ఎక్కడైనా ఇబ్బందుల ఉంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఇప్పటికే జీహెచ్‌ఎంసీ కమిషనర్, జిల్లా కలెక్టర్, హైడ్రా కమిషనర్, పోలీస్ కమిషనర్, వాటర్ వర్క్, ఇతర అధికారులను అప్రమత్తం చేసినట్లు- చెప్పారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 25 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను జాప్యం లేకుండా త్వరితగతిన అందించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.



# హైదరాబాద్‌లో పలు ప్రాంతాల్లో వర్షం

## రోడ్లన్నీ జలమయంతో వాహనాదారుల ఇక్కట్లు

## నైతురి ప్రభావంతో భారీ వర్షాలకు అవకాశం

**హైదరాబాద్, జూలై 19:** హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో శనివారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. దీంతో రహదారులు జలమయం అయ్యాయి. జవహర్‌నగర్‌లో రోడ్లపై భారీగా వరద ప్రవహిస్తోంది. శ్రీవేంకటేశ్వర కాలనీని వరద నీరు ముంచెత్తింది. దీంతో ప్రజలు ఇళ్ల నుంచి బయటకు వెళ్లలేక ఇబ్బందులు పడ్డారు. ముఖ్యంగా గ్రేటర్ పరిధిలో మరోసారి కుండపోతగా వర్షం కురిసింది. జీడిమెట్ల, కొంపల్లి, సుచిత్ర, బాలానగర్, బోయినపల్లి, ఆల్వాల్, మల్కాజ్‌గిరి, మౌలాలి, బేగంపేట్, మలక్‌పేట్, చార్మినార్, ముషీరాబాద్, అబిడ్స్, కోటి, హిమాయత్ నగర్, కాచిగూడ, లక్డీకాపూల్, ఖైరతాబాద్, అమీర్ పేట్, అశోక్ నగర్, సికింద్రాబాద్, ఉప్పల్, ముషీరాబాద్, బంజారాహిల్స్, ఓయూ, తార్నాక, నాచారం, మల్లాపూర్, హబ్సిగూడ, కొత్తపేట, హయత్ నగర్, వనస్థలిపురం, ఎల్‌బీ నగర్, దిల్‌స-ుఖ్‌నగర్, చంపాపేట, సరూర్‌నగర్, గాజుల రామారం, కుత్బుల్లాపూర్, నిజాంపేట్, మియాపూర్, లింగంపల్లి, బాచుపల్లి, హఫీజ్‌పేట్, ఈసీఐఎల్, కప్రా, నేరేడ్‌మెట్, విద్యానగర్, నల్లకుంట తదితర ప్రాంతాల్లో వాన దంచికొట్టింది. తీవ్ర వర్షం కారణంగా రోడ్లన్నీ జలమయం అయ్యాయి. ఆఫీసు నుంచి ఇళ్లకు వెళ్లే -టైమ్ కావడంతో పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు-న్నారు. రానున్న రెండు గంటల్లో నగరంలో పలు చోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన భారీవర్షం కురిసే అవకాశముందని ఏఐఃఈ పేర్కొంది. ప్రజలు ఇళ్ల నుంచి బయటకురాకూడదని.. ముఖ్యంగా వరదనీటితో నిండిన ప్రాంతాల్లో తిరగకూడదని హెచ్చరించింది. వర్షాల కారణంగా ఏమైన సమస్యలు తలెత్తితే వెంటనే 040-29555500, 9000113667 టోల్ ఫ్రీ నెంబర్లు కాల్ చేయాలని సూచించింది.



ప్రభాత నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
ఆదివారం
20 జూలై 2025
హైదరాబాద్






# అమ్మా బైలెల్లినాదో

## 'తెలంగాణ రాష్ట్ర పండుగ' బోనాల జాతర

**'ఆషాఢ'మంతా గ్రామదేవతలకు 'రక్తతర్పణ'లే!**

**కులాలు వారీగా ఇంటికో బోనం**

**కుల సంఘం మీద యాటపిల్ల బలి**

**డప్పుల చప్పుల్లు.. డీజేలో పాటలు..**

**పండుగ రోజున 'వనభోజన' సందడి**











నేటి సాక్షి, కోరుట్ల (రాధారపు నర్సయ్య):

"ఆధునికత..నాగరికత కలబోతలోనూ చెక్కుచెదరని ప్రాచీన సంప్రదాయం తెలంగాణ బోనం. జానపదుల నుంచి మొదలైన ఈ వైభవం హైటెక్ యుగంలోనూ మహోన్నతంగా కొనసాగుతుండడం విశేషం.! అన్ని కులాల వారు.. ఒక్కో దేవతను తమ కుల దైవంగా భావించి.. బోనం సమర్పించడం తెలంగాణలో ఆనవాయితీగా వస్తోంది.! తెలంగాణ సంస్కృతి.. సంప్రదాయాలకు అద్దం పట్టే 'పోచమ్మ.. ఎల్లమ్మ.. మైసమ్మ.. పెద్దమ్మ.. దుర్గమ్మ.. మాంకాళమ్మ.. మాత'లకు భక్తి శ్రద్ధలతో నిర్వహించే బోనాల జాతరలు అటు పల్లెలకు.. ఇటు పట్టణాలకు ప్రత్యేక శోభను తెచ్చి పెడుతుంటాయి.! ఆషాఢమాసంలో ప్రబలే అంటు వ్యాధుల నుండి మమ్మల్ని కాపాడమని అమ్మవార్లకు బోనంతో పాటు.. బట్టలు.. గాజులు.. పసుపు-కుంకుమలు.. ఒడి బియ్యం.. సమర్పించి తమ ముత్తైదుతనాన్ని కాపాడమని మేకల్నీ బలిచ్చి రక్తతర్పణంతో సంతృప్తి పరుస్తుంటారు..ఇది సంప్రదాయత.! బోనంకు పూసే పసుపు యాంటీ బయాటిక్ కాగా..వేప కొమ్మలు బాక్టీరియా నివారిణిగా పనిచేస్తుంది..ఇది ఆధునికత.! బోనాల పండుగ నిర్వహణ వెనుక ఇటు గ్రామ దేవతలను ఇంటి ఆడుబిడ్డలకు కట్న కానుకలిచ్చి ప్రేమగా చూసుకోవడంతో పాటు..అంతర్లీనంగా ఆయుర్వేద మందులనూ వాడుతున్నట్టవుతోంది"!

### బోనం - అన్నప్రాణం

వైశాఖమాసం వచ్చిందంటె చాలు.. తెలంగాణ పల్లెలల్ల బోనాలు షురువైతయ్.! పోచమ్మ, మైసమ్మ, ఎల్లమ్మ, బాలమ్మ, మారెమ్మ, తాతమ్మ, మాలచ్చుమమ్మ, ఉప్పలమ్మ, ఊరడమ్మ.. అమ్మలందరికీ ఊరుమ్మడి బోనాల జాతర మొదలు. సున్నాలు.. తోరణాలు.. చుట్టాలు.. అప్పాలు.. కొట్నాలు.. లగ్గాలు.. కొత్త బట్టలు.. పెట్టువోతలు.. ఒడిబియ్యాలు.. రాకపోకలు.. వంటలు.. ధావతులు.. దర్వాజకు ఓ పూలశేరు.. ఊరుఊరంతా ఓ పూలతేరు.! బోనమంటే.. వట్టి అన్నమేనా.? ఆ అన్నం వెనుక ఎంత మన్నన ఉంటది.! వండేదాక.. వండిన బోనం వడ్డించ్చేదాక..మనిషి మనసు వెన్నపూసై కరిగి..వెలిగే 'గండదీపమైద్ది'.!

### బోనానికి ఎక్కడిదీ జీవశక్తి.?

బెల్లపుబువ్వ.. పసుపుబువ్వ.. వంకాయకూర.. పచ్చిపులుసు.. పెరుగంటు.. ఇంతే.! ఇదే 'పల్లె పంచామృతం'.!! ప్రసాదం అనే మాట ఉన్నతిని ఊహించగలమా? దాచుకుతినేటోళ్లుగూడ.. మోసుకతిరిగి పంచిపెడుతరు.! అన్నం పరబ్రహ్మ స్వరూపం దాచుకుంటే పాచిపోతది అని.. లోకుల వాడుక.!

### కోసి..పాల్లేత్తరు.!

'ఆషాఢమాస'మచ్చిందంటే.. పల్లెటూర్లల్ల 'గ్రామదేవత'లకు పండగలు షురువైతై.! 'శ్రావణమాసం'లో కాయికూరలు తినకుండా.. కాయగూరలు మాత్రమే తింటరాయె.! అందుకని.. పోశమ్మ.. ఎల్లమ్మ.. పెద్దమ్మ.. మాలచ్చుమమ్మా.. గంగమ్మ.. కట్టమైసమ్మ.. తదితర గ్రామ దేవతలకు.. బోనాలు తీసి పండుగ చేసుకుంటరు.! కులసంఘాల మీద 'యాటపిల్ల'లను కోసి పాల్లేత్తరు.! తమ వంతుగా వచ్చిన 'మాంసం కుప్ప'ను తెచ్చుకుని..చుట్టాలను పిలిపించుకుని..దగ్గరికి అండుకుని.. ఇంటిల్లిపాది దూరంబోయి తినచ్చుడు పల్లెల్లో ఆషాఢంల 'ఇస్పెషల్'.!!













ప్రభాత
నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..






# ‘మెట్‌పల్లి క్లబ్’పై సిండికేట్ కన్ను!?

‘సచ్చినోడి పెళ్లికి.. వచ్చిందే కట్నం’.. అన్న చందంగా ఉంది 50 ఏండ్ల చరిత్ర కలిగిన ‘మెట్ పల్లి క్లబ్’ సభ్యుల తీరు.! ఆ ‘క్లబ్’ను కాలక్షేపం కోసం స్థాపించినప్పటికీ.. దినదినాభివృద్ధి చెంది నేడు దాని ఆస్తులు మార్కెట్ విలువ ప్రకారం కోట్ల రూపాయలకు చేరుకుంది. అయితే.. ఆ ‘క్లబ్’ను స్థాపించిన వ్యవస్థాపక సభ్యులు దాదాపు 250 మందికి పైగా కీర్తిశేషులయ్యారు. కానీ, పెరుగుతున్న ‘ఆస్తుల విలువ’పై కన్నేసిన కొందరు సభ్యులు.. బినామీలుగా అవతరించి ‘కోట్ల’ విలువైన భూమిని అమ్మేసుకుని గుట్టుచప్పుడు కాకుండా ‘పంచేసుకుందామను’కున్నారటన్న విషయం బయటకు పొక్కడంతో ఈ విషయం కాస్త ‘సోషల్ మీడియా’లో వైరలవుతూ స్థానికంగా తీవ్ర చర్చానీయాంశమైంది.

*- నేటి సాక్షి, కోరుట్ల (రాధారపు నర్సయ్య)*

## రూ.2 కోట్లు స్వాహాకు రంగం సిద్ధం?

### వాస్తవ విలువ కంటే తక్కువ ధరకు టెండర్?

## 50 ఏళ్లుగా పెరుగుతూ వస్తున్న ‘ఆస్తి’కి ఎసరు?

### 400 మంది సభ్యుల్లో తొలితరం వ్యవస్థాపకులంతా మృతి

మధ్యలో వచ్చిన 186 మందిలో కొందరు ‘క్లబ్’ ఆస్తి కైంకర్యానికి ప్లానింగ్!

అది ప్రజల ఆస్తిగా.. మున్సిపల్ కు స్వాధీనం చేయాలని పెరుగుతున్న డిమాండ్

## చనిపోయిన వారి కుటుంబాలకు రూ.30 వేలు

బతికున్న సభ్యులకు తలా రూ.లక్ష పంచాలని ‘సిండికేట్’ మంతనాలు

## మరి.. మిగిలిన రూ.2 కోట్లు ఎవరి జేబుల్లోకి?

### వైరలవుతోన్న ‘మెట్‌పల్లి-క్లబ్’ యవ్వారం




### అలా.. వచ్చిన నిధులతో ఎకరం స్థలం కొనుగోలు

ఆ తరువాతి కాలంలో మెట్ పల్లి మున్సిపల్ లో విలీనమైన వెంకట్రావుపేటలో ఒక ఎకరం స్థలం కొనుగోలు చేశారు. ఇది కూడా క్లబ్ ఆస్తిలో చేరింది. క్లబ్ కు ఆస్తులు పెరుగుతున్నాయి కానీ, అందులో జూదం ఆడుతూ ఎందరో తమ ఆస్తులు అమ-్మకుని తమ జీవితాలను అర్ధంతరంగా ముగించిన సందర్భాలున్నాయి. ఎప్పుడో 70వ దశకంలో కొందరి చేతుల మీదుగా ఏర్పడ్డ క్లబ్ కు క్రమేపీ 400 మంది సభ్యుల దాకా ఏర్పడ్డారు. మొదటగా స్థాపించిన వారందరూ దాదాపుగా చనిపోయారు. ఇక మిగిలిన వారు 186 మందిగా ఉన్నట్లుగా అనుకుంటున్నారు.

### పేకాట క్లబ్ లపై టీఆర్ఎస్ ప్రభుత్వం ‘ఉక్కుపాదం’

ఇదిలా ఉండగా, 2014 లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ప్రభుత్వం ‘పేకాట క్లబ్బు’లపై ఉక్కుపాదం మోపి ఇలాంటి క్లబ్ లను మూసి వేయించింది. ఎప్పటికైనా క్లబ్బులు తెరుచుకుంటాయని ఆశించిన జూదరుల ఆశలు ఆడియాసలయ్యాయి. ప్రభుత్వం మారితే కచ్చితంగా పేకాటను ప్రోత్సహిస్తుంది అని అంతా అనుకున్నారు. కానీ, ఇటీవల ఏర్పడిన కాంగ్రెస్ ‘ప్రజా ప్రభుత్వం’ కూడా వారి ఆశలపై నీళ్లు చల్లింది. దీంతో ఇక ఎట్టి పరిస్థితుల్లోనూ ‘క్లబ్’ తెరుచుకోదని భావించిన కొందరు సభ్యులు దీనిని అమ్మి సొమ్ము చేసుకుందామని భావించి ఒక ‘సిండికేట్’గా ఏర్పడ్డారని సమాచారం.

### ఆలస్యంగా వెలుగులోకి..

ఇంత పెద్ద మొత్తంలో డబ్బు వచ్చిపడు తుందని తెలుసుకున్న మరణించిన సభ్యుల కుటుంబ సభ్యులు అందులో తమకు వాటా కావాలని ఒత్తిడి చేస్తున్నట్లు తెలియవచ్చింది. ఇదిలా ఉంటే క్లబ్ అనేది ఏ ఒక్కరి సొంత ఆస్తి కాదని, అందులో ఎందరో ప్రజల కన్నీటి గాథలున్నాయని, క్లబ్ ను ప్రభుత్వ నిధులతో డెవలప్‌మెంట్‌చేశారని, అక్రమంగా అన్యాక్రాంతమవుతున్న కోట్లాది రూపాయల ఆస్తిపై కలెక్టర్ స్పందించి, విచారణ జరిపించి పట్టణ ప్రజలందరికి హక్కులు కల్పించేలా ప్రభుత్వపరం చేసుకుని స్థానిక మునిసిపల్ కార్యాలయానికి చెందేట్లుగా చేయాలని స్థానికులు కోరుకుంటున్నట్లు తెలుస్తోంది.

## ‘క్లబ్’ ఆస్తులకు ‘టెండర్’!

క్లబ్ ను అమ్మివేస్తామని కనీస ధర రూ.20,000 లుగా నిర్ణయించారు. దాని కంటే ఎక్కువగా టెండర్ వేసిన వారికి అమ్ముతామని స్థానిక వాట్సాప్ గ్రూపులలో టెండర్ నోటిఫికేషన్ ప్రచురించారు. ఈ టెండర్లలో కూడా అమాయకులైన కొందరిని ఎంచుకుని మీకు కొంత కమీషన్ ఇస్తామని, వారిని ఈ సిండికేట్ సభ్యులు బినామీలుగా మలుచుకొని టెండర్లు వేయించినట్టు విశ్వసనీయ సమాచారం. **ఇరవైవేలు కనీస ధరగా ప్రచురించిన తర్వాత ముగ్గురు టెండర్లు వేశారని, వారిలో అత్యధిక ధరకు ‘శికారి రాము’ అనే సీనియర్ ఫొటోగ్రాఫర్ రూ.20,025కు టెండర్ వేశాడని, అతనికే టెండర్ ఖరారు చేస్తున్నామని ప్రకటించారు.** 1865 చదరపు గజాలకు గాను దాదాపు రూ.3 కోట్ల 75 లక్షలకు అమ్ముడైనట్లు తెలిపారు. కానీ, పట్టణంలోని క్లబ్ ప్రాంతంలో ప్రస్తుతం గజానికి దాదాపుగా రూ.30 వేలు పలుకుతోంది. అంటే ఈ ‘సిండికేట్ సభ్యులు’ అసలు ధర కన్నా రెండు కోట్లు తక్కువకు టెండర్లు వేయించారని తెలుస్తోంది. మొత్తానికి టెండర్ స్టేజీలోనే రూ.2 కోట్లు కొట్టేయడానికి రంగం సిద్ధం చేశారని ప్రచారం జరుగుతోంది.

## ‘మెట్‌పల్లి క్లబ్’కు 50 ఏండ్ల చరిత్ర

మెట్ పల్లి పట్టణంలోని నడిబొడ్డున దాదాపు 50 సంవత్సరాల క్రితం కొంతమంది ఊరి పెద్దమనుషులు, కాంట్రాక్టర్లు, ప్రభుత్వ ఉద్యోగులు ఒక సమూహంగా ఏర్పడి ‘మెట్ పల్లి క్లబ్’ పేరిట ఒక ‘పేకాట-క్లబ్’ను ఏర్పాటు చేసుకున్నారు. మొదట్లో అది అద్దె భవనంలో కొనసాగింది. కాలక్రమేణా ‘పేకాట జూదరులు’ పెరగడం.. అప్పట్లో పెద్దగా ప్రభుత్వ ఆంక్షలు లేకపోవడంతో ఆ క్లబ్ ఆదాయానికి అడ్డూ అదుపూ లేకుండా పోయింది. ఇంతింతై.. వటుడింతై.. అన్న చందంగా సొంత భవన నిర్మాణానికి దాదాపు అర ఎకరం స్థలం కొనుగోలు చేసి, అందులో విలాసవంతమైన భవనాన్ని నిర్మించారు. ఆ తర్వాత నూతన భవనం ప్రారంభమైన అనంతరం ఆ క్లబ్బులో ‘మెంబర్‌షిప్’ కోసం జూదరులు పోటీపడి మరీ వారు అడిగినంత చెల్లించి ‘క్లబ్ సభ్యత్వం’ తీసుకున్నారు.






## సభ్యులంతా వీఐపీలే!

‘క్లబ్’లో సభ్యత్వం తీసుకున్న వారిలో ప్రముఖులు, రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు కూడా ఉన్నారు. ఇలా ఏ రాజకీయ పార్టీలు అధికారంలోకి వస్తే ఆయా పార్టీల ‘ఎమ్మెల్యే’ లను ‘గౌరవ అధ్యక్షులు’గా చేస్తూ వాళ్ల అడుగులకు మడుగులొత్తుతూ తమ పేకాటను నిర్విఘ్నంగా నిర్వహించారు.



## పేకాటలో ‘ఆస్తులు-సత్తెనాస్’

ఇది ఇలా నడుస్తున్న నేపథ్యంలో క్లబ్ లో పేకాట కారణంగా ఎంతో మంది తమ ఆస్తులను పోగొట్టుకుంటున్నారని కొందరు స్థానికులు అప్పట్లోనే ‘ఉమ్మడి కరీంనగర్-ఎస్పీ’కి పలుమార్లు కంప్లైంట్ కూడా ఇచ్చారు. ఇది గమనించిన ‘క్లబ్ యాజమాన్యం’ ఇది కేవలం పేకాట కోసమే పుట్టిన క్లబ్ కాదని ‘ప్రభుత్వాన్నీ.. ప్రజలను’ నమ్మించడం కోసం ‘దక్షిణ భారత ఖోఖో’ పోటీలను సైతం నిర్వహించారు. దీనిని నమ్మి గతంలో ‘ఎమ్మెల్యే’గా పని చేసిన ఒక నాయకుడు ఆ క్లబ్‌లో బ్యాడ్మింటన్ ఇండోర్ స్టేడియం నిర్మించడానికి ఏకంగా ‘ప్రభుత్వ నిధులను’ కూడా మంజూరు చేశారు. ఇలా జూదరుల సొమ్మే కాకుండా ప్రభుత్వ నిధులు కూడా క్లబ్ ను ముంచెత్తాయి.

## రెండు రకాల చెల్లింపులకు ‘నిర్ణయం’?



‘క్లబ్’లో సభ్యత్వం ఉండి ఇప్పుడు బతికిలేని సభ్యుల కుటుంబాలకు కేవలం రూ.30,000.. ప్రస్తుతం బతికి ఉన్న క్లబ్ సభ్యులకు తలా లక్ష చొప్పున ఇవ్వడానికి ‘సిండికేట్’ సభ్యులు సుదీర్ఘ చర్చలు జరిపి ‘ఒక నిర్ణయానికి’ వచ్చినట్టు తెలియవచ్చింది. అయితే, ఈ సభ్యుల్లో కొందరు ‘ఎంతొస్తే అంత తీసేసుకుందాం’.. తమ వారు ‘క్లబ్’లో పేకాట ఆడి నాశనం చేసుకున్నదాంట్లో ఇదేంత? ‘వచ్చిన కాడికి’ పీక్కుందామని ఓ వైపు చర్చ నడుస్తోంటే.. మరోవైపు కుదరనే కుదరదు.. తమాషాలు చేస్తున్నారా! కోట్లు విలువచేసే ఆస్తులను అప్పనంగా అమ్మేసుకోగా వచ్చే సొమ్మును తలా కాస్త విదిల్చేసి.. మిగిలిన రూ.2 కోట్లను ‘రహస్యంగా పంచేసుకుందా’మని గీసుకున్న ‘స్కెచ్చు’ బయటకు పొక్కడంతో ఇప్పుడు ఏం చేద్దాం.. అంటూ ‘రహస్య స్థలంలో-రహస్య మంతనాలు’ జోర్దార్ గా జరుపుతున్నట్టు తెలియవచ్చింది. ఏం జరుగుతుందో చూద్దాం.. అంటూ చర్చించుకుంటున్నారు.!

ప్రజా నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
ఆదివారం 20 జూలై 2025 హైదరాబాద్


# ఆసియా కప్ 2025 నుంచి వైదొలగాలని భారత్ నిర్ణయం?



మరికొద్ది నెలల్లో జరగబోయే ఆసియా కప్‌పై ఉత్కంఠ నెలకొంది. జులై 24న బంగ్లాదేశ్ రాజధాని ఢాకాలో జరగనున్న ఆసియా క్రికెట్ కౌన్సిల్ (ఏసీసీ) వార్షిక సర్వసభ్య సమావేశానికి వ్యతిరేకంగా బీసీసీఐ కీలక నిర్ణయం తీసుకున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. బంగ్లాలో నెలకొన్న రాజకీయ అనిశ్చితి పరిస్థితులు, ఆ దేశంతో భారత్ సంబంధాలు అంతత మాత్రంగా ఉన్న నేపథ్యంలో ఏసీసీ సమావేశం వేదికను మార్చాలని బీసీసీఐ డిమాండ్ చేసినట్లు తెలుస్తోంది. ఒకవేళ ఏసీసీ సమావేశ వేదికను ఢాకా నుంచి మార్చకపోతే ఆ మీటింగ్?లో ఆమోదించిన ఏ తీర్మానాన్ని అయినా బహిష్కరిస్తామని భారత క్రికెట్ బోర్డు స్పష్టం చేసినట్లు వార్తలు వస్తున్నాయి. దీంతో ఆసియా కప్ జరగడంపై సందిగ్ధం నెలకొంది.బంగ్లాదేశ్‌లోని ఢాకాలో ఆసియా క్రికెట్ కౌన్సిల్ (ఏసీసీ) వార్షిక సర్వసభ్య సమావేశం జులై 24 న జరగనుంది. అక్కడ జరగబోయే ఏసీసీ మీటింగ్ హాజరుకామని ఇదివరకే భారత్ సమాచారం ఇచ్చినట్లు తెలుస్తోంది. ఇప్పటికే బంగ్లాదేశ్‌తో భారత్ వన్డే, టీ20 సిరీస్‌లను బీసీసీఐ వాయిదా వేసింది. 2026 సెప్టెంబర్ నాటికి పోస్ట్?పోన్ చేసింది. అంతర్జాతీయ షెడ్యూల్ కఠినంగా ఉండటంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. కానీ బంగ్లాలో రాజకీయ అనిశ్చితి కారణంగా ఆటగాళ్ల భద్రత కోసమే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.కాగా, ఆసియా క్రికెట్ కౌన్సిల్?కి పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) ఛైర్మన్, ఆ దేశ మంత్రి మొహ్సిన్ నక్వీ నేతృత్వం వహిస్తున్నారు. ఆ ఏసీసీ సమావేశం విషయంలో భారత్ పై ఒత్తిడి తీసుకురావడానికి మొహ్సిన్ నక్వీ ప్రయత్నిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇప్పటికే ఏసీసీ వేదికను మార్చమని బీసీసీఐ కోరిందని, ఇంకా ఆయన స్పందన రాలేదని సమాచారం."ఏసీసీ సమావేశ వేదిక ఢాకా నుంచి మారితేనే ఆసియా కప్ జరుగుతుంది. ఏసీసీ ఛైర్మన్ మొహ్సిన్ నక్వీ సమావేశం కోసం భారత్‌పై అనవసరమైన ఒత్తిడి తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నారు. వేదికను మార్చమని ఇప్పటికే కోరాం. కానీ ఎటువంటి స్పందన రాలేదు. మొహ్సిన్ నక్వీ ఢాకాలో సమావేశాన్ని కొనసాగిస్తే అందులో తీసుకున్న ఏ నిర్ణయాన్నైనా బీసీసీఐ బహిష్కరిస్తుంది" అని బీసీసీఐ వర్గాలు పేర్కొన్నాయి. షెడ్యూల్ ప్రకారం ఈ ఏడాది సెప్టెంబర్లో ఆసియా కప్ జరగాల్సి ఉంది. ఈ టోర్నీ నిర్వహించే హక్కులు భారత్‌కు దక్కాయి. ఏసీసీ ఇంకా టోర్నమెంట్ షెడ్యూల్ లేదా వేదికను ప్రకటించలేదు. 2023లో పాక్‌లో ఆసియా కప్ ఆడేందుకు భారత్ వెళ్లలేదు. అప్పుడు భారత్ ఆడే మ్యాచ్‌లు తటస్థ వేదికైన శ్రీలంకలో జరిగాయి. ఈ ఏడాది ప్రారంభంలో జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీ కూడా తటస్థ వేదికైన దుబాయ్?లో జరిగింది.పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్‌తో భారత్, పాకిస్థాన్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్న క్రమంలో బీసీసీఐ కీలక నిర్ణయం తీసుకున్నట్లు కథనాలు వెలువడ్డాయి. ఆసియా కప్ టోర్నీ నుంచి వైదొలగాలని బీసీసీఐ నిర్ణయించినట్లు వార్తలు వచ్చాయి. బీసీసీఐ వర్గాలను ఉటంకిస్తూ పలు ఆంగ్ల మీడియా సంస్థలు కథనాలు పేర్కొన్నాయి. దీనిపై ఇప్పటికే ఆసియా క్రికెట్ మండలి (ఏసీసీ)కి భారత బోర్డు సమాచారం ఇచ్చినట్లు సదరు కథనాలు వెల్లడించాయి. తద్వారా ఈ ఏడాది సెప్టెంబరులో జరిగే పురుషుల ఆసియా కప్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ అయిన భారత జట్టు ఆడే అవకాశాలు లేనట్లు స్పష్టం చేశాయి. ఇక, మహిళల ఎమర్జింగ్ టీమ్స్ ఆసియా కప్ నుంచి కూడా వైదొలగాలని బీసీసీఐ నిర్ణయించినట్లు కథనాలు వచ్చాయి. ఈ క్రమంలో ఈ వార్తలపై బీసీసీఐ సెక్రటరీ దేవజిత్ సైకియా వివరణ ఇచ్చారు. ఈ ఊహాగానాలను ఖండించారు. ఆసియా కప్, ఉమెన్స్ ఎమర్జింగ్ టీమ్స్ ఆసియా కప్?లో పాల్గొనకూడదని బీసీసీఐ నిర్ణయించినట్లు కొన్ని వార్తా నివేదికలు తమ దృష్టికి వచ్చాయన్నారు. అలాంటి వార్తల్లో ఎలాంటి నిజం లేదని తెలిపారు. ఏసీసీ ఈవెంట్?లకు సంబంధించి బీసీసీఐ ఎటువంటి చర్యలు తీసుకోలేదని పేర్కొన్నారు. ఈ వార్తా కథనాలను ఊహాజనితమైనవిగా కొట్టిపారేశారు.



## మాంచెస్టర్‌లో చెత్త రికార్డును టీమిండియా చెరిపేస్తుందా?

భారత్, ఇంగ్లాండ్ మధ్య జరుగుతున్న టెస్ట్ సిరీస్ లో ప్రస్తుతానికి ఆథిత్య జట్టు 2-1తో ఆధిక్యంలో ఉంది. ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో నాల్గవ మ్యాచ్ జూలై 23 న ప్రారంభమవుతుంది. మాంచెస్టర్‌లోని ఓల్డ్ ట్రాఫోర్డ్ గ్రౌండ్‌లో ఈ మ్యాచ్ జరుగుతుంది. ఈ మ్యాచ్‌లో భారత జట్టుకు ఇంగ్లాండ్ స్టార్ ఆల్ రౌండర్, కెప్టెన్ బెన్ స్టోక్స్ నుంచి ఇబ్బందులు ఎదురు కానున్నాయి. అతడు ఈ స్టేడియంలో అటు బంతితో పాటు బ్యాట్‌తో కూడా అద్భుతంగా రాణించాడు. మాంచెస్టర్ వేదికగా బెన్ స్టోక్స్ ఆడిన కేవలం 8 మ్యాచ్‌లలోనే 2 సెంచరీలు, 3 హాఫ్ సెంచరీలు సాధించాడు.ప్రపంచంలోని అత్యుత్తమ ఆల్ రౌండర్లలో స్టోక్స్ ఒకడు. బెన్ స్టోక్స్ ఇప్పటివరకు భారత్‌తో జరిగిన సిరీస్‌లో భారీ ఇన్నింగ్స్ ఆడకపోయినా, తన బౌలింగ్‌తో టీమిండియా బ్యాటర్లను చాలా ఇబ్బంది పెట్టాడు. సిరీస్ లో భారత్‌కు కీలకమైన మాంచెస్టర్ టెస్టులో స్టోక్స్ తలనొప్పిగా మారే అవకాశం ఉంది. ఇది అతడికి అచ్చొచ్చిన మైదానం. మాంచెస్టర్ వేదికగా ఆడిన టెస్టుల్లో బ్యాట్, బంతితో మెరుగ్గా రాణించి రికార్డులు తన పేరిట లిఖించుకున్నాడు.మాంచెస్టర్ మైదానంలో ఇంగ్లాండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ మొత్తం 8 మ్యాచ్‌లు ఆడాడు. స్టోక్స్ 579 పరుగులు చేశాడు. మాంచెస్టర్‌లో అతడు దాదాపు 54 సగటుతో పరుగులు సాధించాడు. 2 మైదానంలో బెన్ స్టోక్స్ రెండు శతకాలు, మూడు అర్ధ సెంచరీలు చేయడంతో భారత జట్టుకు మరో ప్లేయర్ నుంచి వచ్చే టెస్టులో ఇబ్బందులు తలెత్తనున్నాయి. బౌలింగ్ లో ఇక్కడ తక్కువ వికెట్లు తీసినా నిలకడగా బౌలింగ్ చేస్తూ బ్యాటర్లను కట్టడి చేయగలగే సత్తా ఉంది. ఈ సిరీస్‌లో బంతితో రాణించిన స్టోక్స్ మాంచెస్టర్‌లో బ్యాట్, బాల్ రెండింటితోనూ టీమిండియాకు ప్రమాదకారిగా మారే అవకాశం ఉందని మాజీ క్రికెటర్లు, విశ్లేషకులు భావిస్తున్నారు.భారత్, ఇంగ్లాండ్ జట్ల మధ్య ఇప్పటివరకు 3 మ్యాచ్‌లు జరగగా... సిరీస్‌లో అతిథ్య జట్టు 2-1తో ఆధిక్యంలో ఉంది. నాల్గవ మ్యాచ్ జులై 23న మాంచెస్టర్‌లో జరగనుంది. భారత జట్టు 89 సంవత్సరాలలో ఇక్కడ ఒక్క టెస్ట్ మ్యాచ్ కూడా గెలవలేదు. ఈ మైదానంలో టీమిండియా ఇప్పటివరకూ 9 మ్యాచ్‌లు ఆడింది. కానీ విజయాన్ని రుచి చూడలేదు. అదే సమయంలో ఇంగ్లండ్ ఈ వేదికగా 4 మ్యాచ్‌లు గెలిచింది. ఐదు మ్యాచ్‌లు డ్రాగా ముగించింది. మరోవైపు సిరీస్ కోల్పోకూడదంటే భారత్ ఈ మ్యాచ్ గెలవడం చాలా అవసరం. ఒకవేళ భారత్ మాంచెస్టర్ టెస్ట్ మ్యాచ్ ఓడిపోతే సిరీస్‌ను కూడా కోల్పోతుంది. చివరి టెస్టులో గెలిచినా ప్రయోజనం ఉండదు. కనుక శుభ్‌మన్ గిల్ సేన కీలకమైన నాలుగో టెస్టులో విజయం సాధించాలని పట్టుదలతో ఉంది. మొదటి మూడు టెస్టుల్లో విఫలమైన ట్రిపుల్ సెంచరీ వీరుడు కరుణ్ నాయర్ పై వేటు వేస్తారని ప్రచారం జరుగుతోంది. అదే కనుక జరిగితే ధ్రువ్ జురెల్ లేక సాయి సుదర్శన్ లలో ఒకరు జట్టులోకి వస్తారు.

## పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో జాతీయ క్రీడా పాలన బిల్లు

### పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు



సోమవారం నుంచి పార్లమెంటు వర్షాకాల సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈ సమావేశాల్లో ప్రవేశపెట్టనున్న జాతీయ క్రీడా పాలన బిల్లు, భారత్? క్రీడా రంగంలో కొత్త శకానికి నాంది పలుకుతుందని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్? రిజిజు అన్నారు. ఇదొక చారిత్రాత్మకమైన బిల్లుగా అభివర్ణించారు.'ఇప్పుడు ఈ బిల్లు ఆమోదం సజావుగా జరుగుతుందని ఆశిస్తున్నా. ఇంకా రెండు అంశాలు ఉన్నాయి. ఖేలో భారత్ నీతి, యాంటీ డోపింగ్ సవరణ బిల్లు. ఈ రెండు బిల్లులతో కలిపి పార్లమెంట్?లో చర్చించనున్నాం. సభ్యులంతా కచ్చితంగా చురుకుగా పాల్గొంటారని అనుకుంటున్నా. కొత్త బిల్లు ఆమోదం పొందిన తర్వాత, దేశంలో ఒక కొత్త క్రీడా సంస్కృతికి నాంది పలుకుతుంది. ఇప్పటికే ఖేలో ఇండియా కార్యక్రమం క్రీడలపై అవగాహనను పెంచింది' అని కిరణ్ రిజిజు అన్నారు. 2019 నుంచి 2021 వరకు రెండు సంవత్సరాలు పాటు కిరెణ్ రిజిజు కేంద్ర క్రీడల మంత్రిగా ఉన్నారు. ఇక ఈ బిల్లు జాతీయ క్రీడా సమాఖ్యలు, ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్‌లో సుపరిపాలన కోసం స్పష్టమైన చట్రాన్ని రూపొందించడానికి ప్రయత్నిస్తోంది. ఎన్ఎస్ఎఫ్‌లు గుర్తింపు ఇవ్వడం, నిధులు మంజూరు చేయడం వంటి అంశాలు ఈ బిల్లులో ఉంటాయి. అంతేకాకుకండా క్రీడా నిర్వహణదారుల కోసం రెగ్యులేటరీ బోర్డును ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన ఉంది. పరిపాలనా, ఆర్థిక, నైతిక ప్రమాణాల అమలును ఈ నియంత్రణ బోర్డు పర్యవేక్షించనుంది. ఈ బిల్లులో భాగంగా నియంత్రణ బోర్డుతో పాటు నైతిక, వివాద పరిష్కార సంఘాలు ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన ఉంది. ఇవి పరిపాలనలో పాదర్శకతను తీసుకురావడమే కాకుండా, క్రీడాకారులు, నిర్వహకుల మధ్య ఎన్నికలు, ఎంపికలు వంటి అంశాలపై తలెత్తే వివాదలను తగ్గించనున్నాయి. అయితే ఈ బిల్లును ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్ తీవ్ర వ్యతిరేకతను వ్యక్తం చేసింది. ఎన్ఎస్ఎఫ్‌లకు నోడల్ బాడీగా నియంత్రణ బోర్డు ఏర్పడితే తమ హొదాను దెబ్బతీస్తుందని భావిస్తోంది. ప్రభుత్వ జోక్యం కోసం భారత్?పై అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ సస్పెండ్ చేసే ప్రమాదం ఉందని ఐఓఏ ప్రస్తుత అధ్యక్షురాలు పీటీ ఉషా సూచించారు. అయితే అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీతో సంప్రదింపులు జరిపిన తర్వాతే బిల్లును రూపొందించినట్లు కేంద్రం తెలిపింది. 2036లో ఒలింపిక్స్ నిర్వహణ కోసం భారత్ బిడ్ వేయాలని చూస్తున్న నేపథ్యంలో ఐఓసీ ఉండటం చాలా కీలకమని కేంద్రం భావిస్తోంది.

## విల్ జాక్స్ మెరుపు శతకం



వైటాలిటీ టీ20 బ్లాస్ట్ 2025 లో సర్రే వర్సెస్ ససెక్స్ మధ్య జరిగిన మ్యాచ్‌లో సర్రే బ్యాటర్ విల్ జాక్స్ మెరుపు శతకంతో పాటు రెండు కీలక వికెట్లు పడగొట్టి తన ఆల్ రౌండర్ ప్రతిభను ప్రదర్శించాడు. అతని అద్భుతమైన ప్రదర్శనతో సర్రే జట్టు 7 పరుగుల తేడాతో విజయం సాధించి, సౌత్ గ్రూప్‌లో అగ్రస్థానానికి దూసుకెళ్లింది. ఎడ్జ్ బాస్టన్‌లో జరిగిన ఈ ఉత్కంఠభరిత మ్యాచ్‌లో, సర్రే టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్ ఎంచుకుంది. ఓపెనర్‌గా బరిలోకి దిగిన విల్ జాక్స్ ఆరంభం నుంచే ససెక్స్ బౌలర్లపై విరుచుకుపడ్డాడు. కేవలం 59 బంతుల్లోనే 12 ఫోర్లు, 3 సిక్సర్లతో 100 పరుగులు సాధించి, తన టీ20 కెరీర్‌లో ఐదో శతకాన్ని నమోదు చేసుకున్నాడు. అతనితో పాటు జాసన్ రాయ్ 35 పరుగులు, ర్యాన్ పటేల్ 30 పరుగులు చేయడంతో సరే నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 204 పరుగుల భారీ స్కోరును సాధించింది. అనంతరం 205 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించడానికి బరిలోకి దిగిన ససెక్స్‌కు ఓపెనర్లు డేనియల్ హ్యూస్ (75 పరుగులు), టామ్ క్లార్క్ (41 పరుగులు) శుభారంభం అందించారు. అయితే, మిడిల్ ఓవర్లలో సరే బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో ససెక్స్ రన్ రేట్ తగ్గింది. కీలక సమయంలో విల్ జాక్స్ బౌలింగ్‌లో 2 వికెట్లు తీసి ససెక్స్‌ను దెబ్బతీశాడు. సామ్ కరణ్ కూడా 4 వికెట్లతో అదరగొట్టాడు. చివరి వరకు పోరాడినప్పటికీ, ససెక్స్ 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 197 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఈ విజయం సర్రే జట్టుకు చాలా ముఖ్యమైనది. ఈ మ్యాచ్‌తో సర్రే ఇప్పుడు 2025లో 504 పరుగులతో 50.40 సగటు, 164.70 స్ట్రైక్ రేట్‌తో అత్యంత ప్రభావవంతమైన బ్యాటర్‌గా నిలిచాడు. అంతేకాకుండా, అతని చివరి ఐదు మ్యాచ్‌లలో స్కోర్లు 100, 52, 57, 31, 57గా నమోదు కావడం అతని అద్భుతమైన ఫామ్‌కు నిదర్శనం. విల్ జాక్స్ ఈ సీజన్‌లో ప్రదర్శిస్తున్న ఈ ఆల్ రౌండర్ ప్రదర్శన, రాబోయే ఐపీఎల్ 2026 వేలంలో అతనికి మంచి ధర పలకడానికి దోహదపడుతుందని క్రీడా విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. సర్రే జట్టు ఈ విజయం ద్వారా సౌత్ గ్రూప్‌లో 11 విజయాలు, కేవలం 3 ఓటములతో అగ్రస్థానానికి చేరుకొని నాకౌట్ దశకు చేరుకుంది. విల్ జాక్స్ ప్రదర్శన అభిమానులను ఎంతగానో ఆకట్టుకుంది.

## వైభవ్ సూర్యవంశీపై కోహ్లీ ఫ్యాన్స్ ఆగ్రహం..

టీమిండియా అండర్-19 జట్టు ప్రస్తుతం ఇంగ్లాండ్ పర్యటనలో ఉంది. యువ ఆటగాడు వైభవ్ సూర్యవంశీ తన ప్రదర్శనతో అందరి దృష్టిని ఆకర్షించాడు. వన్డే సిరీస్‌లో అద్భుతమైన సెంచరీ సాధించి, టెస్ట్‌లోనూ మంచి ఫామ్ కనబరచినప్పటికీ, వైభవ్ ఇప్పుడు సోషల్ మీడియాలో చర్చకు కారణమయ్యాడు. అయితే ఈ సారి అతని ఆట కాదు.. వైభవ్ ధరించిన జెర్సీనే వివాదానికి దారితీసింది.యూత్ టెస్ట్ మ్యాచ్ సందర్భంగా వైభవ్ సూర్యవంశీ మైదానంలోకి అడుగుపెట్టినప్పుడు వైభవ్ సూర్యవంశీ ధరించిన జెర్సీపై నంబర్ 18 అని ఉంది. యూత్ టెస్ట్ మ్యాచ్‌లో వైభవ్ సూర్యవంశీ జెర్సీ నంబర్ 18 ధరించడం క్రికెట్ అభిమానులలో తీవ్ర ఆగ్రహాన్ని కలిగించింది. ఈ నంబర్ జెర్సీ దిగ్గజ క్రికెటర్ విరాట్ కోహ్లీకి చెందినది కావడమే దీనికి కారణం. విరాట్ కోహ్లీ రిటైర్ అయ్యే వరకు మరెవరూ ఈ నంబర్ జెర్సీ ధరించకూడదని కోహ్లీ ఫ్యాన్స్ తీవ్రంగా మండిపడుతున్నారు. అభిమానులు వైభవ్ 18వ నంబర్ జెర్సీని ధరించడం గమనించగానే.. సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున స్పందనలు వెల్లువెత్తాయి. విరాట్ కోహ్లీ టెస్ట్ క్రికెట్ నుండి రిటైర్ అయిన తర్వాత కూడా, ఈ నంబర్‌ను మరెవరికైనా ఇవ్వడం సరికాదని చాలా మంది యూజర్లు తమ అసంతృప్తిని వ్యక్తం చేశారు. కొంతమంది బీసీసీఐని అప్పీల్ చేస్తూ, విరాట్ టెస్ట్ జెర్సీ నంబర్ 18ని రిటైర్ చేయాలని, తద్వారా భవిష్యత్తులో ఏ ఆటగాడు దీనిని ధరించకుండా చూడాలని అన్నారు. భారత టెస్ట్ క్రికెట్‌లో విరాట్ సాధించిన స్థానాన్ని, దాని గుర్తింపును ఎల్లప్పుడూ అలాగే ఉంచాలని అభిమానులు వాదిస్తున్నారు.విరాట్ కోహ్లీ తన అంతర్జాతీయ కెరీర్ మొత్తం జెర్సీ నంబర్ 18ని ధరిస్తూ ఎన్నో రికార్డులు నెలకొల్పాడు. ఈ నంబర్ కోహ్లీకి ఒక ప్రత్యేక గుర్తింపు. అతను టెస్ట్ క్రికెట్, టీ20ల నుండి రిటైర్ అయినప్పటికీ, వన్డేలలో ఇప్పటికీ చురుకుగా ఉన్నాడు. ఈ నేపథ్యంలో అండర్-19 క్రికెటర్ వైభవ్ అదే నంబర్ జెర్సీ ధరించడం అభిమానులను తీవ్రంగా నిరాశపరిచింది. అయితే, ఈ విషయమై బీసీసీఐ అధికారికంగా స్పందిస్తూ, అండర్-19, ఇండియా '%ూ%' జట్లకు లేదా డొమెస్టిక్ స్థాయి క్రికెట్‌కు జెర్సీ నంబర్లు కేవలం ఆటగాళ్ల అభిరుచిపైనే ఆధారపడి ఉంటాయని వివరించింది. అంతర్జాతీయ స్థాయిలో మాత్రమే జెర్సీ నంబర్లకు ప్రత్యేక గుర్తింపు ఉంటుందని బీసీసీఐ పేర్కొంది. అయినా కానీ, ఇది కోహ్లీ అభిమానులకు సంతోషాన్ని ఇవ్వలేదు. వారు సచిన్ టెండూల్కర్ జెర్సీ నంబర్ 10ని బీసీసీఐ రిటైర్ చేసిన ఉదాహరణను గుర్తు చేస్తున్నారు. సచిన్ అంతర్జాతీయ క్రికెట్ నుండి రిటైర్ అయిన తర్వాత, అతని 10 నంబర్ జెర్సీని మరెవరూ ధరించకుండా బీసీసీఐ గౌరవించింది. అదే విధంగా, కోహ్లీ నంబర్ 18 విషయంలో కూడా అదే గౌరవం ఉండాలని వారు డిమాండ్ చేస్తున్నారు. కోహ్లీ అంతర్జాతీయ క్రికెట్ నుండి పూర్తిగా రిటైర్ అయ్యే వరకు, ఈ నంబర్‌ను మరెవరూ ధరించకూడదని అభిమానులు కోరుకుంటున్నారు.ఇక, 14 ఏళ్ల వయసులోనే వైభవ్ సూర్యవంశీ అద్భుత ప్రతిభ చూపిస్తూ డొమెస్టిక్ స్థాయిలో తనదైన గుర్తింపు తెచ్చుకున్నాడు. ఇంగ్లాండ్‌తో జరిగిన యూత్ వన్డేల్లో ఆకట్టుకున్న అతను యూత్ టెస్ట్‌లో తన సత్తా చాటాడు. అలాగే, బౌలింగ్‌లో రెండు కీలక వికెట్లు తీసి, వికెట్ సాధించిన అతి పిన్న వయస్కుడైన భారత ఆటగాడిగా కూడా రికార్డు సృష్టించాడు. వైభవ్ టాలెంట్‌పై ఎవరికీ సందేహం లేదు. అతను ఒక ఆశాజనకమైన యువ ఆటగాడు. కానీ, కోహ్లీ వారసత్వంతో నాటకీయంగా ముడిపడిన 18 నంబర్ జెర్సీ ధరించడం అవసరమా అనే దానిపై మాత్రం భిన్నాభిప్రాయాలు చెలరేగుతున్నాయి. ఒకవైపు యువ ఆటగాళ్లకు తమకు నచ్చిన జెర్సీ నంబర్లు ధరించే స్వాతంత్ర్యం ఉండాలని వాదిస్తుండగా, మరోవైపు విరాట్ కోహ్లీ వంటి దిగ్గజాలకు గౌరవం ఇవ్వడం ముఖ్యమని కోహ్లీ అభిమానులు వాదిస్తున్నారు.



ఈ వివాదం రాబోయే రోజుల్లో ఎలాంటి మలుపు తిరుగుతుందో చూడాలి.

ప్రభాత
నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..






# మెగా 157 షూట్ పార్ట్ లీక్

## ఇలాంటి వాటిపై చర్యలు తప్పవని టీమ్ హెచ్చరిక



మెగాస్టార్ చిరంజీవి – అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో రూపొందుతున్న 'మెగా 157' సినిమా షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా కొనసాగుతోంది. ఈ చిత్రాన్ని 2026 సంక్రాంతికి విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. చిరంజీవి సరసన లేడీ సూపర్ స్టార్ నయనతార కథానాయికగా నటిస్తోంది. అయితే ఇప్పటివరకు ఈ సినిమాకు సంబంధించిన అధికారిక అప్డేట్లు– ఏవీ బయటకు రాకపోయినా, అభిమానులలో మాత్రం ఉత్కంఠ ఏ మాత్రం తగ్గడం లేదు. ఇప్పటివరకు షూటింగ్ వివరాలు బయటకు రాకుండా బాగా జాగ్రత్తలు తీసుకుంటున్న బృందానికి.. ఒక చేదు అనుభవం ఎదురైంది. ప్రస్తుతం కేరళలో జరుగుతున్న షెడ్యూల్‌లో చిరంజీవి – నయనతారపై కీలక సన్నివేశాలు, ఒక పాట చిత్రీకరిస్తుండగా, అందులో భాగంగా ఓ వీడియో లీక్ అయింది. ఆ వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ విషయాన్ని గమనించిన చిత్రబృందం తాజాగా అధికారికంగా స్పందించింది.. అలాంటి లీక్‌లను పంచుకోవద్దని .. అభిమానులు మేకర్స్ నుండి వచ్చే అధికారిక అప్డేట్ కోసం ఓపికగా ఉండాలని, లీక్డ్ కంటెంట్‌ను షేర్ చేయకుండా సహకరించాలని బృందం విజ్ఞప్తి చేస్తోంది. 'ఇలా సెట్స్ లోపల తీసిన ఫోటోలు, వీడియోలు బయటకు రావడం వల్ల సినిమా మీద నెగిటివ్ ఎఫెక్ట్ పడుతుంది. పైగా ఇది కేవలం లీక్ కాదు, కాపీరైట్ హక్కుల ఉల్లంఘన కూడా. ఇలా ఎవరు చేస్తే, వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. ఈ సినిమా జాగ్రత్తగా, ప్రేమతో, ఎంతో కష్టపడి చేస్తున్నారు. అందుకే ఫ్యాన్స్‌కి, మీడియా వేదికలకి ఒకే అభ్యర్థన, మాకు తోడుగా ఉండండి. అధికారిక సమాచారం రాగానే మేమే మీతో పంచుకుంటాం. మనమంతా కలిసి ఈ ప్రాజెక్ట్‌ను అందంగా, బాగుపడేలా చూసుకుందాం. ఎలాంటి లీక్‌లు లేకుండా మనం సమర్థంగా ముందుకు సాగుదాం. మీ ప్రేమ, సహకారం కోసం ధన్యవాదాలు' అంటూ నోట్ విడుదల చేశారు. ఈ వార్త వైరల్ అవుతుంది.

# రామయణలో పనిచేయడం గర్వంగా ఉంది

## హన్స్ జిమ్మర్‌తో కలసి సంగీతం అందిస్తున్న రహమాన్




నితేశ్ తివారీ దర్శకత్వం వహిస్తున్న చిత్రం 'రామాయణ' భారీస్థాయిలో తెరకెక్కుతోంది. ఇక 'రామాయణ' రెండు భాగాలుగా విడుదల కానుంది. మొదటి భాగం2026 దీపావళికి, రెండవ భాగం 2027లో విడుదల కానుంది. ఇప్పటికే ఈ చిత్ర ప్రధాన తారాగణం ఖరారైంది. ఇందులో రాముడి పాత్రలో రణ్‌బీర్ కపూర్, సీతగా సాయి పల్లవి, రావణుడిగా యశ్, హనుమంతుడి పాత్రలో సన్నీదేవోల్ నటిస్తున్నారు. రూ.4000 కోట్లతో ఇది తెరకెక్కుతోంది. ఈ సినిమాకు హాలీవుడ్ మ్యూజిక్ దర్శకుడు హన్స్ జిమ్మర్‌తో కలిసి ఏఆర్ రెహమాన్ స్వరాలు అందిస్తున్నారు. తాజాగా ఈ సినిమా మ్యూజిక్‌పై ఏఆర్ రెహమాన్ ఓ ఆంగ్ల మీడియాతో మాట్లాడారు. ఇంత పెద్ద ప్రాజెక్ట్‌కు ఇలాంటి గొప్ప సంగీత దర్శకుడితో కలిసి పనిచేస్తానని నేనే కాదు.. ఎవరూ ఊహించి ఉండరని అన్నారు. రామాయణ' మన భారతీయ సంస్కృతి. ఇలాంటి ప్రాజెక్ట్‌లో అవకాశం రావడం నాకు గర్వంగా ఉంది. అంతా అనుకున్నట్లుగా జరిగి మీ ముందుకు దీన్ని తీసుకురావాలని కోరుకుంటున్నాను. నేను, హన్స్ జిమ్మర్ దీనికోసం ఎన్నో సెషన్‌లు వర్క్ చేశాం. మొదటిది లండన్‌లో, రెండోది లాస్ ఏంజెలెస్‌లో, మూడో సెషన్ దుబాయ్‌లో చేశాం. హన్స్ అన్ని విషయాల్లో నాలానే ఆలోచిస్తారు. మన సంస్కృతిపై ఎంతో గౌరవం ఉంది. తనకు ఏమైనా అర్థం కాకపోతే 'దీన్ని వెస్టర్న్ స్టైల్‌లో కంపోజ్ చేయచ్చా' అని అడుగుతారు. రామాయణ సినిమా అందరూ ఆశ్చర్యపోయేవిధంగా రానుంది. కచ్చితంగా చరిత్ర సృష్టిస్తుందని రహమాన్ అన్నారు.హన్స్ జిమ్మర్ ఎన్నో హాలీవుడ్ సినిమాలకు సంగీతం అందించారు. 'డ్యూన్', 'ఇంటర్ స్టెల్లార్' వంటి చిత్రాలకు మ్యూజిక్ డైరెక్టర్‌గా తన ప్రతిభతో ఆకట్టుకున్నారు. రెండుసార్లు ఆస్కార్ అవార్డులను, ఐదుసార్లు గ్రామీ అవార్డులను సొంతం చేసుకున్నారు. ఇప్పుడు 'రామాయణ'కు మన లెజెండరీ సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్ ఆయనతో పాటు వర్క్ చేస్తున్నారు.



# రెడ్ ఫ్రాక్‌లో గుబులు పుట్టించిన ప్రగ్య

అందం ఉంది .. వేడి ఉంది.. క్రీగంటి చూపులతో కల్లోలం సృష్టించగలదు.. వలపు బాణాలు విసిరి కుర్రకారును స్పెల్ బౌండ్ చేయగలదు. అందుకే జయాపజయాలతో సంబంధం లేకుండా ప్రగ్య జైశ్వాల్ తెలుగు చిత్రసీమలో వరుసగా అవకాశాల్ని అందుకుంటోంది. అఖండ లాంటి బ్లాక్ బస్టర్ లో నటించిన ప్రగ్య, ఇప్పుడు ఎన్బీకే సరసన -అఖండ 2 లోను అవకాశం అందుకుంది. మరోవైపు టైసన్ నాయుడు- అనే చిత్రంలోను కథానాయికగా నటిస్తోంది. ఒకేసారి టాలీవుడ్ లో క్రేజీ చిత్రాల్లో నటిస్తూ బిజీగా ఉంది. అదే సమయంలో ప్రగ్య తన అభిమానులకు సోషల్ మీడియాల్లో నిరంతరం టచ్ లో ఉంది. ఈ వేదికపై వరుస ఫోటోషూట్లతో వేడి పెంచుతోంది. తాజాగా ఈ ముంబై బ్యూటీ రెడ్ హాట్ లుక్ లో ప్రత్యక్షమైంది. హాఫ్ షోల్డర్ ఫ్రాక్ లో స్టన్నింగ్ ఫోజులతో గుబులు రేపింది. ప్రగ్య టోన్డ్ బాడీ .. థై థండర్ సొగసులు యూత్ కి స్పెషల్ ట్రీట్. స్టూడియో సెటప్ లో ఫోటోషూట్ ప్రగ్యను మరో స్థాయిలో ఎలివేట్ చేసింది. ముఖ్యంగా ఈ భామ టోన్డ్ బాడీ మెరుపులు ఇంటర్నెట్‌లో వైరల్‌గా మారాయి. ప్రగ్య ఇటీవల ముంబైలో తన బెస్ట్ ఫ్రెండ్స్ లక్ష్మి మంచు, రకుల్ ప్రీత్ లతో ఎక్కువగా షికార్లు చేస్తూ కనిపిస్తోందతి. ఆ ముగ్గురూ కలిస్తే రచ్చ రచ్చే. ఇంతకుముందు బీచ్ వెకేషన్ లో బోట్ షికార్ చేస్తున్న ఫోటోగ్రాఫ్స్ వైరల్ అయ్యాయి. బికినీ బీచ్ సెలబ్రేషన్, రెస్టారెంట్ పార్టీ, పబ్ లైఫ్.. కాదేదీ జాలీ లైఫ్ కనర్హం.

# నటుడు ఫిష్ వెంకటేశ్ కన్నుమూత



టాలీవుడ్‌లో తీవ్ర విషాదం నెలకొంది. ప్రముఖ టాలీవుడ్ నటుడు, కమెడియన్ ఫిష్ వెంకట్(53) కన్నుమూశారు. కొద్ది రోజుల క్రితమే ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేరిన ఆయన కోలుకోలేక తుదిశ్వాస విడిచారు. కిడ్నీ సంబంధిత అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఆస్పత్రిలో చేరారు. ఆయన మరణవార్త విన్న సినీ ప్రముఖులు, అభిమానులు సోషల్ మీడియాలో సంతాపం వ్యక్తం చేస్తున్నారు. పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు ఫిష్ వెంకట్ చికిత్సకు ఆర్థికసాయం అందించారు. తెలుగులో పలు చిత్రాల్లో ఫిష్ వెంకట్ నటించారు. తెలుగు సినిమాల్లో విలన్ అంటే కొందరు గుర్తొస్తారు.. అలాంటి వారిలో ఫిష్ వెంకట్ ఒకరు. మెయిన్ విలన్ పక్కన ఉండే పాత్రలో బోలెడన్ని మూవీస్ చేశారు.

# అన్నదమ్ముల అనుబంధం

## అన్నంటే మా అన్నే..ఆనంద్ దేవరకొండ



విజయ్ దేవరకొండ హీరోగా నటిస్తోన్న సినిమా 'కింగ్డమ్' .ఇటీవల ఈ చిత్రం నుంచి 'అన్నా అంటేనే..' పాట విడుదలైన విషయం తెలిసిందే. అన్నదమ్ముల అనుబంధాన్ని చూపేలా ఉన్న ఆ పాట విని తాను భావోద్వేగానికి గురైనట్లు– విజయ్‌దేవరకొండ తమ్ముడు ఆనంద్ దేవరకొండ పోస్ట్ పెట్టారు. వారిద్దరి చిన్నప్పటి ఫొటోలతో చేసిన వీడియోను పంచుకున్నారు. ఈ పాట విని ఎమోషనల్ అయ్యాను. నాకెప్పుడు కష్టం వచ్చినా విజయ్ నాకోసం ముందుంటాడు. నా కలలను తనవిగా భావిస్తాడు. మన తోబుట్టు–వులు బయటకు కనిపించకుండానే మనపై ఎంత ప్రేమ చూపిస్తారో నాకు మా అన్నను చూసే అర్థమైంది. మన నుంచి ఏమీ ఆశించకుండానే ఎంతో ప్రేమ చూపిస్తారు. బహుశా ఈ పాట మా ఇద్దరి కోసమే రాసి ఉంటారు. అన్న అంటే నీలా ఉండాలని అంటూ విజయ్ దేవరకొండను ట్యాగ్ చేశారు. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్‌గా మారింది. తాజాగా 'కింగ్డమ్' నిర్మాత నాగవంశీ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ విజయ్ దేవరకొండపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. విజయ్ 'అర్జున్ రెడ్డి'లో ఒకలా కనిపించారు. 'గీత గోవిందం'లో మరోలా కనిపించారు. ఈ రెండు సినిమాల తర్వాత అతడు తన నటనకు తగిన సినిమాలు చేయలేదని అలాంటి కథలు రాలేదని ప్రేక్షకుల్లో కంప్లయింట్ ఉంది. 'కింగ్డమ్'తో అది పోతుంది. విజయ్‌కు ఈ సినిమా సరిగ్గా సరిపోతుందని అన్నారు. దీంతో 'కింగ్డమ్'పై అంచనాలు నెలకొన్నాయి.

# ఓ పోరాట వీరుడి నేపథ్యంతో కథ అల్లాం

## హరి హర వీరమల్లుపై నిర్మత ఎఎం రత్నం

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులతో పాటు సినీ ప్రియులంతా ఎంతగానో ఎదురుచూస్తున్న చిత్రం 'హరి హర వీరమల్లు'. ధర్మం కోసం పోరాడే యోధుడి పాత్రలో పవన్ కళ్యాణ్ కనువిందు చేయనున్నారు. ప్రముఖ నిర్మాత ఎ.ఎం. రత్నం సమర్పణలో మెగా సూర్య ప్రొడక్షన్ పతాకంపై ఎ. దయాకర్ రావు భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్న ఈ పీరియాడికల్ డ్రామాకు ఎ.ఎం. జ్యోతి కృష్ణ, క్రిష్ జాగర్లమూడి దర్శకులు. నిధి అగర్వాల్, బాబీ డియోల్ ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. జూలై 24న విడుదల కానున్న 'హరి హర వీరమల్లు' సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలకు, పాటలకు విశేష స్పందన లభించింది. ముఖ్యంగా ఇటీవల విడుదలైన ట్రైలర్‌తో సినిమాపై అంచనాలు రెట్టింపు అయ్యాయి. ఆ ఉత్సాహంతో ప్రచార కార్యక్రమాల్లో చిత్ర బృందం జోరు పెంచింది.జూలై 21న హైదరాబాద్ లోని శిల్పకళా వేదికలో ప్రీ రిలీజ్ వేడుక నిర్వహించబోతున్నారు. అలాగే తాజాగా పాత్రికేయులతో ముచ్చటించిన లెజండరీ నిర్మాత ఎ.ఎం. రత్నం.. సినిమాకి సంబంధించిన పలు ఆసక్తికర విషయాలను

పంచుకున్నారు. 17వ శతాబ్దం నేపథ్యంలో జరిగే కథ ఇది. బయట ప్రచారం జరుగుతున్నట్టుగా ఇది నిజ జీవిత కథ కాదు. ఓ కల్పిత పాత్రను తీసుకొని, దాని చుట్టూ కథ అల్లుకోవడం జరిగింది. హరి హర వీరమల్లు పేరు పెట్టడానికి కారణం ఏంటంటే.. హరి హర అంటే విష్ణువు, శివుడు కలయిక. అలాగే వీరుడిని సూచించేలా వీరమల్లు అని పెట్టాము. నేను 'భారతీయుడు' సహా ఎన్నో భారీ చిత్రాలను నిర్మించాను. అయితే నా సినీ జీవితంలో ఇంత సుదీర్ఘ ప్రయాణం చేసిన సినిమా ఇదే. దానికి ఎన్నో కారణాలు ఉన్నాయి. అయితే ఇది పవన్ కళ్యాణ్ గారు డేట్స్ ఇచ్చినంత మాత్రాన వెంటనే పూర్తి చేయగలిగే సాధారణ చిత్రం కాదు. అత్యంత భారీ చిత్రం. సెట్స్, గ్రాఫిక్స్‌తో ముడిపడిన చారిత్రక కథ. అందుకే ఆలస్యమైంది. నేను నిర్మించిన సినిమాల్లో 90 శాతానికి పైగా విజయం సాధించాయి. ఆ అనుభవంతో చెప్తున్నాను.. హరి హర వీరమల్లు ఘన విజయం సాధిస్తుందనే నమ్మకం ఉందన్నారు. నేను రూపొందించిన ఎక్కువ శాతం సినిమాలు అలాగే ఉంటాయి. జూలై 24 తెల్లవారుజాము నుంచి షోలు వేయాలని మేము భావించాము. కానీ అభిమానులు ముందురోజు రాత్రి నుంచే షోలు వేయాలని కోరుతున్నారు. వారి కోరిక మేరకు జూలై 23 రాత్రి నుంచి షోలు వేసే ఆలోచనలో ఉన్నాము. ఖుషి, బంగారం తర్వాత పవన్ కళ్యాణ్ గారితో చేసిన మూడో చిత్రమిది. పవన్ కళ్యాణ్ గారు జాతీయ నాయకుడిగా ఎదిగారు. ఆయన సినిమా వస్తుందంటే దేశవ్యాప్తంగా దృష్టి ఉంటుంది. అందుకే మేము బాధ్యతగా భావించి, మరింత శ్రద్ధగా సినిమాని రూపొందించాము. పవన్ కళ్యాణ్ గారి గౌరవానికి తగ్గట్టుగా సినిమా ఉంటుంది. అలాగే పవన్ గారి అభిమానులతో పాటు, దేశవ్యాప్తంగా ఉన్న ప్రేక్షకులను.. ఈ సినిమా మెప్పిస్తుందనే నమ్మకం ఉంది.మా అబ్బాయి అని చెప్పడం కాదు కానీ, జ్యోతికృష్ణ దర్శకత్వ ప్రతిభ చూసి ఆశ్చర్యపోయాను. మేమందరం చూడని ఓ కొత్త కోణంలో ఈ కథని చూశాడు. మన చరిత్రను ముడిపెడుతూ ఈ తరానికి చేరువయ్యేలా.. ఇండియన్ జోన్స్ తరహాలో సినిమాని గొప్పగా మలిచాడు. సాంకేతికంగా కూడా ఎంతో ఉన్నతంగా ఆలోచించాడు. జ్యోతికృష్ణ పనితీరు చూసి పవన్ కళ్యాణ్ గారు కూడా ప్రశంసించారు.



Printed, Published and Owned by **SHAIK FAREED,** and Printed at Sunday Printing Press, 3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006. and Published from 6-1-303, SIDDIPET, TELANGANA - 505528, Telangana State. Editor: **SHAIK FAREED. RNI NO : TGTEL/25/A0100** Email: netisakshinews@gmail.com. Phone No: **9119949944, 966605221**

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
ఆదివారం
20 జూలై 2025


# ఆలయానికి విరాళం అందజేసిన మంత్రి అడ్లూరి



**నేటి సాక్షి, వెల్గటూర్ జగిత్యాల :** జిల్లావెల్గటూర్ మండల కేంద్రంలో పెద్ద వాగు వద్ద రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సహాయ సహకారాలతో నూతనంగా నిర్మితమవుతున్న అయ్యప్ప గుడి నిర్మాణానికి మరోసారి వెన్నుదన్నుగా నిలిచి తన ఉదారతను చాటుకున్నారు ప్రత్యక్షంగా,పరోక్షంగా, వస్తు సామాగ్రి రూపేనా వెల కట్టలేని సహాయ సహకారాలు అందించడమే కాకుండా.. నగదు రూపేనా గతం లోనే లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందించినప్పటికీ,నేడు మరో నాలుగు లక్షల రూపాయలు గుడి నిర్మాణానికి విరాళంగా మొత్తం నగదుగా 5 లక్షల రూపాయలు నిర్మాణ కమిటీకి అందజేసి మరోమారు తన గొప్ప మనసును చాటుకున్నారు. గుడి నిర్మాణంలో రాజకీయాలకు, పార్టీలకు తావు ఉండ కూడదని, అందరూ ఐక్యమత్యంతో గుడి నిర్మాణం పూర్తి చేయాలని కమిటీ సభ్యులకు స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి, వెల్గటూర్ మాజీ సర్పంచ్ మెరుగు మురళి గౌడ్, నాయకులు గుండాటి సందీప్ రెడ్డి, బందెల ఉదయ గౌడ్, మెరుగు నరేష్ గౌడ్,మాజీ జడ్పీటీసీ సుధారామస్వామి, గుమ్ముల వెంకటేష్,జూపాక ప్రవీణ్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పూదరి రమేష్,కొండాపూర్ మాజీ ఉపసర్పంచ్ వెంకటస్వామి,వనపర్తి గిరిధర్, గెల్లు శ్రీనివాస్,రమేష్ ఎనగందుల నరేష్,మూగల రాజశేఖర్,గుమ్ముల అజయ్,మేడి మల్లేష్,రవి,గాజుల విజయ్,రేగొండ నర్సయ్య,లకుమల్ల దేవయ్య,మ్యకల సంతోష్,ముచ్చర్ల తిరుపతి, అయ్యప్ప సేవా సమితి సభ్యులు పెద్ది శ్రీనివాస్,తిప్పర్తి చంద్రమౌళి,సంకోజు నరేష్, బోడకుంటి రమేష్, తదితరులు పాల్గొన్నారు

# సమస్యలను పరిష్కరించేందుకు నిరంతరం కృషి

## ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**నేటి సాక్షి ఉప్పల్ జులై 19 :**శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కాలనీలోని పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి కి అసోసియేషన్ కమిటీ సభ్యుల వినతి,నియోజకవర్గ పరిధిలోని అన్ని కాలనీలు, బస్తీలల్లో సమస్యలను పరిష్కరించడానికి నిరంతరం కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.చర్లపల్లి డివిజన్ కుషాయిగూడ పరిధిలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి కాలనీ అసోసియేషన్ సభ్యులు శనివారం ఏఎస్ రావు నగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని అసోసియేషన్ సభ్యులు మర్యాద కూడా కలిసి వినతిపత్రం అందజేసి, నేడు కాలనీలో జరిగే బోనాల పండుగకు రావాలని ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీలోని స్ట్రీట్ లైట్స్, డ్రైనేజీ, సిసి రోడ్లు, మంచినీటి సమస్య, సీసీ కెమెరా లు బంగారు మైసమ్మ టెంపుల్ డెవలప్ మెంట్ తో పాటు పలు సమస్యలను పరిష్కరించాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే స్పందించి మాట్లాడుతూ కాలనీ లోని సమస్యలను త్వరలో కాలనీ లో పరిశీలించి, సమస్యల పరిష్కరించే విధంగా కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమం లో బీఆర్ఎస్ చర్లపల్లి డివిజన్ సీనియర్ నాయకులు మహేష్ గౌడ్, శ్రీ లక్ష్మీనరసింహస్వామి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సుధాకర్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, సభ్యులు పి అనసూయ, స్వరూప, ఎస్ పద్మ, సరస్వతి, జ్యోతి, పద్మ, మాధవి, అనసూయ, తదితరులు పాల్గొన్నారు.

# బిల్లులు సకాలంలో రాకున్నా అభివృద్ధి పనులు చేసిన అంజన్న

- ఊరి పై మమకారం
- పెండింగ్ బిల్లులు రావాలని 8 నెలలుగా
- చెప్పులు లేకుండా తిరుగుతున్న అంజన్న





**నేటి సాక్షి,నారాయణపేట, జులై 19, ( ఇమామ్ సాబ్ ) :** నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండల అంజన్న అనే యువకుడు గ్రామ అభివృద్ధి చేయాలనే తపనతో చేయాలన్న నిబంధనలు ఏం లేవు...చేయాలన్న తపన ఉండాలి...ఒక పని చేస్తే ఎంత లాభం వస్తుంది అని లెక్కలు వేసి మరి గుతేదార్లుగా మారతారు....పనులు చేసిన బిల్లులు రాలేదు .ఉరి బాగు కోసం అంజన్న అప్పులు చేసి మరి అభివృధి పనులు చేశాడు కానీ పనులు చేసి 2 ఏండ్లు. దాటిన బిల్లులు రాలేదు.ఊర్లో పనులు చేయడానికి ఎవ్వరు ముందుకు రాకున్నా అంజన్న ముందుకు వచ్చి అభివృద్ధి పనులు చేశాడు.. ధన్వాడ లో అంజన్న చేసిన అభివృద్ధి పనులే ఉన్నాయి... దీంతో అంజన్న చేసిన పనులు గుర్తించి శభాష్ అంటున్నారు ఉ రి లో ఎ గల్లీలో చూసిన అంజన్న చేసిన రోడ్లే....అంజన్న వేసిన అండర్ గ్రౌండ్ పైపు లైన్ పనులు ఉన్నాయి అంజన్న కు సకాలంలో బిల్లులు రాకున్నా పలు విధుల్లో సిమెంట్ రోడ్లు వేయించారు....మురుగు కనిపించకుండా అండర్ గ్రౌండ్ పైపు లైన్ పనులు చేయించాడు....అండర్ గ్రౌండ్ పైప్ లైన్ పనులు చేయించడంతో ప్రస్తుతం పలు విధుల్లో మురుగు లేకుండా...దోమలు లేకుండా కావడంతో ప్రతి వీధిలోని ప్రజలు....మా వార్డులో అండర్ గ్రౌండ్ పైపు లైన్ పనులు చేయండి అంటు నాడు ప్రజలు అంజన్న చుట్టే తిరిగారు... కానీ పనులు చేసి 2 ఏండ్లు దాటి పోయిన బిల్లులు రాలేదు ధన్వాడలో పలు వార్డుల్లో అంజన్న అండర్ గ్రౌండ్ పైపు లైన్ పనులు చేసి ప్రజల మన్ననలు పొందరు....నాడు దివంగత మాజీ సర్పంచ్ కిష్టయ్య ధన్వాడ గ్రామంలో ఏ వార్డుల్లో చూసిన అధికంగా కాల్వలు నిర్మించారు...దీంతో నాడు కిష్టయ్య ను ధన్వాడ లో ముద్దుగా కాల్వల కిష్టయ్య పిలుచుకునేవారు....నేడు అంజన్న ప్రతి గల్లీలోను అండర్ గ్రౌండ్ పైప్ లైన్ పనులు చేయించారు...దీంతో ప్రతి వీధిలోని ప్రజలు అంజన్న మా గల్లీలో కూడా అండర్ గ్రౌండ్ పైప్ లైన్ పనులు చేయించాలని ఇప్పటికీ అడుగుతునే ఉన్నారు....మా గల్లీలో పందులు ఉన్నాయి...వాసన భరించలేకపోతున్నాం అంజన్న ఎట్లా అయిన మాతో కూడా జర అండర్ గ్రౌండ్ పని చేయించు అంటు పలు విధుల ప్రజలు ఆడుగుతున్నారు...ఇలా అండర్ గ్రౌండ్ పని లో అంజన్న ముద్ర పడటం తో అండర్ గ్రౌండ్ అంజన్న గా పేరు పడింది అంజన్న ఇలా ధన్వాడలో ఏ గల్లీలో చూసిన అంజన్న పేరు మారు మ్రోగుతుంది...కానీ బిల్లులు రాక అంజన్న ఇప్పటికీ గోడో అంటున్న సర్కార్ పట్టించుకోవడం లేదు...బిల్లులు ఇవ్వాలని కోరుతూ ధన్వాడ లో సంతకాల సేకరణ చేశారు...ప్రజలు సైతం పెద్ద ఎత్తున మద్దతు పలికారు...సంతకాల సేకరణ కాగితాలను సియం రేవంత్ రెడ్డికి పంపించారు అయినప్పటికీ ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన రాకపోవడంతో అంజన్న బాధలు అంత ఇంత కాదు.... ఇలాంటి వ్యక్తి ఉంటే గల్లీ బాగు పడుతుంధి...ఊరు బాగు పడుతుంది అంటూ ధన్వాడ ప్రజలు చర్చించికుంటున్నారు.

# భక్తుల కంటతడి పెట్టిన ద్రౌపదీ మాన సంరక్షణ



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) రామచంద్రాపురం :** మండలంలోని చుట్టు గుంట రామపురంలో వెలసిన శ్రీ ద్రౌపది సమేత ధర్మరాజు మహాభారత వార్షిక ఉత్సవాల్లో భాగంగా శనివారం ద్రౌపది మాన సంరక్షణ హరికథ భక్తులను కంటతడి పెట్టింది భాగవతారిణి అనసూయ గానంతో పాటు నాట్యం చేస్తూ ఎంతగానో అలరించింది ద్రౌపది అమ్మ వారిని దుశ్శాసనుడు నిండు సభలోకి లాక్కుని రావడం అతి నీచాతి నీచంగా ఆమెను దుర్భాసలాడటం వంటి ఘట్టాలను ప్రేక్షకులకు కన్నులకు కట్టినట్లు పద్యాలతో పాటలతో వర్ణించారు ద్రౌపదిని చీరలు లాగడం వంటి వికృత చేష్టలతో దుర్యోధనుని దుర్మార్గం ప్రేక్షకుల కంట తడి పెట్టించింది అమ్మవారు శ్రీకృష్ణ పరమాత్మను జ్ఞానించడం మహానుభావుడు ద్రౌపతి అమ్మవారిని దర్శించడం వంటి ఘట్టాలు భక్తుల ఆకట్టుకుంది ఆలయ నిర్వాహకులు అమ్మవారి దర్శనానంతరం ఏర్పాటు చేసిననంతరం తీర్థప్రసాదాలు అందజేశారు సి రామాపురం ఉన్న బ్రహ్మర్షి గురూజీ ఆధ్వర్యంలో భక్తులకు ప్రతి రోజూ మధ్యాహ్నం,రాత్రి

# చెత్త సేకరణ ఆటో డ్రైవర్లను యధా విధిగా కొనసాగించాలి

## మున్సిపల్ కమిషనర్ వినతి పత్రం



**నేటి సాక్షి, కోరుట్ల టౌన్ (గణేష్ గొల్లపల్లి) :** కోరుట్ల పట్టణంలోని 33 వార్డులకు సంబంధించి చెత్త సేకరించే ఆటో డ్రైవర్లను ఇతర వార్డులకు బదిలీ చేయడం వలన కొత్త వార్డులలో డ్రైవర్లకు సరైన అవగాహన లేక వార్డులలోని ప్రజలకు వర్షాకాలం అవడం వలన తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని, చెత్త సేకరణ విషయంలో గత ఆరు సంవత్సరాలుగా పూర్తి అవగాహన కలిగిన డ్రైవర్లను తిరిగి అదే వార్డులో కొనసాగించి,వార్డులలో పరిశుద్ధ పనులు యధావిధాంగా జరిగేలా సహకరించాలని, శనివారం కోరుట్ల మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులు ఫహీమ్, మాజీ కౌన్సిలర్లు సజ్జు, పేర్ల సత్యం మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు మురళి, వాసిక్, ఆనంద్ చిత్తారి, అస్లం, అర్బాజ్, ఇమ్రాన్, ఉమార్ తదితరులు పాల్గొన్నారు..

# శాకంబరిగా వాసవి మాత



**నేటి సాక్షి, కోరుట్ల టౌన్ (గణేష్ గొల్లపల్లి) :** వాసవిమాత పునఃప్రతిష్ఠ లో భాగంగా వాసవి అమ్మవారికి ఆలయ ప్రధాన అర్చకుడు పాలెపు రాము శర్మ వైదిక నిర్వహణలో ఆషాఢమాసాన్ని పురస్కరించుకొని, శనివారం శాకంబరి అలంకరణ చేసి, సామూహిక కుంకుమార్చన నిర్వహించారు ముందుగా అమ్మవారికి అభిషేకం, లలితా పారాయణం, చండి హెూమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పట్టణ వైశ్య సంఘ అధ్యక్షుడు మోటూరి రాజేంద్రప్రసాద్, కోశాధికారి నీలి సంతోష్, పడిగెల శ్రీనివాస్, పవన్, నీలి కాశీనాతం మరియు మహిళలు పాల్గొన్నారు.

# 33/11 కె.వి విద్యుత్ సబ్ స్టేషన్లకు శంకుస్థాపన

## నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి



**నేటి సాక్షి,నారాయణపేట, జులై 19, ( ఇమామ్ సాబ్ ) :** నారాయణపేట జిల్లాలోని కోయిలకొండ మండలంలోని రాంపూర్,కోయిలకొండ, అంకిల్ల గ్రామాలలో సబ్ స్టేషన్ల నిర్మాణానికి ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి గారు శంకుస్థాపన చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. కోయిలకొండ మండలంలో నూతన సబ్ స్టేషన్ మంజూరు కావడంతో కరెంట్ సమస్య తీరనుంది. గత కొన్ని సంవత్సరాలుగా లో వోల్టేజి సమస్య ఉండటంతో ఒక్కొక్క సబ్ స్టేషన్లు 33/11 కెవి వ్యయం 3 కోట్ల 50 లక్షల రూపాయలతో మొత్తం సబ్ స్టేషన్లు కలిపి 10 కోట్ల 90 లక్షల రూపాయలతో ఏర్పాటు చేయడంతో తీరడంతో రైతులకు మేలు జరుగుతుందని కోరారు..మోటర్లు చిన్న చిన్న ట్రాన్స్ఫార్మర్స్ లు కాలిపోకుండా ఉంటాయని కోరారు..భవిష్యత్తులో ఇంకా సబ్ స్టేషన్లు ఏర్పాటు చేస్తామని కోరారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన పార్టీ జెండా మరియు హై మాక్స్ లైట్లు ప్రారంభించారు.

# విగ్రహా శిల్పి మహేష్ కు సన్మానం



**నేటి సాక్షి, నారాయణపేట, జూలై 19, ( ఇమామ్ సాబ్) :** నారాయణపేట జిల్లా పేరపళ్ళ గ్రామంలో ఏర్పాటు చేసిన శ్రీ ఛత్రపతి శివాజీ గారి విగ్రహాన్ని తయారు చేసిన శిల్పి మహేష్ శర్మ గారిని హైదరాబాద్ లోని ఫౌండేషన్ కార్యాలయంలో సన్మానిస్తున్న భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి,కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# జీవో 49 రద్దు కోసం జరుగుతున్నా ఏజెన్సీ బంద్

సిపిఎం పార్టీ మద్దతు

**నేటి సాక్షి కొమరం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి జులై 19 :** ఆదివాసులకు ఉరితాడుగా మారిన జీవో 49 నీ రద్దుచేయాలని కోరుతూ తేదీ ఈ నెల 21న ఆదివాసీ సంఘాలు తలపెట్టిన ఏజెన్సీ బంద్ కు భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు ) సిపిఎం కుమురం భీం జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని సిపిఎం జిల్లా కార్యదర్శి కూశన రాజన్న ఒక ప్రకటనలో తెలియజేశారు . కేంద్ర ప్రభుత్వం కనుసైగతో రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 49 నీ వెంటనే రద్దు చేయాలనీ అయన కోరారు కుమురం భీమ్ కన్జర్ వేషన్ కారిడార్ పేరిట ఆసిఫాబాద్ జిల్లాలో 339 గ్రామాల ఆదివాసీ ప్రజలు తమ ఊరికి ,భూములకు దూరం అయ్యేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పన్నాగం పన్నాయి . రాజ్యాంగంలో లోని 5వ సెడ్యూల్ మరియు 1/70 పీసా చట్టాలను ఉల్లంగిస్తూ ఈ జీవోను ఇచ్చారు అని మండిపడ్డారు .ఆదివాసులను తరిమి వేశాక తదనంతరం అడవిని ,అడవిలోని ఖనిజ ,సహజ వనరులను అదానీ ,అంబానీ లాంటి బడా కార్పొరేట్ సంస్థలకు అప్పగించే కుట్రలో భాగమే టైగర్ కారిడార్ అని అయన అన్నారు .



అడవినే నమ్ము కొని బ్రతుకుతున్న ఆదివాసుల పట్ల ఇంతటి కఠిన నిర్ణయం సహించరానిదనీ,ఆదివాసుల మనుగడ కోసం జరుగుతున్న జిల్లా బంద్ లో ఆదివాసులకు మద్దతుగా పార్టీ శ్రేణులు జిల్లా ప్రజలు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలనీ అయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సిర్పూర్ నియోజక వర్గ ఇన్చార్జి ముంజం ఆనంద్ కుమార్, జిల్లా కమిటీ సభ్యులు . సాయికృష్ణ, సాయికృష్ణ పాల్గొన్నారు, సతీష్ పాల్గొన్నారు.

# రోడ్లపై బిక్షాటన

చదువుకు దూరమవుతున్న చిన్నారులు



**నేటి సాక్షి, నారాయణపేట, ఏప్రిల్ 19, ( ఇమామ్ సాబ్) :** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలో చిన్నారులు చదువుకు దూరమై బిక్షాటన చేస్తున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బాల కార్మిక వ్యవస్థను రూపుమాపేందుకు కేంద్ర రాష్ట్ర, ప్రభుత్వాలు కోట్లాది రూపాయలు ఖర్చు పెడుతున్న గ్రామీణ ప్రాంతాల్లో నెరవేర్చడంలో అధికారులు విఫలమవుతున్నారని పలు ప్రజాసంఘాల నాయకులు విమర్శిస్తున్నారు. మరికల్ మండల కేంద్రంలో చిన్న వయసులో ఉన్న చిన్నారులు చదువుకు దూరమై దుకాణాల వెంబడి జనాలతో భిక్షాటనలు చేస్తున్నారు. సంబంధిత శాఖ అధికారులు స్పందించి మరికల్ మండల కేంద్రంలో దర్యాప్తు జరిపించి చిన్నారులకు చదువుకునేలా చదువుకునేలా చర్యలు తీసుకోవాలని పళ్ళు ప్రజాసంఘాల నాయకులు కోరుతున్నారు.

# గుంతలు పడిన ఆర్టీసీ బస్టాండ్

పట్టించుకోని అధికారులు...



**నేటి సాక్షి,నారాయణపేట, జులై 19, ( ఇమామ్ సాబ్ ) :** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలో ఇటీవల కురిసిన వర్షానికి మరికల్ ఆర్టీసీ బస్టాండ్ లో గుంతల మయమై ఆర్టీసీ బస్సులకు రాకపోకలకు ఇబ్బందులకు గురవుతున్నారు. వర్షం కురిస్తే చాలు ఆర్టీసీ బస్టాండ్ చిత్తడిగా ఏర్పడుతుందని ఆర్టీసీ డ్రైవర్లు వాపోతున్నారు. గత సంవత్సరం పాటుగా మరికల్ ఆర్టీసీ బస్టాండ్ లో గుంతలు ఏర్పడిన సంబంధిత శాఖ అధికారులు పట్టించుకోవడంలేదని పలు ప్రజాసంఘాల నాయకులు విమర్శిస్తున్నారు. ఇకనైనా ఆర్టీసీ అధికారులు స్పందించి ఆర్టీసీ బస్టాండ్ లో సిసి రోడ్లు వేయాలని పలు ప్రజాసంఘాల నాయకులు కోరుతున్నారు

# అర్చకుల సమస్యలను వివరిస్తున్న తుడా చైర్మన్



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** తిరుపతి పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి తిరుపతి విమానాశ్రయంలో తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం టిటిడిలో పని చేస్తున్న కాంట్రాక్ట్ అర్చకుల సమస్యలను తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి వివరించారు. ముఖ్యమంత్రి గారికి అర్చకులు చేత వినతి పత్రం అందజేయించారు. ముఖ్యమంత్రి గారు సానుకూలంగా స్పందిస్తూ అర్చకుల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. తమ సమస్యలను ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్లిన తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి గారికి అర్చకులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# చిన్నరాజమూర్ లో హరితహారం



**నేటి సాక్షి, దేవరకద్ర జులై 19 :** మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం ఆవరణలో శనివారం హరితహారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానం పరిసరాలలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ప్రధాన అర్చకుడు, చైర్మన్ రాఘవేంద్ర చారి తో పాటు పురోహితులు, దేవస్థానం సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వాగ్దేవి పాఠశాలలో ఘనంగా బోనాల సంబరాలు

**నేటి సాక్షి జిన్నారం:** బొల్లారం మున్సిపల్ పరిధిలోని శ్రీ శ్లోక ఇంటర్నేషనల్ పాఠశాల, శ్రీ వాగ్దేవి పాఠశాలలో ఘనంగా బోనాల సంబరాలు నిర్వహించారు. ఆదివారం బోనాల పండుగ పురస్కరించుకొని శనివారం శ్రీ శ్లోక ఇంటర్నేషనల్ పాఠశాల, శ్రీ వాగ్దేవి పాఠశాలలో ఉపాధ్యాయులు పిల్లలతో కలిసి ఘనంగా బోనాల పండుగ నిర్వహించారు. ఈ సందర్బంగా కరెస్పాండంట్ లు మాట్లాడుతూ ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులతో ఎంతో సంబురంగా బోనాల సంబరాలను జరుపుకోవాలని తెలిపారు. ఈ బోనాల సంబరాలలో విద్యార్థిని, విద్యార్థులు పోతురాజు వేషాలతో, అమ్మవారి వేషధారణతో ఎంతగానో అలరించారు. పాఠశాల ఉపాధ్యాయులు సహకారంతో విద్యార్థులు పోచమ్మ తల్లికి బోనం సమర్పించారు. ఈ సందర్బంగా ఈ సంవత్సరం అమ్మవారి దీవెనలు విద్యార్థులు, ఉపాధ్యాయులపై మెండుగా ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. అమ్మవారి దీవెనలు ఎల్లప్పుడూ. ఉపాధ్యాయులకు, విద్యార్థిని విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు ఈ సందర్భంగా బోనాల పండుగ శుభాకాంక్షలు



తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ శ్లోక ఇంటర్నేషనల్ పాఠశాల కరెస్పాండంట్ కొత్వాల్ హరికృష్ణ రెడ్డి, శ్రీ వాగ్దేవి పాఠశాల కరెస్పాండంట్ ఉదయ్ భాస్కర్ రెడ్డి, గ్లోరియస్ పాఠశాల కరెస్పాండంట్ సింహాచలం, ప్రధాన ఉపాధ్యాయులు మహిపాల్ రెడ్డి, సాగరిక, గిరిజ,పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

- **మాదాసి కులస్తులకు ప్రభుత్వం సర్టిఫికెట్లను జారీ చేయాలి**
- **మాదాసి కురువ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బాలరాజు**

**నేటి సాక్షి,నారాయణపేట, జులై 19 :** తెలంగాణ రాష్ట్రంలో ఉన్న మాదాసి కులస్తులకు సర్టిఫికెట్లను జారీ చేయాలని తెలంగాణ రాష్ట్ర మాదాసి కురువ సంఘం బాలరాజు డిమాండ్ చేశారు. శనివారం నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలోని ఇంద్ర గాంధీ చౌరస్తాలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి, పేట ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి, కుంభం శివకుమార్ రెడ్డి మాదాసి కులస్తుల ఆధ్వర్యం లో పాలాభిషేకం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మరికల్ చౌరస్తాలో మాదాసి కురువ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బాలరాజ్ మాట్లాడుతూ సాక్ష్యాతూ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు మదాసి కురువ కులం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో అత్యధిక సంఖ్యలో ఉన్నాకాని వారి పిల్లలు విద్యకు నోచుకోవట్లేదని వారు చదువుకోవాలి చెప్పారు. అంటే ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో మదాసి కురువలు అత్యధికంగా ఉన్నా కూడా రెవెన్యూ అధికారుల మోసపూరిత తప్పుడు కుల పత్రాల ద్వారా తప్పుడు కుల పత్రాలు అంటగడుతూ మా కులాన్ని, పిల్లల భవిష్యత్ ను నాశనం చేస్తూ ప్రభుత్వ దృష్టిలో మదాసి కురువల పిల్లలు చదువుకోవడం లేదనే తప్పుడు సమాచారం చేరేలా చేశారు.



ఇప్పటికైనా రెవెన్యూ అధికారుల్లారా..!!!

మీరు రాజ్యాంగాన్ని గౌరవించే వాళ్ళైతే గతంలో చేసిన పొరపాట్లు మళ్ళీ చేయకుండా ఇప్పటికైనా జాతీయ ఎస్సి కమిషన్ చేసిన సిఫారసుల ఆధారంగా తెలంగాణ ప్రభుత్వం జరిచేసిన మెమో నెం: 1268 ను అమలు పరుస్తూ కురువగా పిలువబడే మదాసి కురువలకు SC కుల పత్రాలు జారీ చేయాలనీ తెలంగాణ మదాసి కురువ/మదారి కురువ SC సంక్షేమ సంఘం డిమాండ్ చేస్తుంది. రెవిన్యూ అధికారులు ఇదే ధోరణి ప్రదర్శిస్తూ మదాసి కురువలకు అన్యాయం చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల వ్యతిరేకత తీసుకువచ్చేలా మీ చర్యలు ఉన్నాయి. మంత్రులు, ఏమ్మెల్యే లు ఇది గమనించి రెవెన్యూ అధికారులను ఆదేశాలు ఇచ్చేలా చొరవ చూపాలని కోరుతున్నాం. అలా జరగని పక్షంలో ఇప్పటికే ఓపిక నశించిన మదాసి కురువలు రోడ్లపైకి మా గొర్లను తీసుకుని వచ్చి ఉద్యమం చేయక తప్పదని, తెలంగాణ లో త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మంత్రులకు,ఏ మ్మెల్యే లకు రెవిన్యూ అధికారులు చేస్తున్న తప్పిదాలకు మా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా వ్యాప్తంగా లక్షల సంఖ్యలో ఉన్న మా మదాసి కురువల ఓటు హక్కు ద్వారా బుద్ధి చెప్పవలసి ఉంటుందని హెచ్చరిస్తున్నాం ఈ సందర్బంగా గౌరవ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ రేవంత్ రెడ్డి గారు మీరు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కి చెందిన వ్యక్తి గా జిల్లాలో మదాసి కురువలు అత్యధిక సంఖ్యలో ఉన్నారని స్పష్టంగా తెలియజేశారు. అయినప్పటకీ రెవిన్యూ అధికారులు తప్పుడు కుల పత్రాలు జారీ చేస్తున్నారు. కావున రెవెన్యూ అదికారులు తక్షణమే స్పందించి మదాసి కురువలకు SC కుల పత్రాలు జారీ చేయాలని తద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు చెప్పిన విధంగా మదాసి కురువ పిల్లల చదువుకు ఆటంకం కలుగకుండా వెంటనే మదాసి కురువ ఎస్సి కుల ధృవీకరణ పత్రాలు జారీ చేయాలని రెవెన్యూ అధికారులను కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ నెంబర్ బండారి మల్లేష్, సంఘం నాయకులు ఆశప్ప, కే మల్లేష్, ఒగ్గు రాజు, జె శ్రీనివాసులు, ఎలిగండ్ల మల్లేష్, దండు లక్ష్మయ్య, ఎలిగిండ్ల రాములు, లక్ష్మయ్య, బీరయ్య, వెంకటేష్ బీరప్ప, తదితరులు పాల్గొన్నారు.

# భూత్పూర్ రిజర్వాయర్ ద్వారా సాగునీరు విడుదల



**నేటి సాక్షి,నారాయణపేట, జులై 19 :** నారాయణపేట జిల్లాలోని మక్తల్ నియోజకవర్గం లోని భూత్పూర్ రిజర్వాయర్ రైట్ కెనాల్ ద్వారా అధికారులు రైతులకు నీళ్లు సక్రమంగా విడుదల వేయడం లేదని రైతులు ఫిర్యాదు చేయడంతో శనివారం రైట్ కెనాల్ దగ్గరికి వెళ్లి అధికారులతో మాట్లాడి నీటిని విడుదల చేయించిన మాజీ శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్ రెడ్డి వారి వెంబడి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి నరసింహ గౌడ్,మక్తల్ టిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చందాపురం అశోక్ కుమార్ గౌడ్, నరేందర్ రెడ్డి మరియు ఇతర పార్టీ నాయకులు రైతులు తదితరులు ఉన్నారు.

# ఘనంగా గోరింటాకు సంబరాలు



**నేటి సాక్షి,నారాయణపేట, జూలై 19 :** నారాయణపేట జిల్లాలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాజాపూర్ లో గోరింటాకు సంబరాలు ఘనంగా నిర్వహించినారు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భారతి మాట్లాడుతూ ఆషాడ మాసంలో గోరింటాకు ప్రాముఖ్యతను విద్యార్థికి తెలియజేస్తూ శరీరంలో వేడిని తగ్గించి రోగాన్ని నిరోధకాన్ని పెంచుతూ రక్తప్రసరణ బాగా జరుగుతుందని తెలియజేశారు ఈ మాసంలో ప్రతి ఒక్కరు గోరింటా పెట్టుకోవాలని ఉపాధ్యాయులు విద్యార్థులు ఒకరికి ఒకరు గోరింటాకును పెట్టుకున్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం విజయ మంగళ శశిరేఖ శ్రీదేవి శిరీష మధుసూదన్ ప్రతాప్ భాను ప్రకాష్ లక్ష్మణ్ నరసింహ వెంకటేష్ , విద్యార్థులు పాల్గొన్నారు.

# మల్యాల మరియు గొల్లపల్లి సబ్ డివిజన్ విద్యుత్ సిబ్బందితో సమీక్ష

## జగిత్యాల జిల్లా ఎస్ఈ సుదర్శనం



**నేటి సాక్షి, జగిత్యాల ప్రతినిధి ( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** జగిత్యాల జిల్లా.సూపరింటెండ్ ఇంజనీర్ బి. సుదర్శనం మల్యాల మండలం లోని శ్లోక కన్వెన్షన్ హాల్ లో మల్యాల, కొడిమ్యాల, గొల్లపల్లి, పెగడపల్లి మండలాల విద్యుత్ సిబ్బందితో విద్యుత్ ప్రమాదాల నివారణ మరియు విద్యుత్ భద్రత ప్రమాణాలపై అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా ప్రతి ఒక్క ఉద్యోగిని ప్రమాదాలు జరగకుండా తీసుకుంటున్న జాగ్రత్తలు గూర్చి వారిచే సమాధానాలు అడిగి సమీక్షించారు ,అందరు సిబ్బందితో ప్రమాద నివారణ పై ప్రతిజ్ఞ చేయించారు. జిల్లాలో ఎటువంటి విద్యుత్ ప్రమాదాల జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని నిర్లక్ష్యం వహించితే కఠిన చర్యలు తప్పవని ఆదేశించారు. విద్యుత్ సిబ్బంది ఫీల్డ్ లో పనిచేసేటప్పుడు సేఫ్టీ ప్రికాషన్స్ తీసుకో కుంటే 3000 రూపాయలు పెనాల్టీ వేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈసందర్భంగా వారి వెంట డి.ఈ టెక్నికల్ సేఫ్టీ ఆఫీసర్ గంగారాం ,జగిత్యాల డి ఈ రాజిరెడ్డి ఏ.డీ.ఈలు వరుణ్ కుమార్, మహేందర్ , ఏ.ఏ .ఓ లక్ష్మీనారాయణ, నాలుగు మండలాల ఏ.ఈ లు , సబ్ ఇంజనీర్లు , ఓ& ఏం ఆపరేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# విశ్వహిందూ పరిషత్ జిల్లా గోరక్ష సమావేశం



**నేటి సాక్షి, జగిత్యాల ప్రతినిధి ( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో తెలంగాణ ప్రాంత గోరక్ష ప్రముఖ్ ఇసంపెల్లి వెంకన్న పర్యటన చేయడం జరిగింది .ఈ సందర్భంగా స్థానిక రామాలయంలో వారు మాట్లాడుతూ, మాత, భూమాత, గోమాత, కలిసిందే వందేమాతరం అని, మన భారతదేశం 80% వ్యవసాయ ఆధారిత దేశం, గోవు గోసంతతి అయిన ఎద్దులు లేకుండా వ్యవసాయం లేదు అని, ఆవుపేడతో ఎరువులు కీటక నియంత్రణలు తయారు చేసి అమృతతుల్యమైన పంటలు పండించేవారు అని. గోమాత 33 కోట్ల దేవతలకు నిలయంగా ఉంటుందని వారు వివరించారు, రాబోవు పండుగలలో వరలక్ష్మి వ్రతం, రక్షాబంధన్, కృష్ణాష్టమి, గణపతి నవరాత్రులలో, దేవీ నవరాత్రులలో, గోపాష్టమి రోజున ముందుగా గోపూజ చేయాలని వారు కోరారు. మనకు మంచి ఆహారము, ఐశ్వర్యము, ఆరోగ్యం, ఉండాలంటే మనం గోవుని పూజించడం ఎంతో ముఖ్యమని గోమాత రక్షణలో ప్రత్యక్షంగా కానీ పరోక్షంగా కానీ పాలుపంచుకోవాలని గోశాల నిర్మాణాలు గోగ్రాసము ధన సహాయము, గోదారిత వ్యవసాయం ప్రోత్సహించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా గోరక్ష ప్రముఖ్ ఆడెపు నరేష్ జిల్లా గోరక్ష సహ ప్రముఖ్ ఆముద సంతోష్ జిల్లా గోరక్ష విజ్ఞాన ప్రముఖ్ సమనపెల్లి శ్రవణ్ జిల్లా గో ప్రశిక్షణ ప్రముఖ్ గొల్ల శ్రీకాంత్ మరియు గొల్లపల్లి ప్రఖండ అధ్యక్షులు శాతాల లక్ష్మణ్ గోభక్త చెవులమద్ది రవిన్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్ లో ఘనంగా తెలంగాణ బోనాలు



**నేటి సాక్షి, జగిత్యాల ప్రతినిధి ( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** తెలంగాణ సంస్కృతిలో భాగమై, తెలంగాణ పండగలలో ఒకటైన బోనాల పండుగను పురస్కరించుకొని, స్థానిక గొల్లపల్లి మోడల్ స్కూల్ నందు ప్రిన్సిపల్ సుంకరి రవి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా తెలంగాణ బోనాల పండుగ జరిగింది. ఇందులో భాగంగా పాఠశాలను రంగులతో ముస్తాబు చేశారు. పాఠశాల ఆవరణలో విద్యార్థినీలు భక్తిశ్రద్ధలతో బోనాలను వండి ఊరేగింపుగా స్థానిక పోచమ్మ ఆలయం వద్ద అమ్మవారికి బోనాలను, నైవేద్యాలను మొక్కులను సమర్పించారు. కోలాటాలు పోతరాజు వేషాలు, పులి వేషాలు వారి అద్భుతమైన విన్యాసాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ సుంకరి రవి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర బోనాల పండుగను తమ పాఠశాలలో జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని, దీని ద్వారా విద్యార్థులకు తెలంగాణ కళలు, సంస్కృతి సామాజిక సంబంధాలు, నాయకత్వ లక్షణాలు, బృంద చర్చలు, మొదలగు అంశాలపైన ప్రత్యక్ష అనుభవం కలుగుతుందని, ఇవి విద్యార్థి మూర్తిమత్వం అభివృద్ధి చెందడానికి ఎంతగానో దోహదపడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

# పోరాటాల పునాది వైఎస్సార్‌సీపీ

## అరెస్టులతో భయపడేది కాదు

## మిథున్‌రెడ్డి అరెస్ట్‌కు కూటమి కుట్ర ఎంపీ గురుమూర్తి

**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** గత సార్వత్రిక ఎన్నికల తర్వాత తర్వాత నెలకొన్న పరిస్థితుల నుంచి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తక్కువ కాలంలోనే రాజకీయంగా కోలుకొని బలమైన ప్రజాగొంతుకగా నిలిచిందని తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి అన్నారు. ప్రజా సమస్యలపై అనేక పోరాటాలు చేస్తూ ప్రభుత్వం ముచ్చెమటలు పట్టించే స్థాయికి చేరిందని వ్యాఖ్యానించారు. ఈ పరిస్థితుల్లో టీడీపీ అధినేత చంద్రబాబు, ఆయన కుమారుడు లోకేశ్‌తో పాటు టీడీపీ నాయకులకు దిక్కుతోచని స్థితి ఏర్పడిందని విమర్శించారు. రాజకీయంగా ఎదుర్కోలేక, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని బలహీనపర్చే కుట్రలో భాగంగా లోక్‌సభ పక్ష నేత మిథున్ రెడ్డిలాంటి బలమైన నాయకులను అక్రమంగా అరెస్ట్ చేస్తున్నారని మండిపడ్డారు. అక్రమ అరెస్టులతో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని అక్రమ అరెస్టలతో మా పార్టీని రాజకీయంగా ఎంత మాత్రం దెబ్బతీయలేరని తెలుసుకోవాలన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజకీయం పోరాటాల పునాదులపై నిర్మితమైందని అరెస్ట్‌లు, నిర్బంధాలు వైఎస్సార్‌సీపీకి కొత్తేమి కాదన్నారు. మద్యం కేసులో ఎలాంటి ఆధారాలు, సాక్ష్యాలు లేకపోయినా మా పార్టీ లోక్‌సభ పక్ష నేతను అరెస్ట్ చేయాలనుకోవడం ద్వారా, చంద్రబాబు ప్రభుత్వం తనది కక్షపూరిత పాలన అని నిరూపించు కుంటున్నారు. మిథున్‌రెడ్డిపై రాజకీయ దురుద్దేశంతో పెట్టిన కేసును, న్యాయ పోరాటం ద్వారా ఎదుర్కొంటారని తెలిపారు. ఇలాంటి కుట్రపూర్తిగా



కేసులకు భయపడే తత్వం తమ నాయకులది కాదని అన్నారు.

# మాజీ మంత్రి ఈశ్వర్ లిఫ్ట్ ల గురించి మాట్లాడడం సిగ్గుచేటు

## మాజీమంత్రి ఈశ్వర్ చేసిన వాఖ్యలపై మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్పందనా



**నేటి సాక్షి, జగిత్యాల ప్రతినిధి: ( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** రైతాంగానికి సాగునీటి విషయంలో మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడడం సరికాదని, పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో నియోజకవర్గ రైతాంగానికి ఏం చేశావో చెప్పాలని ,కాళేశ్వరం అదనపు టీఎంసి పేరుతో వెయ్యి ఎకరాల రైతుల భూములను లాక్కొని మేఘా కంపెనీకి అప్పజెప్పిన ఘనత కొప్పుల ఈశ్వర్ దేనని, రాష్ట్రంలో ఏ మంత్రి, ఎమ్మెల్యే చేయనివిధంగా దొంతాపూర్,జైన, రాజారం, ధమ్మన్నపేట రైతాంగానికి గోదావరిలో. నీరురాక పోవడం తో, లిఫ్టులు పనిచేయక, పంటపొలాలకు నీరందక, రైతులు ఇబ్బందులు పడితే, సీఎం దృష్టికి తీసుకువెళ్ళిన వెంటనే ఒక టీఎంసి నీటిని సాగుకోసం వదిలిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వా నిదేనని, బీఆర్ఎస్ ప్రభుత్వంలో అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులకు ఎంత నష్టపరిహారం అందించారో. చెప్పాలని బీఆర్ఎస్ ప్రభుత్వంలో దమ్మన్నపేట వద్ద నిర్మించిన లిఫ్ట్ కు కాంట్రాక్టర్ కు బిల్లులు చెల్లించని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ లిఫ్ట్ ల గురించి మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు.

# పంచాయతీరాజ్ మాసపత్రిక సంపాదక వర్గ సభ్యునిగా ..



**నేటి సాక్షి (కరీంనగర్) :** ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ తెలంగాణ స్టేట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పంచాయితీ రాజ్ మాసపత్రిక సంపాదకవర్గ సభ్యునిగా కరీంనగర్ పట్టణానికి చెందిన మహమ్మద్ అబ్దుల్ జమీల్ ను ఎంపిక చేసినట్టు రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గుండు లక్ష్మణ్, పుల్గం దామోదర్ రెడ్డి లు ఒకప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా అబ్దుల్ జమీల్ మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా సంఘంపై గౌరవంతో ఏ బాధ్యత అప్పగించిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేస్తు న్నానని, ఉపాధ్యాయుల సేవకై నిరంతరం పనిచేస్తున్నానని తనపై నమ్మకంతో సంపాద కవర్గ సభ్యునిగా నియామకం చేసినందుకు రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులకు గౌరవ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిళి శ్రీపాల్ రెడ్డి గారికి మాజీ ఎమ్మెల్సీ మోహన్ రెడ్డి గారికి జగిత్యాల,కరీంనగర్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆనందరావు,అమర్నాథ్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, జైపాల్ రెడ్డి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

# సీనియర్ పాత్రికేయులు కుటుంబ సభ్యులను పరామర్శించిన కోనేరు



**నేటి సాక్షి కాగజ్ నగర్ జులై 19 :**కాగజ్ నగర్ పట్టణంలోని సీనియర్ పాత్రికేయులు దాసరి లక్ష్మణ్.నాన్న.గత కొన్ని రోజులు క్రీతం స్వర్గస్తులైనరు, విషయం తెలుసుకున్న సిర్పూర్ మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప. ఈ రోజు వారీ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు,

# బాధిత కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేసిన అల్లూరి



**నేటిసాక్షి, గన్నేరువరం, (బుర్ర అంజయ్య గౌడ్):** గన్నేరువరం మండలంలోని గునుకుల కొండాపూర్ అనుబంధ గ్రామమైన మోత్కులపల్లి లో అనెగాల గోవిందు ఇటీవల అనారోగ్యంతో చనిపోవడంతో అల్లూరి శ్రీనాథ్ రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గునుకుల కొండాపూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు తాళ్లపల్లి రవికుమార్ గౌడ్, బెజ్జంకి మార్కెట్ కమిటీ డైరెక్టర్ న్యాలపట్ల కనకయ్య గౌడ్,యూత్ మండల ఉపాధ్యక్షులు లింగంపల్లి హరీష్, హన్మండ్ల నర్సయ్య,న్యాలపట్ల లక్ష్మణ్ గౌడ్, సత్తయ్య గౌడ్,సంపంగి కుమార్, సావుల ప్రసాద్, సిందె నర్సింగం, సావుల రజ్జి, అనెగాల శ్రీనివాస్ మరియు బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# శంకర్‌పల్లిలో ఎక్స్ ప్రెస్ రైళ్లు ఆపాలని మంత్రికి వినతి



**నేటి సాక్షి రిపోర్టర్( ఎం సుధాకర్) శంకర్పల్లి :** శంకర్‌పల్లి రైల్వే స్టేషన్ కు శనివారం కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ విచ్చేశారు. ఈ సందర్భంగా శంకర్‌పల్లి రైల్వే స్టేషన్ లో పలు రైళ్లను ఆపాలని కేంద్ర మంత్రులు వారు కోరారు. 1) ట్రైన్ నెంబర్ 17319 హుబ్లీ జంక్షన్ నుండి హైదరాబాద్ వెళ్లే రైలు 2) ట్రైన్ నెంబర్ 18520 ముంబై ఎల్.టి.టి నుండి విశాఖపట్నం జంక్షన్ రైలు 3) ట్రైన్ నెంబర్ 12750 బీదర్ నుండి మచిలీపట్నం 4) ట్రైన్ నెంబర్ 17320 హైదరాబాద్ నుండి హుబ్లీ జంక్షన్ రైలు 5) ట్రైన్ నెంబర్ 18519 విశాఖపట్నం జంక్షన్ నుండి ముంబై రైలు 6) ట్రైన్ నెంబర్ 12749 మచిలీపట్నం నుండి బీదర్ రైళ్లను ఆపాలని, ఎంఎంటీఎస్ రైలు లింగంపల్లి నుండి శంకర్‌పల్లి వరకు పొడిగించాలని వారు కోరారు. కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించినట్టు వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీ మల్క కొమురయ్య, నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి, ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు రాజ్ భూపాల్ గౌడ్, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
12
ఆదివారం
20 జూలై 2025

# వృద్ధుల ఫిర్యాదులపై విచారణలు

## విచారణకు హాజరుకాని వారిపై చట్టపర చర్యలు -ఏ.ఓ.రవికాంత్



**నేటి సాక్షి, జగిత్యాల ప్రతినిధి: ( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** జగిత్యాల జిల్లావయో వృద్ధులను నిరాదరిస్తున్న కుమారులపై వయోవృద్ధుల సంరక్షణ చట్టం కింద చర్యలు తీసుకోవాలని జగిత్యాల ఆర్డీవో మధుసూదన్ కు వివిధ గ్రామాల వృద్ధులు ఫిర్యాదులు చేశారు. ఈ మేరకు ఆర్డీవో అదేశాల మేరకు శనివారం ఆర్డీవో కార్యాలయంలో ఏ.ఓ.రవికాంత్ విచారణలు నిర్వహించారు.గొల్లపల్లి మండలం వెంగళాపూర్ గ్రామానికి చెందిన సింగం లక్ష్మి, అదే మండలంకు చెందిన నందిపల్లె గ్రామానికి చెందిన పుప్పాల రామవ్వ,జగిత్యాల పట్టణములోని వంజరివాడకు చెందిన తుదుగేని శారద, మంచినీళ్ల బావి వాడ కు చెందిన రాయిల్ల మల్లయ్యల తదితర ,వివిధ మండలాల గ్రామాల ఫిర్యాదు దారుల కుమారులను, కూతుర్లను, కోడళ్లను, అల్లుళ్ళను మనుమలను, మనుమ రాళ్లను విచారించారు. విచారణలకు ముందుగా వృద్ధులైన తల్లిదం డ్రులను పోషించకుండా నిర్లక్ష్యం చేస్తున్న వారి కుమారులకు, కోడళ్లకు, కూతుర్లకు, అల్లుళ్ళకు 2007 సంరక్షణ చట్టం, నియమావళి 2011 , సెక్షన్ 24 పై సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ కౌన్సిలింగ్ చేశారు.ఆ తల్లిదండ్రుల పక్షాన సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ వాదనలు వినిపిస్తూ వారికి వృద్ధుల సంరక్షణ చట్టం కింద న్యాయం చేయాలని కోరారు. జగిత్యాల మండలం ధర్మారం గ్రామానికి చెందిన దండిగే లక్ష్మీ అనే వృద్ధ తల్లిని, తండ్రి బాలమల్లు ను పోషించకుండా కొడుతూ, చంపుతనని బెదిరింపులకి గురిచేస్తున్న వారి పెద్ద కొడుకు పై జగిత్యాల రూరల్ పోలీసు స్టేషన్లో సెక్షన్ 24 ప్రకారము ఎఫ్.ఐ.ఆర్.నెంబర్. 340/2024 తేదీ.29-7-2024 ద్వారా క్రిమినల్ కేసు నమోదు అయిందని,అలాగే జగిత్యాల ,కోరుట్ల,మెట్ పల్లి డివిజన్లలో కుమారులకు 6 మాసాల జైలు శిక్షతో పాటు జరిమాన ఆర్డీవో లు విధించిన విషయాన్ని వివరిస్తూ హరి ఆశోక్ కుమార్ ఆ కొడుకులకు, కోడళ్లకు, కూతుర్లకు, మనుమలకు కౌన్సి లింగ్ నిర్వహించారు. విచారణకు హాజరు కాని వారిపై చట్టపర చర్యలు ఉ ంటాయని ఏ.ఓ.రవికాంత్ హెచ్చరించారు. ఈ విచారణలో తెలంగాణ అల్ సీనియర్ సిటిజెన్స్ అసోసి యేషన్ రాష్ట్ర కార్యదర్శి, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్, వృద్ధుల సంరక్షణ విభాగం సహాయ కురాలు పద్మజ ,తదితరులున్నారు.

# కూటమి ప్రభుత్వం వచ్చిన రోజు నుంచి రెడ్ బుక్ రాజ్యాంగం

- వైఎస్ఆర్సిపి గంగాధర్ నెల్లూరు నియోజక వర్గం ఇన్చార్జి కృపా లక్ష్మి



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** జగనన్నను అభిమానించే ప్రతి ఒక్కరిని వేదించడమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నైజం అవినీతికి ఏమాత్రం తావు లేకుండా నీతి నిజాయితీగా పనిచేసిన గొప్ప వ్యక్తి మా నాన్న మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి అని ఆయన కుమార్తె గంగాధర నెల్లూరు నియోజకవర్గ సమన్వయకర్త కృపా లక్ష్మీ అన్నారు శనివారం ఆమె మీడియాతో మాట్లాడుతూ ఎక్కడ అయితే అన్యాయం జరుగుతుందో అక్కడ మాజీ డిప్యూటీ సీఎం నారాయ-ణస్వామి గారు న్యాయం కోసం ప్రజల పక్షం వైపు ఉ ంటారన్నారు ఎన్ని ఇబ్బందులకు గురిచేసిన ఆధరం బెదరం రాజకీయ కక్ష సాధింపులో భాగంగా ముందస్తు ప్రణాళిక బద్ధంగానే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సూచనల మేరకు మాజీ డిప్యూటీ సీఎం నారాయణ స్వామిని ఈ కేసులో ఇరికించాలని ఉద్దేశంతో నోటీసులు జారీ చేశారని తెలిపారు ఎవరైతే జగనన్నకు సన్నిహితంగా ఉన్నారో ఎవరైతే ప్రజలపక్ష నిలబడి పోరాటం చేస్తున్నారో ఎవరైతే కూటమి ప్రభుత్వం చేస్తున్నటువంటి అరాచకం దౌర్జన్యం అక్రమ కేసులను ప్రశ్నిస్తున్నారో. నేడు వారిపైనే అక్రమ కేసులు, నోటీసులు తో బెదిరిస్తున్నారని పేర్కొన్నారు ప్రజల కోసం, ప్రజల సంక్షేమం కోసం, పేదరికం నుండి ప్రజలను విముక్తి కల్పించడం కోసం మేం ఎన్ని బాధలైనా పడతాం... ఎన్ని అవమానాలైనా ఎదుర్కొంటాం... ఎన్ని అక్రమ కేసులు బనాయించిన మమ్మల్ని నమ్ముకున్న ప్రజల కోసం, పోరాడుతామని చివరికి గెలిచేది న్యాయమే గెలుస్తుందని ఆమె తెలిపారు

# రాజకీయ చైతన్యంతో కూడిన పోరాటం

- మతోన్మాదుల ఆగడాలను అరికట్టాలి
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి హరినాథ్ రెడ్డి




**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు రాజకీయ చైతన్యంతో కూడిన పోరాటాలు సాగించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు హరినాథ్ రెడ్డి పిలుపునిచ్చారు. ఇటు రాష్ట్రంలో అటు దేశవ్యాప్తంగా రోజురోజుకీ మతోన్మాదుల ఆగడాలు పెచ్చు మీరుతున్నాయని పేర్కొన్నారు. దీనిని అడ్డుకునేందుకు కార్యకర్తలు మొదట సైదాంతికంగా బలపడాలని సూచించారు. సిపిఐ తిరుపతి నగర 14 వ మహాసభలలో భాగంగా రెండవ రోజు ప్రతినిధుల సభ తిరుపతి గంధమనేని శివయ్య కృష్ణారెడ్డి భవన్ లో రాధాకృష్ణ, ఎన్ డి రవి, శివ, మంజుల అధ్యక్షతన జరిగింది. ఈ సభకు ముఖ్యఅతిథిగా హాజరైన హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ తిరుపతిలో జరిగిన పుస్తక ప్రదర్శనలో పెరియార్ పుస్తకాన్ని ప్రదర్శించకూడదు, విక్రయించకూడదు అంటూ మతోన్మాదులు పుస్తకశాలలపై దాడులు చేయడం దారుణం అన్నారు. హిందూ మతోన్మాదులు అభ్యుదయ సాహిత్యం పై దాడులకు తెగబడుతున్నారని దీనిని కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు, అభ్యుదయవాదులు, మేధావులు సమిష్టిగా తిప్పి కొట్టాలని కోరారు. నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చాక మతాల మధ్య చిచ్చుపెట్టి రాజకీయ లబ్ధి పొందుతున్నారని అన్నారు. ఆయన విధానాలకు అడుగులు మడుగులు ఒత్తుతున్న చంద్రబాబు పవన్ కళ్యాణ్ సైతం రాష్ట్ర ప్రజానీకాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారని చెప్పారు. రాష్ట్రానికి రావాల్సిన హక్కులను అడగకుండా మోడీ కోరగానే రాష్ట్రం మొత్తం యోగ నిర్వహిస్తామని 300 కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని మండిపడ్డారు. చంద్రబాబు ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు పరచడంలో ఘోరంగా విఫలమయ్యారని విమర్శించారు. 100 సంవత్సరాలు చరిత్ర కలిగిన సిపిఐ పేదలు బడుగు బలహీన వర్గాల పక్షాన నిలబడి వారి హక్కుల సాధన కోసం అనేక పోరాటాలు నిర్వహించింది అన్నారు. తిరుపతి నగరంలో 24 కాలనీలు నిర్మించి వేలాదిమంది నిరుపేదలకు నీడను కల్పించిన ఘనత సిపిఐ దే అన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎ రామానాయుడు, జిల్లా కార్యదర్శి పి మురళి మాట్లాడుతూ తిరుపతి నగరంలో నిన్నటి రోజు బారి ర్యాలీ, వేలాది మంది తో బహిరంగ సభ నిర్వహించుకున్నాం చాలా సంతోషం. అయితే తిరుపతి నగరంలో ఉన్న శాఖలు ను ప్రజా సమస్యలు కోసం చేసే పోరాటం, ప్రజా వ్యతిరేక విధానాలు పై జరిగే పోరాటాలలో స్వచ్ఛంద గా పనిచేసే విధంగా సైద్యంతికంగా ఎదగాలన్నారు తిరుపతి నగరం లో పార్టీ విస్తరణ కోసం నూతనంగా వచ్చే కమిటీ ఆ దిశగా పనిచేయాలన్నారు . ఈ మహాసభల సందర్భంగా అర్హత పత్రాల కమిటీ గా బండి చలపతి, మినిట్స్ కమిటీ గా ఆర్ బలరాం, మీడియా కమిటీగా ఎం డి ప్రసాద్ వ్యవహరించారు . ఈ మహాసభలో జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య, ఉదయ్ కుమార్, బి నదియా, ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి రాష్ట్ర ఉ పాధ్యక్షులు ఎస్ గుర్రప్ప జిల్లా కార్యదర్శి జె నాగరాజు, చారులత, హరిబాబు, దప్పుసూరి నాగభూషణం ఎర్రజెండా ప్రాముఖ్యత ను వివరించేలా పాడిన పాటలు సభీకులను ఆకట్టుకున్నాయి.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం

**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) వెదురు కుప్పం :** స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర లో భాగంగా డాక్టర్ వైయస్సార్ కళాశాలలో ప్లాస్టిక్ వస్తువుల వినియోగ నివారణ మరియు సున్నా ఆహార వ్యర్థాలు కార్యక్రమాలను నిర్వ హించడమైనది. శనివారం కళాశాల ఆవరణలో మరియు చుట్టుపక్కల పరిసరాలలో వ్యర్థ ప్లాస్టిక్ సేకరణ మరియు నిర్మూలన కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ అధికారి డాక్టర్ సి. మంగళ గౌరీ , ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల ఆధ్వర్యంలో నిర్వ హించడమైనది. ఇందులో భాగంగా పర్యావరణా అను కూలమైన వస్తువులను మరియు పునర్వినియోగించ దగ్గ వస్తుల అవగాహనను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి అన్నపూర్ణ శారద గారు వివరించారు. కార్యక్రమం లో భాగంగా విద్యార్థులు ని రుఉపయోగమైన గోనె సంచెలతో అందమైన చేతి సంచెలను తయారు చేయు విధానం ప్రద ర్శించడమైనది. అటు తర్వాత కార్యక్రమంలో భాగంగా శూన్య ఆహార వ్యర్థాలను గురించిన అవ గాహనను రసాయన విభాగంలో అధ్యాపకులు డాక్టర్ వి.ప్రభాకర్ రావు క్షుణ్ణంగా వివరించారు. ప్రతి విద్యార్థి స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాలలో పాల్గొనాలని అందులోని విషయాలను వారి వారి గ్రామాలలో తోటి వారికి అవగాహన కల్పించాలని ఈ దిశగా రాష్ట్ర అభివృద్ధికి విద్యార్థులందరూ తోడ్పడాలని కళాశాల ప్రిన్సిపాల్ వివరించారు. కార్యక్రమంలో ఇతర విభాగాల అధ్యాపకులు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొనడమైనది



# గోరింటాకు సంబరాలు



**నేటి సాక్షి, కోరుట్ల టౌన్ (గణేష్ గొల్లపల్లి) :** కోరుట్ల పట్టణంలోని కాలేజ్ గ్రౌండ్ దగ్గర గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆషాడ మాసం గోరింటాకు సంబరాలు ఘనంగా జరిగాయి. విద్యార్థినులు గోరింటాకు చెట్టుకు పూజలు చేసి ఆకును తెంపి, నూరి రకరకాల డిజైన్ లను చేతులపై వేసుకొని మురిసిపోయారు.ఈ సంబరాలలో విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు ఆద్యంతం ఆటలు, పాటలతో, సాంప్రదాయ నృత్యాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నల్ల భూమయ్య మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

# కస్తూరిబా గాంధీ కళాశాల సీట్లను సద్వినియోగం చేసుకోండి

## పసుపుల కేజీబీవీ ప్రిన్సిపల్ రాజ్యలక్ష్మి



**నేటి సాక్షి,నారాయణపేట, జూలై 19, ( ఇమామ్ సాబ్) :** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల పరిధిలోని పసుపుల గ్రామంలో ఉన్న ప్రభుత్వ కస్తూర్బా గాంధీ కళాశాల (బాలికల)లో ఇంటర్ సీట్లు ఉన్నాయని పసుపుల కస్తూర్బా గాంధీ ప్రిన్సిపల్ రాజ్య లక్ష్మి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి కళాశాలలో ఇంటర్ ఫస్టియర్ అగ్రికల్చర్ గ్రూప్ లో 20 సీట్లు ఖాళీగా ఉన్నాయని ఆమె వివరించారు. ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

# ఎమ్మెల్యే పులివర్తి నాని తల్లి లక్ష్మీ భారతి అంతిమ సంస్కారాలు పూర్తి



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నాని తల్లి పులివర్తి లక్ష్మీ భారతి అంతిమ సంస్కారాలు శనివారం రోజు వారి స్వగ్రామమైన పులి వర్తివారిపల్లెలో సాంప్ర దాయబద్ధంగా, అశ్రునయనాల మధ్య పూర్తయ్యాయి. పులివర్తి నాని కుటుంబ సభ్యులు అన్ని కార్యక్రమాలను పూర్తి చేశారు. ఈ అంతిమ సంస్కా రాలకు నియోజకవర్గ స్థాయి నుంచే కాకుండా, ఉమ్మడి చిత్తూరు జిల్లా నలుమూలల నుండి భారీ సంఖ్య లో కార్యకర్తలు, నాయకులు తరలివచ్చారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాకు చెందిన పలువురు ఎమ్మెల్యేలు, ప్రముఖులు, గ్రామానికి వచ్చి లక్ష్మీభారతి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పులివర్తి నానిని పరా మర్శించి, కుటుంబ సభ్యులకు వారి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# పదవి ఇచ్చినందుకు కృతజ్ఞతలు

## పార్టీ పురోభివృద్ధికి కష్టపడతాం

## చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని కలిసిన విద్యార్థి విభాగం నేతలు



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** జిల్లా పార్టీకి అనుబంధ మైన విద్యార్థి విభాగం లో పదవి ఇచ్చినందుకు కృతజ్ఞతలు.. పల్లెల్లో పార్టీ పురోభివృద్ధికి కష్టపడి పనిచేస్తాం.. మాపై మీరు పెట్టిన నమ్మకాన్ని నిలబెట్టుకుటాం..'అంటూ ఇటీవల జిల్లా విద్యార్థి విభాగం జిల్లా కార్యదర్శి ఎస్ ప్రదీప్ కుమార్ మరియు జిల్లా కార్యవర్గ సభ్యులు డి పార్థసారథిలు స్పష్టం చేశారు. చంద్రగిరి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని తుమ్మలగుంటలో కలసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ బి ఓబుల్ రెడ్డి మరియు విద్యార్థి సంఘ నేతలు విజయ్ కుమార్, అశోక్ ,శివ ,ముబారక్ ,జగన్ రెడ్డి , చరణ్ రెడ్డి , ఓం ప్రకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
ఆదివారం
20 జూలై 2025



# నానో యూరియా పిచికారిపై రైతులకు అవగాహన



**నేటి సాక్షి పాలేరు, జూలై 19 :** కూసుమంచి మండలం పాలేరు గ్రామంలోనీ యడవల్లి రామిరెడ్డి అనే రైతు వరి వ్యవసాయ క్షేత్రంలో శనివారం డ్రోన్ తో నానో యూరియా పిచికారి గురించి క్షేత్ర ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కూసుమంచి మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంప్రదాయ యూరియా తో పోలిస్తే నానో యూరియా వినియోగించడం వల్ల అనేక లాభాలు ఉన్నాయని తెలియ జేశారు. సాధారణ యూరియాలో నత్రజని వినియోగ సామర్థ్యం 30 నుండి 40% కాగా నానో యూరియా పిచికారి చేయడం వల్ల 80 నుండి 85% వరకు నత్రజని వినియోగ సామర్థ్యం ఉంటుందని, నేరుగా మొక్క ఆకులపై పిచికారి చేయడం వల్ల చేయడం వల్ల తక్కువ మోతాదులో మొక్కకు అవసరమైన నత్రజనిని అందిస్తుందని, పర్యావరణం కాలుష్యం కాకుండా కాపాడుకోవచ్చని సూచించారు. నానో యూరియా, నానో డీఏపీలను కొన్ని రకాల పురుగు మందులతో కూడా కలిపి పిచికారి చేసుకోవచ్చని , ఈ విధంగా చేయడం వల్ల రైతుకి ఖర్చు కూడా ఆదా అవుతుందని , విచక్షణ రహితంగా పురుగు మందులు ఎరువులు వాడకుండా తగినంత మోతాదు లో వినియోగించాలని, పర్యావరణ పరిరక్షణకు, నేల ఆరోగ్యాన్ని కాపాడేందుకు సహకరించాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాలేరు ఏఈవో సౌమ్య, రైతులు పాల్గొన్నారు.

# గజరాజుల దాడులతో రైతులకు తీవ్ర నష్టం!

- కందకాలు తవ్వి, సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటు చేయండి
- సీఎం చంద్రబాబు గారికి దేవర మనోహర్ వినతి



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** చంద్రగిరి నియోజకవర్గం, అటవీ సమీప ప్రాంతాల గ్రామాలపై గజరాజుల బెడద పెరిగిపోతోంది. ఎర్రవరిపాలెం, చిన్నగొట్టిగల్లు, పాకాల, చంద్రగిరి మండలాల్లో అడవి ఏనుగులు తరచూ రావడం వల్ల ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. రైతుల పంటలు నాశనం కావడం, ఇంటి వద్దకే ఏనుగులు రావడం గ్రామస్తులను ఆందోళనకు గురి చేస్తోంది. ఈ నేపథ్యంలో బాధిత గ్రామస్తుల తరపున శనివారం చంద్రగిరి నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జ్ దేవర మనోహర్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కలిసి వినతిపత్రం అందజేశారు. “సమీప అడవుల నుంచి ఏనుగులు తరచూ గ్రామాల్లోకి వస్తున్నాయి. పంటలు ధ్వంసమ వుతున్నాయి. రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ప్రాణాలకు ప్రమాదం తలెత్తుతోంది. శాశ్వత పరిష్కారంగా సౌర కంచెలను ఏర్పాటు చేయాలని విన్నవించాను. గ్రామాల వద్ద సరిహద్దుల్లో సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటు చేయడం, కందకాలు తవ్వడం ద్వారా గజరాజుల ప్రవేశాన్ని అడ్డుకోవచ్చని దేవర మనోహర్ అభిప్రాయపడ్డారు. ఏనుగుల కదలికలపై పహారా, హెచ్చరికల బోర్డులు, అలారంలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఇప్పటికే కొంతమంది రైతులు వరుసగా రెండు సీజన్లు పంట నష్టాలను మూటగట్టుకోవాల్సి వచ్చిందని తెలిపారు. సానుకూలంగా స్పందించిన సిఎం సమస్య పరిష్కారానికి కృషి చేస్తారని హామీ ఇచ్చారు.

# ప్రజా సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం

- గత పాలకులు మోత్కరావుపేట చందుర్తి రోడ్డు నిర్మాణానికి అనుమతులు కూడా తేలేకపోయారు...
- చందుర్తి మండల కేంద్రంలో నూతన రేషన్ కార్డులను పంపిణీ చేసిన ప్రభుత్వ విప్




**నేటిసాక్షి ప్రతినిధి చందుర్తి (సతీష్):** ప్రజా సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం అని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. శనివారం చందుర్తి మండల కేంద్రంలోని పెరిక కళ్యాణ మండపంలో నూతన రేషన్ కార్డులు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ పేద ప్రజలకు రేషన్ కార్డు ఒక గుర్తింపు కార్డు గా మారిందన్నారు... చందుర్తి మండలంలో 254 నూతన రేషన్ కార్డులు జారీ చేస్తున్నామని, 1995 మంది పేర్లను నూతనంగా నమోదు చేయటం జరిగిందని వీటి ద్వారా దాదాపు 2249 మంది పేదలకు అదనంగా రేషన్ అందుతుందని అన్నారు..రాష్ట్ర వ్యాప్తంగా 5 లక్షల 61 వేల నూతన రేషన్ కార్డులు మంజూరు,27 లక్షల 83 వేల అదునపు ఇంటి సభ్యులను రేషన్ కార్డుల్లో నమోదు చేసినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరమ్మ రాజ్యంలో పేద ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తున్నారని అన్నారు. దేశంలోనీ పేద ప్రజలకు ఉపయోగపడే ప్రతి ఒక్క పథకాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రారంభం చేసిందని అన్నారు.గత పది సంవత్సరాలలో డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తామని హామీ ఇచ్చి పేద ప్రజలను నిలువునా కెసిఆర్ మోసం చేశాడని దుయ్యబట్టారు.త్వరలోనే చందుర్తి మోత్కూరురావు పేట రోడ్డు పనులు ప్రారంభం. త్వరలోనే మేడిపల్లి చందుర్తి మండలాల ప్రజల కోరిక చందుర్తి మోత్కూరురావు పేట రోడ్డు పనులు ప్రారంభం కానున్నాయి పేర్కొన్నారు.గత పది సంవత్సరాలలో కనీసం రోడ్డు నిర్మాణానికి అనుమతులు కూడా తీసుకరలేకపోయారని అన్నారు.. కానీ తను గెలిచిన 11 నెలలోపే అటవీ అనుమతులు తీసుకురావడం జరిగిందని త్వరలోనే పనులు ప్రారంభం చేయడం జరుగుతుంది తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధికారులు, నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# హై స్కూల్ విద్యార్థుల పొలం బాట



**నేటిసాక్షి, రాయికల్ :** రాయికల్ పట్టణం లోని విజ్డం హై స్కూల్ విద్యార్థులు మూడవ శనివారం నో బ్యాగ్ డే స్పెషల్ ప్రోగ్రాం లో భాగంగా వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించారు. రైతులతో కలిసి వరి నాటు వేసే విధానాన్ని అడిగి తెలుసుకొని, రైతులతో పాటు నాటు వేశారు, పాఠశాల కరస్పాండెంట్ ఎద్దండి ముత్యంపు రాజు రెడ్డి పిల్లలతో పాటు పొలంలో దిగి నాటు వేసి, చిన్ననాటి జ్ఞాపకాలను, రైతుల యొక్క కష్టాన్ని, రైతు విలువను విద్యార్థులకు తెలియజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు పది వేళ్ళు మట్టిలోకి వెళ్తేనే, మనకు అయిదు వేళ్ళు నోటిలోకి వెళ్తాయని,వరి పంట చేతికి రావాలంటే 120 రోజుల శ్రమ, కష్టం ఉంటుందని, వాటిని గుర్తుంచుకుని ఆహారాన్ని వృధా చేయకుండా, తల్లిదండ్రుల కష్టాన్ని మర్చిపోకుండా బాగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించి, పాఠశాలకు, తల్లిదండ్రులకు తద్వారా దేశానికి గొప్ప పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమం లో పాఠశాల డైరెక్టర్ నివేదిత రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కల్యాణ్‌స్కూల్‌లో బోనాల పండుగ



**నేటి సాక్షి, పటాన్‌చెరు:** సాయి కాలనీలోని కల్యాణ్‌పాఠశాలలో శనివారం బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ థాకూరు కిన్నెర మాట్లాడుతూ బోనాల పండుగ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమైన పండుగని, తెలంగాణ అంటేనే సంస్కృతి సంప్రదాయాల కు నిలయం అని అన్నారు. విద్యార్థులకు చదువుతో పాటు మన సంప్రదాయాలు, సంస్కృతి తెలియాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. విద్యార్థులు తయారు చేసిన బోనాలను ఊరేగింపుగా విద్యార్థులతో వెళ్లి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సాయి కుమారి, సుప్రియ, తులసి, ఇంద్ర, జరీనా, లిఖిత, భాగ్యలక్ష్మి, స్వాతి, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో నో బ్యాగ్ డే



**నేటి సాక్షి, దేవరకద్ర జులై 19:** మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండలంపెద్ద రాజమూర్ ఎంపి యుపిఎస్ పాఠశాలలో శనివారం నో బ్యాగ్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల దగ్గరలోని మైదాన ప్రాంతంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు వెళ్లి పలు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. పాటలు, ఆటలు, కథలతో విద్యార్థు లందరూ ఉత్సాహంగా, ఆనందంగా నో బ్యాగ్ డే ను జరుపుకున్నారు. ప్రభుత్వ ఆదేశానుసారం ఈ నో బ్యాగ్ డే ను ఘనంగా జరుపుకోవడం జరిగింది. అదే విధంగా బాలసభ కార్యక్రమం కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డి.కవిత మరియు ఉపాధ్యాయులు కె.శంకర్, కె వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# హిమాని మోడల్ స్కూల్ గోరింటాకు సంబరాలు



**నేటి సాక్షి, రాయికల్ :** జగిత్యాల పట్టణంలోని హిమాని మోడల్ స్కూల్ లో శనివారం గోరింటాకు సంబరాలు జరుపుకున్నారు. ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని మెహేంది పండగను ఎంతో అంగారంగా వైభవంగావిద్యార్థులు, టీచర్లు కలిసి జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సంఘనపట్ల సునీత, ఉపాధ్యాయులు కళ్యాణి, వనజ, మానస, సంధ్యారాణి, అంజుమ్, గంగ లక్ష్మి , నాగరాజు, చంద్రశేఖర్, ప్రవీణ్ ,విద్యార్థులు పాల్గొన్నారు.

# భీమా చెక్కు పంపిణి



**నేటిసాక్షి, రాయికల్ :** రాయికల్ మండలంలోని బోర్నపల్లి గ్రామానికి చెందిన రాసర్ల రాజవ్వ అనే మహిళ ఇటీవల అనారోగ్యం తో మృతి చెందారు. ఆమెఎస్బిఐ లైఫ్ ఇన్సూరెన్సులో సరల్ స్వధన్ ప్లస్ పాలసీని రూ.5 వేయిల ప్రీమియంతో తీసుకున్నారు. కేవలం రెండు ప్రీమియంలు చెల్లించిన రాజవ్వ మృతిచెందగా ఆమె కుమారుడు రాసర్ల తిరుపతి కి రూ.1లక్ష భీమా చెక్కును శనివారం అందజేసారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ పల్లికొండ రాజేందర్ , డివిజనల్ మేనేజర్ మూల అనిల్, అడ్వైసర్స్ కోడిపెల్లి స్వప్న-, రవి, శ్రీనివాస్ రావు, నరేష్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఆర్ డిజి స్కూల్‌లో బోనాల సందడి



**నేటి సాక్షి, కరీంనగర్:** ఆషాఢ బోనాలను పురస్కరించుకొని, కరీంనగర్‌లోని అశోక్ నగర్ ఎస్ఆర్ డిజి స్కూల్‌లో శనివారం బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు బోనం వండి, అమ్మవారికి సమర్పించారు. ఈ సందర్భంగా ఎస్ఆర్ స్కూల్స్ జోనల్ ఇన్ చార్జి శశిధర్ మాట్లాడుతూ సంస్కృతి, సంప్రదాయాన్ని కాపాడుకుంటూ తెలంగాణ వైభవాన్ని, బోనాల విశిష్టత రాబోయే తరాలకు అందించాలని పిలుపునిచ్చారు. ప్రిన్సిపాల్ మానస మాట్లాడుతూ ఆషాఢమాసం అమ్మవారుకు ఎంతో ఇష్టమని, తెలంగాణా విశిష్టతను తెలిపేది ఈ బోనాల పండుగ అని అన్నారు. అమ్మవారు, పోతరాజు వేషధారణలో విద్యార్థులు ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి లావణ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# గ్రామ గ్రామాన బీసీ ల పోరుబాట

జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు మ్యాకల పర్శరాములు

## మేమెంతో మాకంత కరపత్రం ఆవిష్కరణ



**నేటిసాక్షి ప్రతినిధి చందుర్తి (సతీష్) :** చందుర్తి మండల కేంద్రంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు మ్యాకల పర్శరాములు ఆధ్వర్యంలో జనాభాలో 60 శాతం ఉన్న బీసీలకు విద్యా ఉద్యోగ రాజకీయ రంగాల్లో మేము ఎంతో మాకు అంత అనే నినాదంతో కరపత్రం పంచుతూ గ్రామ గ్రామాన బి సి లను చైతన్యం చేస్తూ వారికి బీసీ హక్కుల పోరాటం లో భాగంగా శనివారం చందుర్తి గ్రామ బీసీ నాయకులను కలిసి వివరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మేకల పర్శరామ్ మాట్లాడుతూ స్థానిక సంస్థ ఎన్నికల్లో రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కొరకు ఆడినెన్సును గవర్నర్ తొందరగా ఆమోదించాలని కోరారు. పార్టీలకు అతీతంగా బీసీ వర్గం ఏకతాటిపైకి వచ్చి బీసీల హక్కుల సాధన కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో చందుర్తి మండల కేంద్రంలో బీసీ కుల సంఘం నాయకులు మరియు బీసీ అభిమానులు పాల్గొన్నారు.

# రామాజీపేట పాఠశాలలో ఘనంగా గోరింటాకు సంబరాలు



**నేటిసాక్షి, రాయికల్ :** రాయికల్ మండలం రామాజీపేట ఉన్నత పాఠశాలలో శనివారం తెలంగాణ సాంప్రదాయక ఆయుర్వేద గోరింటాకు సంబరాలు ఉపాధ్యాయినీలు, విద్యార్థినిలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గజ్జేల నరేందర్ మాట్లాడుతూ ఆరోగ్యానికి గోరింటాకు ఔషధంగా ఉపయోగ పడుతుందని, ఆరోగ్య సమస్యలు నివారించబడుతాయన్నారు .ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు లక్ష్మీకాంతం, రమేష్, విజయ్ కుమార్, కిరణ్, రమ, జ్యోతి, స్నేహలత, సుమలత, పద్మ, జమున, వాణిశ్రీ, వ్యాయామ ఉపాధ్యాయుడు ప్రతాప్ రెడ్డి, సిబ్బంది. శేఖర్, నర్సు తదితరులు పాల్గొన్నారు

# వాగ్దేవి విద్యాలయంలో ఘనంగా బోనాల పండుగ వేడుకలు

## భక్తిశ్రద్ధలతో బోనమెత్తిన విద్యార్థినిలు



**నేటిసాక్షి, రాయికల్ :** మండలం అల్లిపూర్ గ్రామంలోని వాగ్దేవి విద్యాలయంలో ఘనంగా బోనాల పండుగ నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు బోనాలు తీసుకొని పోచమ్మ దేవాలయం కు వెళ్లి మొక్కలు చెల్లిచుకున్నారు. పిల్లలు పోతురాజు ల పెద్దపులి, వేశాధారణ చేసుకొని నృత్యాలు చేస్తూ విద్యార్థులు డాన్స్ లు చేస్తూ గ్రామ ప్రజల ను ఆకట్టుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ మాట్లాడుతూ..తెలంగాణలో బోనాల పండుగ ఒక విశిష్టతను విద్యార్థులకు వివరించడం జరిగింది. అలాగే ఈ పండుగను ఆషాడ మాసంలో ప్రారంభించి శ్రావణమాసం చివరిదాకా జరుపుకోవడం జరుగుతుంది. వర్షాలు బాగా కురవాలని పాడి పంటలు బాగా అభివృద్ధి చెందాలని ప్రజలంతా ఎలాంటి అనారోగ్యాల బారిన పడకుండా ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన పోతురాజు విన్యాసాలు గ్రామ ప్రజలను అలరించాయి. ఈ కార్యక్రమంలో టీచర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# నారా చంద్రబాబు గారి కష్టంలో భాగమవుతాం..

## తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** రాష్ట్ర అభివృద్ధి కోసం, ప్రజా సంక్షేమ కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు పగలనక రేయనక కష్టపడుతున్నారని ఆయన కష్టంలో తాము భాగస్వామ్యం అవుతున్నామని తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ చైర్మన్, టిటిడి బోర్డు సభ్యులు డాలర్స్ దివాకర్ రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు తిరుపతి పర్యటనలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ముఖ్యమంత్రి వెంట తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తుడా చైర్మన్ మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి కోసం, ప్రజా సంక్షేమం కోసం ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు రోజుకి దాదాపు 19 గంటల పాటు శ్రమిస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి గారి ఆలోచన,తపన నిరంతరం ప్రజల చుట్టూనే తిరుగుతూ ఉందని పేర్కొన్నారు.. చంద్రబాబు నాయుడు గారి లాంటి ముఖ్యమంత్రి దొరకడం ఆంధ్ర రాష్ట్ర ప్రజల అదృష్టం అన్నారు. ముందుచూపు దార్శిని కథ కలిగిన చంద్రబాబునాయుడు గారి లాంటి ముఖ్యమంత్రితో తాను కలిసి పనిచేయడం తనకు ఎంతో అదృష్టం అన్నారు.

# అక్రమాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదు

- ఎరువుల కొరత లేకుండా చర్యలు
- పలు ఎరువుల దుకాణం తనిఖీ చేసిన డీఏవో చత్రు నాయక్



**నేటి సాక్షి,వేమనపల్లి :** ఎరువుల కొరత లేకుండా చర్యలు తీసుకుంటుమ్మని జిల్లా వ్యవసాయ అధికారి చత్రు నాయక్ తెలిపారు. శనివారం మండలంలో నీ పలు ఎరువుల దుకాణాలను ఆకస్మిక తనిఖీలు చేశారు. మండలంలోని నీల్వాయి, ముల్కలపేట, గొర్లపల్లి, వేమనపల్లి, సుంపుటం గ్రామాలలోని ఎరువుల దుకాణాలను సందర్శించారు. మొదటగా నీల్వాయి గ్రామం లో గల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో ని యూరియా అమ్మకాల తీరుని పరిశీలించారు. బిల్ బుక్స్,స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు. ఎరువుల అమ్మకాలను రోజువారీగా వివరాలను అందించాలని సూచించారు. ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.రైతులకు కచ్చితంగా ఎరువులు,విత్తనాలకు అమ్మకాలకు సంబంధించి రశీదులు ఇవ్వాలని సూచించారు.దుకాణాల్లో ధరల పట్టికను కచ్చితంగా ఉంచాలని, లేనిచో లైసెన్స్‌లు రద్దు చేస్తామని తెలిపారు.ఆ తరవాత రైతులతో మాట్లాడు తూ ఎవరు కూడ యూరియా గురించి ఆందోళన చెందవద్దని రైతులకు సరిపడ యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని తెలియ జేశారు. తదనంతరం పీఎం కిసాన్ నగదు రావాలంటే కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫార్మర్ రిజిస్ట్రీలో భూమి ఉన్న ప్రతి ఒక్క రైతు కూడా తప్పక తమ పేరు నమోదు చేసుకోవాలని తెలియజేసారు.వీరితో మండల వ్యవసాయ అధికారి వీరన్న, వ్యవసాయ విస్తరణ అధికారులు రోక్సర్ సుల్తానా,హెప్సిబా, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మెన్ కుబిడే వెంకటేశం రైతులు పాల్గొన్నారు.

# భక్తి పారవశ్యంతో పులకించిన కోటకద్ర

- వైభవంగా సద్గురు చంద్రమౌళీశ్వర పురుషోత్తమానంద సరస్వతి స్వామి వారి రథోత్సవం



**నేటి సాక్షి, దేవరకద్ర జులై 19 :** మహబూబ్ నగర్ రూరల్ మండలంలోని కోటకద్రలో కొలువుదీరిన శ్రీ సద్గురు చంద్రమౌళీశ్వర పురుషోత్తమానంద సరస్వతి స్వామి వారి రథోత్సవాన్ని శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామివారి 115వ సప్తహ ఆరాధన మహోత్సవాలలో భాగంగా ఈ పవిత్ర పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఏడాది కోటకద్రలో స్వామివారి సప్తహ మహోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగానే ఈనెల 12న స్వామివారి సప్తాహ మహోత్సవాలు ప్రారంభమయ్యాయి. అందులో భాగంగానే ఉత్సవాలలోని ప్రధాన ఘట్టాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానం ఆవరణలో శోభాయ మానంగా అలంకరించిన రథంపై స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని ఉంచి ఈ రథోత్సవ పవిత్ర పూజా కార్యక్రమాన్ని అశేష భక్త జనావళి తిలకిస్తుండగా నిర్వహించారు. స్వామివారి రథోత్సవాన్ని లాగడానికి భక్తులు పోటీపడ్డారు. అలాగే స్వామివారికి అర్చన, స్వామి వారి సర్వ దర్శనం పూజ కార్యక్రమాలను కూడా నిర్వహించారు. అలాగే గ్రామ పురవీధుల గుండా స్వామి వారి పల్లకి ఊరేగింపు, పవళింపు సేవా కార్యక్రమాలను కూడా నిర్వహించారు. ఈ సందర్భంగా భజనపరులకు సన్మాన కార్యక్రమం, తీర్థ ప్రసాద వితరణ, ప్రదోష పూజ, శేష హారతి, గురుదేవుల చిత్రపటం పాదుకలను మందిరము నుండి ధర్మకర్త ఇంటికి తీసుకెళ్లి ఉత్సవాలను ముగించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులతో పాటు పరిసర గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఉత్సవాలను పురస్కరించుకొని దేవస్థానం వద్ద వివిధ రకాల తిను బండారాలు, ఆట వస్తువుల తదితర దుకాణాలు వెలిశాయి. ఉత్సవాల సందర్భంగా స్వామివారి దేవస్థానాన్ని రంగురంగు విద్యుత్ బల్బులతో శోభాయ మానంగా అలంకరించారు.

# బీసీ హక్కుల సాధన సమితి నూతన గ్రామ కమిటీ ఎన్నిక



**నేటి సాక్షి నల్లబెల్లి జులై 19:నల్లబెల్లి :** మండల కేంద్రంలోని లెంకాల పల్లి గ్రామంలో బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో నూతనంగా 11 బీసీ సంఘాల పెద్దమనుషులను బిసి సమన్వయ సంఘాలను సమావేశపరిచి వర్కింగ్ ప్రెసిడెంట్ కస్తూరి రవి అధ్యక్షతన బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది కుమారస్వామి ఆధ్వర్యంలో నూతన కమిటీ వేయడం జరిగినది ప్రభుత్వం బీసీలను చిన్న చూపు చూడడం బీసీల సంఖ్య అధిక స్థాయిలో ఉన్న ప్రభుత్వం రిజర్వేషన్ పెంచక తక్కువ స్థాయిలో రిజర్వేషన్ బీసీలకు కేటాయించడం స బాబు కాదని చింతకింది కుమారస్వామి వ్యాఖ్యానించారు మనం బీసీల రిజర్వేషన్ కోసం మన హక్కుల కోసం సాధించాలని కోరారు ఇప్పటికైనా ప్రభుత్వం బీసీల రిజర్వేషన్ పెంచాలని కుమార్ స్వామి డిమాండ్ చేశారు 11 కుల సంఘాలను పెద్దమనుషులను సమావేశపరిచి నూతన కమిటీ ఏర్పాటు చేసి గ్రామకమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది బీసీ హక్కుల సాధన సమితి లెంకాలపల్లి వర్కింగ్ ప్రెసిడెంట్: కస్తూరి రవీందర్. అధ్యక్షులు: మోట పోతుల నరేష్ గౌడ్, ఉపాధ్యక్షులు: కొత్తపెల్లి అశోక్,నుటెంకి మొగిలి,పబ్బు రవీందర్,ఎద్దు రాజయ్య, కార్యదర్శి: మహమ్మద్ గౌస్ పాషా, సహాయ కార్యదర్శిలు: పొనుగోటి కిష్టచారి, గుండె గోపాల్, కందికొండ కృష్ణ,లింగాల రాజు,గాదం కొమురయ్య ప్రధాన కార్యదర్శి: పప్పు రేణు కుమార్ కోశాధికారి: కొనుకటి రాజకుమార్ గౌరవ అధ్యక్షులు గాదం సమ్మయ్య. లను సభ్యుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో కేసరి రవి, ఉపాస రాజయ్య,చొప్పరి కుమార్, పొనుగోటి పెద్ద కృష్ణ చారి, నాన బోయిన వీరయ్య (కామ్రేడ్), మూసుకు నరేష్. ఎద్దు శ్రీనివాస్ ,పొనుగోటి సాంబయ్య, మామిండ్ల ఓదెలు, గడ్డల మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
ఆదివారం
20 జూలై 2025


# సద్గురువు అనుగ్రహం అందరిపై ఉండాలి

## ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**నేటి సాక్షి, దేవరకద్ర జులై 19 :** శ్రీ సద్గురు చంద్రమౌళీశ్వర పురుషోత్తమానంద సరస్వతి స్వామి వారి అనుగ్రహం అందరిపైనా ఉండాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆకాంక్షించారు.శ్రీ సద్గురు చంద్రమౌళీశ్వర పురుషోత్తమానంద సరస్వతి స్వామి వారి 115వ ఆరాధన మహోత్సవాలు మహబూబ్ నగర్ మండలం లోని కోటకదిర గ్రామంలో శనివారం వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సద్గురువు చూపిన మార్గంలో పయనిద్దామని ఆయన సూచించారు. అంతకుముందు 20 లక్షల రూపాయల ముడా నిధులతో నిర్మించనున్న శ్రీ చంద్రమౌళీశ్వర స్వామి వారి ఆలయంలో షెడ్ నిర్మాణపు పనులకు శంకుస్థాపన చేశారు. గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేకు గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికి దేవస్థానం వద్ద ఆలయ మర్యాదలతో ఎమ్మెల్యేను సత్కరించారు. పూజా కార్యక్రమాల అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలను ఎమ్మెల్యేకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి,డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎన్ పి వెంకటేష్, మారేపల్లి సురేందర్ రెడ్డి, నాయకులు సిజె బెనహర్, సుధాకర్ రెడ్డి, కె. రామచంద్రయ్య, మల్లు అనిల్ రెడ్డి, అనిల్ కుమార్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, గోవింద్ యాదవ్, మహేందర్ గౌడ్, కె. సాయిలు, కురుమూర్తి, వెంకటేష్, కైసర్, మనెమ్మ మైబు, లాలు పోతన్ పల్లి మోహన్ రెడ్డి , వెంకట్ రాములు , శాంతయ్య తదితరులు పాల్గొన్నారు.

# గీతా కార్మికులకు కాటమయ్య రక్షణ కిట్లు పంపిణీ

## తిమ్మాపూర్ ఎక్సైజ్ శాఖ ఎస్సై భారతి



**నేటిసాక్షి,గన్నేరువరం,(బుర్ర అంజయ్య గౌడ్) :** గన్నేరువరం మండల కేంద్రంలో ఎల్లమ్మ దేవాలయం వద్ద శనివారం తిమ్మాపూర్ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో గీత కార్మికులకు కాటమయ్య రక్షణ కిట్లు ను అందజేశారు. ముందుగా గన్నేరువరం మండలంలోని పలు గ్రామాల గీత కార్మికులకు ట్రైనర్స్ పొన్నం వెంకటేష్ గౌడ్, వెంగలి తిరుపతి గౌడ్, గుర్రం శ్రీనివాస్ గౌడ్,బత్తిని శ్రీనివాస్ గౌడ్ ద్వారా ట్రైనింగ్ ఇచ్చారు. అనంతరం ట్రైనింగ్ పూర్తి చేసుకున్న 55 మంది గీత కార్మికులకు కాటమయ్య రక్షణ కిట్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎక్సైజ్ ఎస్సై భారతి మాట్లాడుతూ గీతా కార్మికులకు ప్రమాదాలు నివారించడానికి ఉపయోగపడుతాయని తెలిపారు. అనంతరం గీత కార్మికులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి పొన్నం ప్రభాకర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గన్నేరువరం గౌడ సంఘం మండల అధ్యక్షులు బుర్ర తిరుపతి గౌడ్, మండల కోశాధికారి బుర్ర రాజ్ కోటి గౌడ్,నాగుల కనకయ్య గౌడ్, బుర్ర మల్లేశం గౌడ్, బుర్ర మల్లయ్య గౌడ్,బుర్ర లక్ష్మీరాజాం గౌడ్, బుర్ర అంజయ్య గౌడ్, బుర్ర రమణ గౌడ్,బుర్ర కోటేష్ గౌడ్, కాందాల రాజు, బండారి రవీందర్, బుర్ర రాము, బుర్ర రాములు, బుర్ర శ్రీనివాస్, చెక్కిళ్ల చంద్రయ్య,కాందాల నవీన్ గౌడ్, ఎక్సైజ్ కానిస్టేబుల్ జి.నరేష్, ఏ.కొండల్ రెడ్డి,ధనలక్ష్మి వివిధ గ్రామాల గీత కార్మికులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ అందరి బాధ్యత



## విద్యార్థులకు భగవద్గీతల ప్రదానం

**నేటిసాక్షి, రాయికల్:** భగవద్గీత విశ్వంలోనే అత్యంత అద్భుతమైన మనోవైజ్ఞానిక సైకలాజికల్ గ్రంథం అని, సర్వోన్నతమైన మానవ జీవన విధానమని వక్తలు అభిప్రాయం వ్యక్తం చేసారు. రాయికల్ మండలం ఇటిక్యాల ప్రభుత్వ పాఠశాల పరిరక్షణ, బలోపేతం కై ప్రధానో పాధ్యాయులు సీమలదారి సదాశివ్ అధ్యక్షతన గ్రామస్తుల సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సమావేశంలో వక్తలు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని, గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించుకోవడం గ్రామస్థుల అందరి బాధ్యత అన్నారు. అనంతరం మాజీ సర్పంచ్ మరిపెల్లి నారాయణ గౌడ్ విద్యార్థులందరికి భగవద్గీత ప్రదానం చేశారు. భగవద్గీతను ఒక మత గ్రంథంగా చూడ కూడదని, అది ప్రపంచంలోనే మహోన్నతమైన మానవ జీవన విలువలు నేర్పే పవిత్ర గ్రంథమని అన్నారు. భగవద్గీత ను ప్రతీ వ్యక్తి అన్వయించుకోవడం ద్వారా ఉత్తమ వ్యక్తిత్వం కలిగిన వ్యక్తులుగా తయారవుతారని అన్నారు. ప్రపంచంలో చాలా దేశాలు భగవద్గీతను ఆచరిస్తున్నాయని ప్రభుత్వాలు కూడా పాఠశాలల్లో భగవద్గీత ను అమలు చేసే ఆలోచన చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు కాటిపెల్లి గంగారెడ్డి, మరిపెల్లి నారాయణ గౌడ్, సామల్ల లావణ్య వేణు, కొమ్ముల రాధ ఆదిరెడ్డి, చంద్రశేఖర్, రుక్కు భాయ్, పి.ఎం.పి డాక్టర్ లు మండలోజు శ్రీనివాస్, రఘునాథ్, కానపర్తి శ్రీనివాస్, ఆర్.యు.పి.పి రాష్ట్ర సహాధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్, ఎద్దండి రమేష్, జియావుద్దీన్, హన్మంతరావు, ముజాహిద్, శ్రీలత, నీరజ, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# గొల్లపల్లి చాణక్య పాఠశాల లో ఘనంగా తెలంగాణ బోనాలు

**నేటి సాక్షి, జగిత్యాల ప్రతినిధి:( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** తెలంగాణ సంస్కృతిలో భాగమై, తెలంగాణ పండగలలో ఒకటైన బోనాల పండుగను పురస్కరించుకొని, స్థానిక గొల్లపల్లి చాణక్య పాఠశాల నందు కరస్పాండెట్ మనోహర్ రెడ్డి ప్రిన్సిపల్ నారాయణ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా తెలంగాణ బోనాల పండుగ జరిగింది. ఇందులో భాగంగా పాఠశాలను రంగులతో ముస్తాబు చేశారు.పాఠశాల ఆవరణలో విద్యార్థినీలు భక్తిశ్రద్ధలతో బోనాలను వండి ఊరేగింపుగా నైవేద్యాలను మొక్కులను సమర్పించారు. కోలాటాలు పోతరాజు వేషాలు, పులి వేషాలు వారి అద్భుతమైన విన్యాసాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా చాణక్య పాఠశాల ప్రిన్సిపల్ నారాయణ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర బోనాల పండుగను తమ పాఠశాలలో జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని, దీని ద్వారా విద్యార్థులకు తెలంగాణ కళలు, సంస్కృతి సామాజిక సంబంధాలు, నాయకత్వ లక్షణాలు, బృంద చర్చలు, మొదలగు అంశాలపైన ప్రత్యక్ష అనుభవం కలుగుతుందని, ఇవి విద్యార్థి మూర్తిమత్వం అభివృద్ధి చెందడానికి ఎంతగానో దోహదపడుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కరస్పాండెట్ మనోహర్ రెడ్డి ప్రిన్సిపాల్ నారాయణ ఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.



# తెలంగాణ రాష్ట్రానికి ప్రతీక బోనాలు

## శ్రీ వాగ్దేవి పాఠశాలలో ఘనంగా...బోనాల వేడుకలు



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** పట్టణంలోని సీతారాంపురంలో గల "శ్రీ వాగ్దేవి పాఠశాలలో ఆశాడ బోనాల వేడుకలను పాఠశాల డైరెక్టర్ సోమ గాని శ్రీను-భవ్య ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిసిసి ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలు హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో జరుపుకునే ఒక ముఖ్యమైన పండుగ బోనాలు అని, బోనాల పండుగను నిర్వహించడం ద్వారాప్రజలు తమ కుటుంబాలకు ఆరోగ్యం, ఐశ్వర్యం, మరియు శ్రేయస్సు కలగాలని కోరుకుంటారనీ, పిల్లకు మన సంస్కృతి సంప్రదాయాల పట్ల అవగాహన కలిగించేలా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు, తల్లిదండ్రులకు బోనాలు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం చిన్నారులకు డాన్స్ మాస్టర్ వెంకట్ సాంస్కృతిక కార్యక్రమాలు మరియు చిన్నారులు పోతరాజుల వేషాధారణతో అంగరంగ వైభవంగా కోలాహాలతో పాటశాల ఆవరణం కేరింతలతో ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎడవల్లి నాగరాజు, చీదెళ్ల మాణిక్యం టీచర్లు సుష్మ, కిషోర్, వాణి, పద్మ, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# ఐకాసం సభను విజయవంతం చేయాలి

## కరపత్రం విడుదల చేసిన నాయకులు



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** ఈనెల 27వ తేదీ (ఆదివారం) నల్లగొండ లో డా.విశారధన్ మహారాజు ఆధ్వర్యంలో నిర్వహించే బీసీ, ఎస్సీ, ఎస్టీ రైట్స్ రాజ్యాధికారం సాధన ఐకాసం సభను విజయవంతం చేయాలని పట్టణంలోని బిసి భవన్ లో శనివారం ఎస్సీ, ఎస్టీ, బిసి సంఘాల నాయకులు కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని, సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సామాజికవేత్త డాక్టర్ రాజు, బీసీ జేఏసీ కో కన్వీనర్ చేగొండి మురళి యాదవ్, వై హెచ్ పి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వజ్రగిరి అంజయ్య, నీలకంఠ, మరియు నాయకులు ఎల్లయ్య మహారాజ్, రాజశేఖర్, వెంకటేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే మంత్రికి వినతి పత్రం అందించిన మాజీ ఎంపీపీ

- రైల్వే మంత్రికి వినతి పత్రం అందించిన శంకర్‌పల్లి మాజీ ఎంపీపీ ధర్మన్నగారి గోవర్ధన్ రెడ్డి

**నేటి సాక్షి రిపోర్టర్( సుధాకర్ గౌడ్ ) శంకర్పల్లి :** శనివారం శంకరపల్లి రైల్వే స్టేషన్ ను సందర్శించిన రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ కు మాజీ మండల పరిషత్ అధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి పలు సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఫతేపూర్ రైల్వే ఓవర్ బ్రిడ్జి కింద వర్షపు నీరు నిలబడి రాకపోకలకు ఇబ్బంది అవుతుందని, వర్షపు నీరు వెళ్లేందుకు కాలువ నిర్మించేందుకు అనుమతించాలని విజ్ఞప్తి చేశారు. అదే విధంగా రైల్వే పట్టాల ఆవల ఫతేపూర్ గ్రామస్తుల భూములు ఉన్నందున వారు వ్యవసాయం చేసుకునేందుకు పట్టాల మీదుగా వెళ్లాల్సి వస్తోంది. పాత రైల్వే గేటు మూసివేసినందున రైతులు తమ పొలాలకు వెళ్లేందుకు ఇబ్బందిగా ఉందని 20 అడుగుల మేర రోడ్డు కోసం అనుమతించాలని విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా పాత మూసి వాగుపై వంతెన కూలిపోయినందున రైల్వే పట్టాల ఆవల స్మశాన వాటిక ఉన్నందున ఎవరైనా మరణిస్తే అక్కడికి వెళ్లాలన్నా వంతెన దాటి వెళ్లాల్సి వస్తుందని ఆ వంతెన ప్రస్తుతం కూలిపోయినందున అత్యవసర పరిస్థితుల్లో స్మశాన వాటికకు వెళ్లేందుకు అనుమతించాలని విజ్ఞప్తి చేశారు. రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ సానుకూలంగా స్పందించి పరిశీలించి నిర్ణయం తీసుకుంటానని చెప్పినట్లు మాజీ ఎంపీపీ గోవర్ధన్ రెడ్డి తెలిపారు.



నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# ప్రజాస్వామ్యానికి విద్యార్థుల ప్రాథమిక అడుగులు

## ప్రగతి పాఠశాలలో మాక్ ఎలక్షన్స్



**నేటి సాక్షి, రాయికల్ :** రాయికల్ పట్టణంలోని ప్రగతి ఉన్నత పాఠశాలలో నో బ్యాగ్ డే సందర్భంగా 8వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు ప్రజాస్వామ్య విధానం పట్ల అవగాహన కల్పించే ఉద్దేశంతో శనివారం మాక్ ఎలక్షన్లు (ప్రత్యక్ష ఎన్నికలు) నిర్వహించారు. విద్యార్థులు అధ్యక్ష, ఉపాధ్యక్ష, స్పోర్ట్స్ కన్వీనర్ పదవుల కోసం పోటీ పడ్డారు. ఈ సందర్భంగా అభ్యర్థులు తమ అభిప్రాయాలు తెలియజేస్తూ ప్రచార కార్యక్రమాలు నిర్వహించారు. పాఠశాల ప్రాంగణం ఎన్నికల హోరాహోరీని తలపించేలా మారింది. ఓటర్లు, ఏజెంట్లు, బ్యాలెట్ బాక్సులు, ఓటింగ్ బూత్‌లు ప్రతీ అంశం వాస్తవ ఎన్నికలలా తీర్చిదిద్దారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాలె శేఖర్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "విద్యార్థులకు చిన్ననాటి నుంచే ప్రజాస్వామ్య విలువలపై అవగాహన కలిగించాలి. నాయకత్వ లక్షణాలు, బాధ్యతాయుతమైన నిర్ణయాలు తీసుకునే శక్తి ఈ తరహా కార్యక్రమాల ద్వారానే పెంపొందుతాయి," అని తెలిపారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్దఎత్తున పాల్గొన్న ఈ కార్యక్రమం విద్యార్థుల్లో ఆసక్తి,చైతన్యాన్ని పెంపొందించింది. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ బాలె నిఖిల్ కుమార్, ఉపాధ్యాయ బృందము, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి సాక్షి కథనానికి స్పందన

### చినుకు పడితే చిత్తడే కథనానికి స్పందన



**నేటి సాక్షి,గన్నేరువరం, (బుర్ర అంజయ్య గౌడ్):** వర్షం కురిస్తే రహదారులు గుంతలు గుంతలుగా ఏర్పడుతు చిన్నపాటి వర్షంనికి కూడా రోడ్లు ధ్వంసం అవుతున్నాయని గన్నేరువరం మండల కేంద్రంలో గత నెల 27న. చినుకు పడితే చిత్తడే కథనానికి స్పందించిన డబల్ రోడ్డుకు చెందిన కాంట్రాక్టర్ మట్టితో గుంతలను పూడ్చివేశారు.మండలం ప్రజల సంతోషం వ్యక్తం చేశారు.

# పోడు రైతులకు యూరియ ఎందుకివ్వరు?

- పదేళ్లు సిఎం కాదు,పది రోజులు భరించడమే కష్టం?
- తునికాకు బకాయిలు వెంటనే చెల్లించాలి?
- ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్.



**నేటి సాక్షి కొమరం.భీమ్ ఆసిఫాబాద్ ప్రతినిధి జులై 19 :** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా చింతలమానెపల్లి. మండలంలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్. పర్యటన డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్.బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు.రైతుల సమస్యలు పరిష్కరించకుండా నేనే ఇంకా పదేళ్లు సిఎం గా ఉంటానని ప్రకటించుకోవడం విడ్డూరంగా ఉందని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ విమర్శించారు.రైతు రాజ్యం మేమే తెచ్చామన్న రేవంత్ రెడ్డి రైతులకు యూరియ ఎందుకివ్వడం లేదని నిలదీశారు. ప్రజాపాలన,రైతు రాజ్యం అంటే రైతులను రోజంతా లైన్లలో నిలబెట్టడమా అని నిలదీశారు. వ్యవసాయశాఖ మంత్రి రైతుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం గత 5 ఏళ్లుగా పోడు వ్యవసాయం చేసుకుంటున్న రైతులకు యూరియ పంపిణీ ఆపేయడం సరికాదన్నారు. విత్తనాలు ఇచ్చి,వారి పంటను కొనుగోలు చేసే ప్రభుత్వం వారికి యూరియ మాత్రం ఎందుకివ్వడం లేదని ప్రశ్నించారు.ఈ రోజు చింతలమానెపల్లి మండలం డబ్బా గ్రామంలో యూరియ పంపిణీ కేంద్రంలో రైతులను కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఎకరానికి 2 యూరియా బస్తాలు ఇవ్వాల్సిన చోట ఒకటే ఇస్తున్నారని,అవి కూడా సకాలంలో ఇవ్వడం లేదని విమర్శించారు. ఇంకో ఐదు రోజుల్లో యూరియ అందకపోతే పంట నాశనమయ్యే ప్రమాదం ఉందన్నారు గతంలో కేసిఆర్ ప్రభుత్వంలో రైతులకు కావలసినంత యూరియ సకాలంలో అందేదని గుర్తుచేశారు. గత ప్రభుత్వ కాలంలో రైతులు ఏనాడు అసౌకర్యానికి గురికాలేదన్నారు. కాంగ్రెస్ పాలనలోనే రైతులు కన్నీరు పెడడు తున్నారన్నారు. స్థానికంగా బిజెపి ఎమ్మెల్యే ఉన్నా,ప్రయోజనం లేదన్నారు ,కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపితో మాట్లాడి ఒక్క యూరియ బస్తా తెప్పించే పరిస్థితి కూడా లేదని,రైతుల బాధల గురించి ఎందుకు మాట్లాడడం లేదన్నారు.కేతిని గ్రామంలో ఇటీవల దిందా వాగులో ప్రమాదవశాత్తు జారిపడి మరణించిన సుమన్ కుటుంబాన్ని పరామర్శించారు.మారుమూల అటవీ ప్రాంతం నుండి డిగ్రీ వరకు చదివి రేపు టీచర్ ఉద్యోగిగా మారే సుమన్ ప్రమాదవశాత్తు మరణించడం బాధాకరమన్నారు. సుమన్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలన్నారు.జిల్లా కలెక్టర్ ఈ ప్రమాదాన్ని గుర్తించి సాయం చేయాలన్నారు.గ్రామంలో చాలా మంది ఆదివాసులు తునికాకు సేకరించి ఫారెస్ట్ అధికారులకు అప్పగిస్తే ఏడాది దాటినా ఇప్పటికీ బకాయిలు చెల్లించలేదని,అందువల్ల ఈ ఏడాది ఎవరూ తనికాకు సేకరణకు వెళ్లలేదన్నారు.ఆదివాసుల ఏకైక ఆదాయ వనరు తునికాకు అని,పేదల పొట్ట కొట్టకుండా వెంటనే బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.స్థానిక బిజెపి ఎమ్మెల్యేకు గిరిజనుల సమస్యల పట్ల కనీస అవగాహన కూడా లేదన్నారు.కేవలం చూసి పోవడం తప్ప, చేసేదేముండదని ఎద్దేవా చేశారు. అనంతరం కేతిని గ్రామంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలను సందర్శించారు. విద్యార్థులతో కాసేపు సరదాగా ఆటలు ఆడి వారిని ఉత్సాహపరిచారు. బాగా చదివి ఉద్యోగాలు చేయాలని, రోజు వార్తా పత్రిక చదవాలన్నారు. మొబైల్, సారా, డ్రగ్స్ వంటివాటికి దూరంగా ఉండాలన్నారు. గిరిజన విద్యార్థులకు ప్రభుత్వం మటన్ ఇవ్వకపోవడంపై మండిపడ్డారు.రాష్ట్రమంతటా మెస్ చార్జీలు పెంచామని ప్రచారాలు చేసుకొని,గిరిజనులకు మాత్రం మటన్ పెట్టడం ఆపేశారన్నారు. విద్యాశాఖ మంత్రికి,గిరిజన సంక్షేమ శాఖ మంత్రికి గిరిజన విద్యార్థులంటే ఎందుకింత కోపం, వారిపై సవితి తల్లి ప్రేమ ఎందుకు చూపిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే విద్యార్థులకు మంచి పౌష్టికాహారం,మటన్ అందించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు రన్నింగ్ ట్రాక్ కావాలని అడగగా,తప్పకుండా సాయం చేస్తానని హామి ఇచ్చారు. కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ లెండుగురె శ్యాంరావు, మండల కన్వీనర్ గోమాసె లహెంచు, నక్క మనోహర్, శ్రీనివాస్, షాకీర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్.ఆర్ ప్రైమ్ స్కూల్లో ఘనంగా బోనాల వేడుకలు



**నేటి సాక్షి కోదాడ ప్రతినిధి:** ఎస్.ఆర్ విద్యాసంస్థల చైర్మన్ వరదా రెడ్డి ఆధ్వర్యంలో బోనాల వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జోనల్ ఇంచార్జ్ స్నేహలత బోనం ఎత్తుకొని అందరికీ మంచి జరగాలని, అష్ట ఐశ్వర్యాలు కలగాలని, ఆయురారోగ్యాలు కలగాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు విద్యార్థులకు సంస్కృతి సంప్రదాయాలను తెలియజేయడం ఎంతో అవసరం అన్నారు. విద్యార్థులకు పండగల యొక్క ప్రాముఖ్యతను తెలియజేయడం మన భాధ్యత గా చెప్పారు. విద్యార్థులు ప్రతి విషయాన్ని తెలుసుకోవడంలో ఆసక్తిని చూపించాలన్నారు. ప్రిన్సిపల్ పుల్లయ్య మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు అన్ని విషయాలలో అవగాహన కలిగి ఉండాలన్నారు. అమ్మవారి ఆశీస్సులు అందరికీ ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు విద్యార్థులు అమ్మవారి వేషధారణ, పోతురాజు వేషధారణ మొదలగు వేషధారణలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన సబ్ కలెక్టర్

### భూముల రిజిస్ట్రేషన్ కొరకు సంబంధిత శాఖ నుండి ఎన్ఓసి తీసుకోవాలి



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** భూముల రిజిస్ట్రేషన్ కొరకు సంబంధిత శాఖ నుండి తప్పక ఎన్ఓసి తీసుకోవాలని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ్ మాలెంపాటి రిజిస్ట్రేషన్ అధికారులను ఆదేశించారు. పట్టణ పరిధిలోని సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాన్ని శనివారం సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలు రికార్డులను తనిఖీ చేసి, మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ భూముల రిజిస్ట్రేషన్ చేయుట కొరకు సంబంధిత శాఖ నుండి ఎన్ఓసి తీసుకోవాలని ఆదేశించారు. రిజిస్ట్రేషన్ కొరకు కార్యాలయానికి వచ్చే ప్రజలకు అసౌకర్యం కలిగించవద్దని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో సబ్ రిజిస్ట్రేషన్ అధికారి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సన్మానం



**నేటి సాక్షి,వేమనపల్లి :** వేమనపల్లి మండల పంచాయతీ అధికారిగా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాస్ రెడ్డి కన్నెపల్లి ఇన్చార్జి ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా వారికి శనివారం ఎంపీడీవో కార్యాలయంలో సిబ్బంది అందరూ కలిసి ఎంపీడీవో కుమార స్వామి సమక్షంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ మధుకర్,పంచాయతీ కార్యదర్శులు,టెక్నికల్ అసిస్టెంట్ లు,కంప్యూటర్ ఆపరేటర్ లు,క్షేత్ర సహాయకులు సిబ్బంది పాల్గొన్నారు.

# కల్తీని అరికట్టలేక కల్లుపై నిషేధమా!

### గౌడ కులహకుల పరిరక్షణ సమితి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రేనట్ల మల్లేష్ గౌడ్

- కమీషన్ల కక్కుర్తితో ప్రకృతి పానీయాన్ని విషం చేస్తున్నారు



**నేటి సాక్షి రిపోర్టర్ మొయినాబాద్ :** కూకట్‌పల్లి కల్తీ కల్లు జరిగిన ఘటనపై విచారణ చేసి కఠినమైన చర్యలు తీసుకోండి, కానీ హైదరాబాద్ మొత్తానికి కల్తీ కల్లు అని నిషేధించడం సరైన పద్ధతి కాదని గౌడ కుల హక్కుల పరిరక్షణ సమితి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రేనట్ల మల్లేష్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా మొయినాబాద్ మండల కేంద్రంలో శనివారం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు సిద్ధాంతి నర్సింలు గౌడ్ మనబాద్ మండల గౌడ సంఘం అధ్యక్షులు బసవపురం ఆంజనేయులు గౌడ్ తో కలిసి రాష్ట్ర అధ్యక్షులు రేనట్ల మల్లేష్ గౌడ్ విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ హైదరాబాద్‌తో పాటు ఔటర్ రింగ్‌రోడ్డు లోపల ఉన్న అన్ని కల్లు గీత సంఘాలు, టీఎఫ్‌టీలను రద్దు చేసి వాటి పరిధిలో కొనసాగుతున్న కల్లు దుకాణాలను ఎత్తేసేందుకు బుధవారం ఆబ్కారీ, పోలీస్ ఉన్నతాధికారులు, మంత్రులు, ప్రభుత్వ పెద్దల సమావేశంలో చర్చించినట్టు సమాచారం అందిందన్నారు. మూడు జిల్లాల పరిధిలో 454 దుకాణాలకు మూత పడితే, చాలా మంది గౌడులు వారి జీవన ఉపాధి కోల్పోవడం జరుగుతుంది. తక్షణమే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి లేదంటే, పెద్ద ఎత్తున మాకు న్యాయం జరిగేదాకా పోరాడుతాం అని హెచ్చరించారు గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం, వైయస్సార్ రాజశేఖర్ రెడ్డి సీఎంగా ఉన్నప్పుడు హైదరాబాదులో కల్లు కాంపౌండ్లను రద్దు చేయడం జరిగింది. ప్రభుత్వం కోల్పోయారు. బిఆర్ఎస్ సర్కార్ తెలంగాణ సీఎం కెసిఆర్ వచ్చిన తర్వాత తిరిగి కల్లు కాంపౌండ్ లో హైదరాబాదులో ఓపెన్ చేయడం జరిగింది. ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి గతంలో చేసినట్టు ఇప్పుడు కల్లు కాంపౌండ్లను రద్దు చేయడానికి ప్రయత్నిస్తున్నారు. ఈ నిర్ణయాన్ని కాంగ్రెస్ సర్కార్ వెనక్కి తీసుకోవాలని వారు కోరారు. గౌడుల కులవృత్తిని అభివృద్ధిపరిచే విధంగా ఆలోచన చేయాలని మొరపెట్టుకున్నారు. కులవృత్తి కల్లు కాంపౌండ్లను రద్దు చేయాలని చూస్తే ఊరుకునే ప్రసక్తి లేదన్నారు. గల్లి నుంచి ఢిల్లీ వరకు పోరాటాన్ని కొనసాగిస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో చిలుకూరి గౌడ సంఘం ప్రెసిడెంట్ సుభాష్ గౌడ్, ఎన్కేపల్లి సత్యనారాయణ గౌడ్, నక్కలపల్లి నరసింహ గౌడ్, కౌకుంట్ల మల్లేష్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, సుధాకర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, బస్వరాజు గౌడ్, మహిపాల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ ర్యాలీని జయప్రదం చేయండి

- నిరుద్యోగ జేఏసీ కి పూర్తి మద్దతు తెలిపిన కోనేరు కోనప్ప



**నేటి సాక్షి కొమరం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి జులై 19 :** కాగజ్ నగర్ నిరుద్యోగ జేఏసీ సభ్యులు ఈ రోజు సిర్పూర్ మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ని వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు, ఈ నెల తేదీ 22-7-2025 మంగళవారం నాడు నిర్వహించే నిరుద్యోగ ర్యాలీకు మద్దతు తెలుపవల్సిందిగా వారిని కోరిన జేఏసీ. సభ్యులు ఈ సందర్భంగా కోనేరు కోనప్ప. వెంటనే స్పందించి కాగజ్ నగర్ లోని నిరుద్యోగులు అందరు ఈ ర్యాలీ లో పాల్గొనాలని కోరారు, అదే సందర్భంగా ఎస్పీఎం యాజమాన్యం కూడా స్పందించి నిరుద్యోగ జేఏసీ. సభ్యులను పిలిచి వారితో చర్చలు జరిపి స్థానిక యువకులకే ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు వెంటనే ఎస్పీఎం యాజమాన్యం నిరుద్యోగ జే.ఏ.సీ తో చర్చలు చేయాలని కోరారు,

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
ఆదివారం
20 జూలై 2025


# నేర రాజకీయాలు చేసేవాళ్లు ప్రజలకు అవసరమా..?

- స్వచ్ఛాంధ్రతోనే స్వర్ణాంధ్ర సాధ్యం
- ప్లాస్టిక్ భూతాన్ని తరిమేద్దాం
- ఇంట్లో చెత్తను ఊడ్చినట్లుగానే నేరస్తులనూ ఊడ్చేయండి
- తిరుపతిలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల):** తిరుపతి, జూలై :- పర్యావరణాన్ని కాపాడుకోవాలంటే ప్లాస్టిక్ భూతాన్ని తరిమేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ ఎక్కువగా ఉపయోగిస్తే ప్రజలు క్యాన్సర్ బారిన పడే ప్రమాదం ఉందని అన్నారు. స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు తిరుపతిలో పర్యటించారు. ముందుగా రేణిగుంట సమీపంలోని తూకివాకంలోని ఇంటిగ్రేటెడ్ వేస్ట్ ప్రాసెసింగ్ కేంద్రాన్ని అధికారులతో కలిసి పరిశీలించారు. ఆతర్వాత తిరుపతి బయలుదేరి వెళ్లి కపిలేశ్వరస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ పారిశుధ్య సిబ్బందితో కలిసి పరిసరాలను శుభ్రం చేశారు. అనంతరం ప్రజావేదిక సభలో పాల్గొని ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.

### స్వచ్ఛాంధ్ర లక్ష్య సాధనలో భాగమవ్వండి

యువత ఉత్సాహం చూస్తుంటే సంతోషంగా ఉంది. యువతే ఈ దేశానికి సంపద. ప్రపంచంలో ఎక్కడ చూసినా నూటికి 30 శాతం మంది మనవారే ఉన్నారు. పిల్లల్ని చూస్తుంటే నా కాలేజీ రోజులు గుర్తొస్తున్నాయి. నేను కూడా తిరుపతిలోనే చదువుకున్నాను. తర్వాత ఎమ్మెల్యే అయ్యాను. అంచెలంచెలుగా ఎదిగి 4వ సారి ముఖ్యమంత్రి అయ్యానంటే ఏడుకొండల స్వామి ఆశీస్సులే కారణం. స్వచ్ఛాంధ్ర లక్ష్య సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యవ్వాలి. మన ఇల్లు, పరిసరాలు శుభ్రం చేసుకోవాలి. పల్లెలు, పట్టణాలు, చెరువులు, ప్రభుత్వ కార్యాలయాలు, పరిశ్రమలు, ఆస్పత్రులు, విద్యాలయాల్లో ప్రతి నెలా మూడో శనివారం ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నాం. పర్యావరణాన్ని మనం కాపాడుకుంటే ఆరోగ్యంగా ఉంటాము. చెట్లు విరివిగా నాటాలి.

### అవార్డులు పారిశుధ్య కార్మికుల కృషితోనే

'జాతీయస్థాయిలో మన రాష్ట్రానికి ఐదు స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డులు రావడం సంతోషాన్ని ఇస్తోంది. స్వచ్ఛ్ సూపర్ లీగ్ 2024-25కు తిరుపతి, గుంటూరు, విజయవాడకు గుర్తింపు దక్కింది. ఇందులో విజయవాడ దేశంలోనే 4వ స్థానంలో నిలవడం ఆనందంగా ఉంది. అలాగే గార్బేజ్ ఫ్రీ సిటీల్లో విజయవాడ 7వ స్థానంలో నిలిచింది. సైమిత్ర సురక్షిత్షెహర్ కేటగిరీలో విశాఖపట్నంకు మొదటి ర్యాంక్ వచ్చింది. ప్రామిసింగ్ స్వచ్ఛ షెహర్‌గా రాజమండ్రికి గుర్తింపు దక్కింది. ఈ అవార్డులు రావడానికి కారణమైన పారిశుధ్య కార్మికులు, మున్సిపల్ ఉద్యోగులు, అధికారులు, ప్రజలు అందరికీ నా అభినందనలు తెలియజేస్తున్నాను. మీరే నిజమైన సమాజ సేవకులు. ప్లాస్టిక్‌ను నిర్మూలించాలనే థీమ్‌తో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర నిర్వహిస్తున్నాం' అని ముఖ్యమంత్రి తెలిపారు.

### ప్లాస్టిక్ భూతానికి ఎవరూ బలికావద్దు

'పర్యావరణానికి ప్లాస్టిక్ అతిపెద్ద భూతంగా తయారైంది. ఈ భూతానికి ఎవరూ బలికాకూడదు. ఉదయం పళ్లు తోముకునే బ్రష్ నుంచి ఆహారం తినే ప్లేట్ వరకు అన్నింటా ప్లాస్టిక్ ఉంది. రోజు వాడి పడేసే బాటిళ్లు, కప్పులు, కవర్లు ప్రమాదకరమైనవి. ఇవి నీటిని, నేలను కలుషితం చేస్తున్నాయి. క్యాన్సర్ రావడానికి ప్లాస్టిక్ కారణం. భూమిలో ప్లాస్టిక్ వ్యర్థాలు ఎక్కువై వర్షం నీరు భూమిలోకి ఇంకదు. మొక్కలు మొలకెత్తవు. నీటి మూలాలు మూసుకుపోతాయి. భూగర్భ జలాలు పడిపోతాయి. ప్లాస్టిక్ వినియోగం పెరిగే కొద్దీ పర్యావరణంపై ప్రతికూల ప్రభావం పడుతుంది. రోజూ తినే ఆహారం, నీటిలో మనకు తెలియకుండానే మైక్రో ప్లాస్టిక్స్ కలిసిపోతోంది' అని సీఎం వివరించారు.

### విషవాయులతో శ్వాస సంబంధిత వ్యాధులు

ప్లాస్టిక్ తయారీ సమయంలోనూ, వాటిని కాల్చినప్పుడు వెలువడే విష వాయువులు శ్వాస సంబంధిత వ్యాధులకు దారితీస్తున్నాయి. క్యాన్సర్ వంటి అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. ప్లాస్టిక్ వ్యర్థాలు నదులు, కాలువలు, చెరువులకు శాపంగా మారాయి. జలచరాల మనుగడకు ముప్పుగా మారుతోంది. 120 మైక్రాన్ కన్నా తక్కువున్న ప్లాస్టిక్ బాగ్స్, వాడి వదిలే కప్పులు, ప్లేట్ల వాడకాన్ని ప్రతి ఒక్కరూ మానేయాలి. ప్లాస్టిక్ బదులుగా గుడ్డ సంచులు, మెటల్ స్ట్రాలు, కంపోస్టబుల్ ప్లేట్లు వాడకాన్ని ప్రోత్సహించాలి' అని సీఎం పిలుపునిచ్చారు.

### స్వచ్ఛాంధ్రతోనే స్వర్ణాంధ్ర

'స్వర్ణాంధ్ర సాధించాలంటే ముందు స్వచ్ఛాంధ్ర సాధించాలి. దీనికోసం సర్క్యులర్ ఎకానమీకి నాంది పలకాలి. సర్క్యులర్ ఎకానమీకి నమూనాగా తూకివాకంలో 300 ఎకరాల్లో ఇండస్ట్రియల్ పార్కు పెట్టాం. వినియోగించిన నీటిని లిక్విడ్ వేస్ట్ మేనేజ్ మెంట్ కింద పరిశుభ్రం చేసి పొలాలకు పంపుతాం. లక్షలు, కోట్లు పెట్టి కొనుగోలు చేసిన కార్లలో వచ్చి చెత్తను రోడ్లపై వేస్తారు. మనం పీల్చే గాలి బయటనుంచే కదా వచ్చేది? దాన్ని కలుషితం చేస్తే పీల్చి అనారోగ్య పాలవుతాం' అని ముఖ్యమంత్రి అన్నారు.

### అక్టోబర్ 2 నాటికి పేరుకు పోయిన చెత్త తొలగింపు

'123 మున్సిపాలిటీల్లో ప్లాస్టిక్ వేరు వేసే కేంద్రాలు ఏర్పాటు చేశాం. ప్రతీ రోజూ 8,899 టన్నుల వ్యర్థాలు వస్తున్నాయి. ఇందులో తడి వ్యర్థాలు 5,496 టన్నులు, పొడి వ్యర్థాలు 3,403 టన్నులుగా ఉంది. వీటి తరలింపు, రీయూజ్ సమర్థంగా జరుగుతోంది. గత ప్రభుత్వం చెత్త మీద పన్ను వేయడంపై పెట్టిన శ్రద్ధ తొలగింపుపై పెట్టలేదు. 86 లక్షల మెట్రిక్ టన్నుల చెత్త వేసి పోయింది. అక్టోబర్ 2 నాటికి 86 లక్షల మెట్రిక్ టన్నుల చెత్త తీయి-ిస్తాం. ఈ ఏడాది డిసెంబర్‌కు 100 శాతం చెత్త క్లియర్ చేస్తాం.

### గ్రీన్ ఎనర్జీపై ప్రత్యేక దృష్టి

'చిన్నప్పుడు కరెంటు లేక లాంతర్ వెలుతురులోనే చదువుకున్నాను. నేడు ఇంటిపైనే సోలార్ కరెంటు ఉత్పత్తి జరుగుతోంది. 20 లక్షల ఇళ్లపై సోలార్ కరెంటు అనుమతించాం. ఇల్లూ, ఆఫీస్, పొలాలు కరెంటు ఉత్పత్తి చేసే కేంద్రాలుగా తయారవుతున్నాయి. ఒకప్పుడు కరెంటు బొగ్గుతో తయారయ్యేది. నేడు విండ్ కరెంటు వచ్చింది. గ్రీన్ ఎనర్జీపై నేను శ్రద్ధ పెట్టాను. గ్లోబల్ వార్మింగ్ వల్ల అనేక సమస్యలు వస్తున్నాయి. దీనికి పరిష్కారం గ్రీన్ ఎనర్జీనే' అని ముఖ్యమంత్రి అన్నారు. ఇంట్లో చెత్తను ఊడ్చినట్లుగానే నేరస్తులనూ ఊడ్చేయండి 'రాజకీయాలు కలుషితమయ్యాయి. నేర చరిత్ర ఉన్నవారు రాజకీయాల్లోకి వచ్చారు. ప్రజల ఆస్తులను కబ్జా చేస్తున్నారు. మీ ఇంట్లో చెత్తను ఊడ్చేసినట్లుగానే రాజకీయాల్లో ఉన్న మలినాన్ని కూడా క్లీన్ చేయాలి. నేర రాజకీయాలు మనకు అవసరమా? వాటిని అడ్డుకోలేమా? ప్రజలు ఆలోచన చేయాలి. 2019 ఎన్నికలకు ముందు నేను మోసపోయాను. సాక్షి అని పత్రిక పెట్టారు. దాంతో చేసేవన్నీ వెధవ పనులే. పేరు మాత్రం సాక్షి. బాబాయ్ గుండెపోటుతో చనిపోయాడని సాక్షిలో వేశారు. సాయంత్రానికి గొడ్డలిపోటు అని డ్రామాలాడారు. చివరకు నారాసుర చరిత్ర అని నా చేతిలో కత్తి పెట్టి పత్రికలో రాశారు. ప్రజలు అయ్యో పాపం అనుకున్నారు. మళ్లీ మళ్లీ మోసం చేస్తే మనం మోసపోవాలా' అని సీఎం ప్రశ్నించారు.

### చిత్తూరులో పులివెందుల రాజకీయం

ఇటీవల బంగారుపాళ్యం రైతుల దగ్గరకు వచ్చి హడావుడి చేశాడు. మన ప్రభుత్వం రైతులను ఆదుకోవాలనే సదుద్దేశంతో టన్ను మామిడికి టన్నుకు రూ.12 వేలు ఇచ్చేలా చేసింది. ప్రభుత్వం తరపున రూ.4 వేలు, కొనుగోలుదారులు రూ.8 వేలు చెల్లించే ఏర్పాట్లు చేశాం. రైతుల పరామర్శకు వచ్చి రోడ్లపై మామిడి పండ్లు పోసి పులివెందుల రాజకీయం చేశాడు. హత్యా రాజకీయాలు నా జీవితంలో లేవు. రాష్ట్రంలో శాంతిభద్రతలు కాపాడాలని, ప్రజలకు భద్రతకు కల్పించాలని భావించాను. హింసా రాజకీయాలు నా దగ్గర కుదరవు. గత ఐదేళ్లలో ప్రజలకు స్వేచ్ఛ లేదు. ఎన్డీఏ వచ్చాక ప్రజలు సంతోషంగా ఉన్నారు' అని అన్నారు.

### ప్రాజెక్టులు పూర్తిచేసి రుణం తీర్చుంటా

'రాయలసీమకు నీళ్లు తెచ్చింది టీడీపీనే. హంద్రీనీవా, నగరి, గాలేరు, తెలుగుగంగ ప్రారంభించింది ఎన్టీఆర్ . తెలుగుగంగ ద్వారా తిరుపతికి నీరు అందించాం. తిరుపతిలో గరుడ వారధి నిర్మించి మేమే. వారధిని అలిపిరి వరకూ తీసుకెళ్తే ఆ దుర్మార్గులు మధ్యలో ఆపే ప్రయత్నం చేశారు. అవిలాల చెరువు సుందరీకరణను అడ్డుకున్నారు. రూ.3,850 కోట్లతో హంద్రీనీవా పనులు చేసి నీళ్లు విడుదల చేశాను. త్వరలో కుప్పం వరకూ నీరు అందిస్తాం. వెంకన్న చెంతకు హంద్రీనీవా నీరు వస్తుంది. మల్లెమడుగు ప్రాజెక్టు, బాలాజీ రిజర్వాయర్ రావాలి. మూలపేట చెరువు, కల్యాణ డ్యామ్‌కు నీళ్లు తీసుకొస్తాం. సోమశిల , స్వర్ణముఖి లింక్ కెనాల్ తీసుకొచ్చి వాటిని బాలాజీ రిజర్వాయర్‌కు కలుపుతాం. వీటిమధ్యలో వేణుగోపాల సాగర్ వస్తుంది. ఈ ప్రాజెక్టులన్నీ పూర్తిచేసి నేను పుట్టిన చిత్తూరుజిల్లా రుణం తీర్చుకుంటా' అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.

### పేద పిల్లలకు కుటుంబ పెద్దగా ఉంటా

పేదపిల్లలకు కుటుంబ పెద్దలా తాను అండగా ఉంటానని, ఇది దేవుడు తనకు ఇచ్చిన అవకాశమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ప్రజావేదిక సభలో పీ4 కార్యక్రమంపై సీఎం మాట్లాడారు. 'రాష్ట్రంలో 15 లక్షల నుంచి 20 లక్షల పేదకుటుంబాలను పైకి తీసుకురావాలన్న సంకల్పంతో ముందుకెళ్తున్నాం. 2029 నాటికికి పేదరికం లేని రాష్ట్రంగా ఏపీ ఆవిష్కృతం కావాలన్నది నా ఆశయం. ఈ పీ4 కార్యక్రమం ప్రపంచానికే ఆదర్శంగా నిలుస్తుంది. ఆ వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో పీ4 కార్యక్రమం సాకారమవుతుంది. ప్రస్తుతం లాంగ్ టర్మ్ కోచింగ్ తీసుకుంటున్నాను. నా చెల్లి అనిత ఇంటర్ పూర్తి చేసింది. నా తమ్ముడు గణేష్ 10వ తరగతి చదవుతున్నారు. మా అమ్మను 2014లో, నాన్నను కరోనా సమయంలో కోల్పోయాం. నాయనమ్మ, తాతయ్య సహకారంతో చదువుకుంటున్నాం. నేను మెడిసిన్, నా చెల్లి, తమ్ముడు సివిల్స్ చదవాలన్నది కోరిక. మాకు దారి చూపిస్తే చదువుకుని మంచిస్థాయికి వెళ్లి మరో మార్గదర్శిగా మారతాం రోటరీక్లబ్ ప్రెసిడెంట్ రాజేంద్ర శెట్టి మాట్లాడుతూ వెంకటేశ్వరస్వామి ఇచ్చిన వరం సీఎం చంద్రబాబు. పీ4 కార్యక్రమాన్ని మంచి విజన్‌తో చంద్రబాబు రూపొందించారు. ఈ పీ4 ద్వారా ఏపీ మోడల్ స్టేట్‌లా మారుతుంది. రోటరీ క్లబ్ తరపున వినూతను, ఆమె చెల్లి, తమ్ముడు చదువు బాధ్యతలను తీసుకుంటాం.

### శ్రీనివాస్, రాస్ విజ్ఞానకేంద్రం సీనియర్ శాస్త్రవేత్త

ఈశ్వరికి మా సంస్థ ద్వారా బ్యూటిషియన్ కోర్సు అందించి ఆర్థికంగా బలపడేందుకు అవకాశం కల్పిస్తాం. ఆమె ఇద్దరు పిల్లలను మా సంస్థ ద్వారా చదివిస్తాం.

# తాత్కాలిక ఆనందం కొరకు జీవితాలు నాశనం చేసుకోవద్దు

### ఎస్ఐ బి. సౌజన్య




**నేటి సాక్షి, బెజ్జంకి:** బెజ్జంకి మండల కేంద్రంలో గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాల నివారణ కోసం నార్కోటిక్స్ డాగ్స్‌తో ఎస్ఐ బోయిని సౌజన్య నేతృత్వంలో పోలీసులు తనిఖీలు జరిపారు. ఈ సందర్భంగా బెజ్జంకి ఎస్ఐ సౌజన్య మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ అనురాధ ఆదేశాల మేరకు బెజ్జంకి మండల కేంద్రంలో కిరాణా షాపులలో టీకొట్లలో మరియు తదితర అనుమానాస్పద ప్రదేశాలలో డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల గురించి నార్కోటిక్ డాగ్స్ తో తనిఖీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. గంజాయి ఇతర మత్తుపదార్థాల పై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని, గంజాయి రహిత జిల్లా కోసం ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. యువత తాత్కాలిక ఆనందం కొరకు జీవితాలు నాశనం చేసుకోవద్దని, గంజాయి ఇతర మత్తు పదార్థాలు, మత్తు పదార్థాలు కలిపిన చాక్లెట్స్ ఎవరైనా కలిగి ఉన్నా లేక అక్రమంగా రవాణా చేసిన పాన్ షాపులలో కానీ ఇతర షాపులలో అమ్మిన చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. గంజాయి ఇతర మత్తుపదార్థాలు ఎవరైనా కలిగి ఉంటే అమ్మిన విక్రయించిన వెంటనే డయల్ 100 లేదా తెలంగాణ యాంటీ నార్కటిక్స్ బ్యూరో టోల్ ఫ్రీ నెంబర్,1908 లేదా హుస్నాబాద్ పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ శంకర్ రావు, పోలీస్ స్టేషన్ సిబ్బంది, డాగ్ స్క్వాడ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శంకర్‌పల్లి రేవతి హై స్కూల్ లో గ్రీన్ కలర్ డే వేడుకలు




**నేటి సాక్షి రిపోర్టర్ ప్రతినిధి/ శంకర్‌పల్లి :** శంకర్‌పల్లి మునిసిపల్ పరిధిలోని రేవతి హై స్కూల్ లో గ్రీన్ కలర్ డే వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాస్ విద్యార్థిని, విద్యార్థులకు 1000 మొక్కలను పంపిణీ చేశారు. అనంతరం కరస్పాండెంట్ మాట్లాడుతూ మొక్కలను ప్రతి ఒక్కరూ నాటి నీరు పోయాలని సూచించారు. మొక్కలను నాటడమే కాదు వాటి ఎదుగుదలకు కూడా పాటుపడాలని పేర్కొన్నారు. పరిసరాలన్నీ పరిశుభ్రంగా ఉంచాలని, మొక్కలను పెంచడం ద్వారా ప్రకృతి ఆహ్లాదకరంగా, రమణీయంగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ పావని, జోష్ణశ్రీ, ఇన్చార్జ్ అర్చన, సాంబశివరావు, కాశి రావు ఉన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**నేటి సాక్షి, బెజ్జంకి:** మండలంలోని గుగ్గిళ్ళ గ్రామంలో ఇటీవల విశ్వోజు లింగయ్య, జేరిపోతుల కిష్టయ్య లు అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను శనివారం మానకొండూరు మాజీ శాసనసభ్యులు డా.రసమయి బాలకిషన్ పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. అదేవిధంగా గుగ్గిళ్ళ గ్రామంలోని మాజీ సర్పంచ్ విశ్వోజు నాగభూషణం మరియు తిమ్మాయిపల్లి గ్రామానికి చెందిన దానవేణి మల్లయ్య లు అనారోగ్యంతో చికిత్స పొంది ఇంటి వద్ద ఉండగా వారి ఆరోగ్య స్థితిని అడిగి తెలుసుకున్నారు. వీరితో భారత రాష్ట్ర సమితి మండల అధ్యక్షులు పాకాల మహిపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు లింగాల లక్ష్మణ్, చింతకింది శ్రీనివాస్ గుప్తా, మాజీ ఎంపీటీసీ కోమీరే మల్లేశం, క్రాసింగ్ మాజీ సర్పంచ్ టేకు తిరుపతి, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ముక్కిస తిరుపతి రెడ్డి, ముక్కిస రాజిరెడ్డి, సోషల్ మీడియా ఇంచార్జి ఎల శేఖర్ బాబు, బిగుళ్ళ దుర్గ సుదర్శన్, యువజన విభాగం మండల అధ్యక్షులు బిగుళ్ళ మోహన్, ఉప సర్పంచ్ మేకల యాదగిరి, గ్రామ శాఖ అధ్యక్షులు కొంకటి సురేష్, దానబోయిన పోచయ్య, నాయకులు కొంకటి ఆగయ్య, చెప్యాల సంతోష్ గౌడ్, గుగ్గిళ్ళ శంకర్ బాబు, గుగ్గిళ్ళ రాజేష్ ,మేకల శ్రీధర్, నాగుల నారాయణ, స్వామి, కండె మల్లేశం తదితరులు కలరు.

# దాచారం లో ఉచిత వైద్య శిభిరం




**నేటి సాక్షి, బెజ్జంకి:** బెజ్జంకి మండలం దాచారం గ్రామంలో శనివారం కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి ఆద్వర్యంలో ఉచిత మెగా వైద్య శిభిరం నిర్వహించారు. ఈ శిభిరంలో 125 మందికి ఆసుపత్రి వైద్యులు షుగర్, బీపీ, ఈసిజి పరీక్షలు చేసి రోగ నిర్ధారణ చేశారు. ఈ సందర్బంగా మెడికవర్ ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ మాట్లాడుతూ దాచారం గ్రామ ప్రజలకి సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించాలనే ఉద్దేశ్యంతో ఉచిత మెగా వైద్య శిభిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసుపత్రిలో 24 గంటలు సూపర్ స్పెషాలిటీ సేవలు అందుబాటులో ఉంటాయని వెల్లడించారు. ఈ ఉచిత వైద్య శిభిరంలో బైర సంతోష్, పంచాయతీ కార్యదర్శి సురేష్ , కారోబార్ రాజు, బండిపెల్లి సత్యనారాయణ ఆసుపత్రి మార్కెటింగ్ మేనేజర్ కోట కర్ణాకర్, శ్రీకాంత్, సంజీవ్ , తదితరులు పాల్గొన్నారు.

# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..




## అక్రమ నిర్మాణాలకు అడ్డగా గౌలిదొడ్డి

### 111 జీవో కు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు

### అక్రమ నిర్మాణాలు జరుగుతున్న పట్టించుకోని మున్సిపల్ టిపిఓ



**నేటి సాక్షి రాజేంద్రనగర్,(ఎడ్ల శివ కుమార్) :**రాజేంద్ర నగర్ నియోజకవర్గం గండిపేట్ మండలం నార్సింగ్ మున్సిపాలిటీ గౌల్దొడ్డి లో 111 జీవో కు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు జోరుగా కొనసాగుతున్నాయి అయినా మున్సిపల్ అధికారులు సిబ్బంది పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. అక్రమంగా నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలకు నోటీసిచ్చిన యధావిధిగా పనులు జరుగుతున్నాయి అంటే మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని యదేచ్ఛగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్న మున్సిపల్ అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇదంతా మున్సిపల్ అధికారులకు తెలిసి జరుగుతుందా తెలియక జరుగుతుందా...? తెలియక జరుగుతే ఎందుకు పట్టించుకోవడం లేదని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. అక్రమ నిర్మాణాలు మున్సిపల్ అధికారులను నిర్లక్ష్యానికి నిదర్శనంగా కనిపిస్తున్నాయని తక్షణమే అక్రమ నిర్మాణాలపై చర్యలు చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## పాఠశాలను సందర్శించిన నందిన్నె ప్రధానోపాధ్యాయులు



**నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ : ( రమేష్ ) :** శనివారం కేటి దొడ్డి మండల కేంద్రంలో ఎంపీపీహెచ్ఎస్ పాఠశాలను నందిన్నె ప్రధానోపాధ్యాయులు విజయభాస్కర్ సందర్శించారు పాఠశాలలో వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు అలాగే విద్యార్థుల యొక్క హాజరు శాతాన్ని పరిశీలించారు అనంతరం మాట్లాడుతూ : కేటి దొడ్డి మండల కేంద్రంలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు నందిన్నె ప్రధానోపాధ్యాయులు విజయభాస్కర్ తన విలువైన సలహాలు సూచనలు చేశారు అదేవిధంగా విద్యార్థుల చదువు సామర్థ్యాలను వెలికి తీశారు విద్యార్థులకు కొన్ని సూచనలు చేశారు ఇప్పుడు ఉన్న జనరేషన్లో చదువు ఒకటే మార్గం అని చదువుకుంటేనే ఏదైనా సాధించగలమని చదువుకుంటున్న ఎవరైనా మనకు మన తల్లిదండ్రులకు విలువ ఇస్తారని విద్యార్థులకు తెలియజేశారు కాబట్టి ప్రతి ఒక్క విద్యార్థి క్రమం తప్పకుండా గా పాఠశాలకు వచ్చి చదువుకోవాలని ఈ విధంగా విద్యార్థుల ఉద్దేశించి అన్నారు...

## శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా బోనాలపండుగా సంబరాలు



**నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ : ( రమేష్ ) :** జోగులాంబ గద్వాల జిల్లా జిల్లా కేంద్రంలోని నల్లకుంట శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా బోనాలు సంబరాల కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు బోనాలతో పోతురాజులు ఆటలతో డప్పు వాయిద్యాలతో ఆడుతూ తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని తెలియజేస్తూ సుంకులమ్మ దేవాలయం వరకు ఊరేగింపుగా వెళ్లి నైవేద్యం సమర్పించి అమ్మవారి ఆశిస్సులు తీసుకున్నారు.తర్వాత పాఠశాలకు చేరుకొని సాంస్కృతిక నృత్యాలతో అలరించారు.దీనిలో ప్రధానోపాధ్యాయులు విజయరత్నం మరియు డీన్ శ్రీ శ్రీనివాస్ రెడ్డి , జోనల్ ఏవో లక్ష్మీ పుత్ర శ్రీనివాస్ మరియు ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కోతులు, కుక్కల బెడద నుండి ప్రజలను రక్షించండి

### సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేత



**నేటిసాక్షి, మిర్యాలగూడ:** నియోజకవర్గ పరిధిలోని దామరచర్ల మండల వ్యాప్తంగా ఉన్న గ్రామాలలో కోతులు, కుక్కలు బెడద పెరిగిపోయి ప్రజల ప్రాణాలకు రక్షణ లేకుండా పోయిందని, అలాగే మౌలిక సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని దామరచర్ల సిపిఐ ప్రధాన కార్యదర్శి పోలేపల్లి ఉదయ్ కుమార్ ఆరోపించారు. శనివారం దామరచర్ల వ్యాప్తంగా ఉన్న గ్రామాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఎంపీడీఓ కార్యాలయ అధికారి సూపర్డెంట్ కి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామాలలో గత కొన్ని నెలల నుండి మిషన్ భగీరథ ట్యాంకులను పరిశుభ్రం చేయడం లేదని దామరచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఉపకేంద్రంలో ఎల్లవేళలా ల్ వైద్యులు అందుబాటులో ఉండటం లేదని ఆరోపించారు. గ్రామపంచాయతీల్లో తక్షణమే సీజనల్ వ్యాధులు ప్రబలకుండా డ్రైనేజీ వ్యవస్థను పరిశుభ్రం చేయాలని, ఈగలు దోమలు రాకుండా శానిటేషన్ చేయించి బ్లీచింగ్ పౌడర్ వేయాలని తెలిపారు. తక్షణమే గ్రామ పంచాయతీలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి ధనావత్ శాంతి, సిపిఐ గౌరవ నాయకులు గజ్జల లక్ష్మీ, నరసింహా రెడ్డి, సీనియర్ సిపిఐ నాయకులు జమ్ముల కోటయ్య, సుద్ధబోయిన రాములు, రవి, రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న డబ్బులు రికవరీ చేసిన గద్వాల ఎస్సై

- పట్టణ ఎస్సై కళ్యాణ్ కుమార్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన బీహార్ వ్యక్తి




**నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ : ( రమేష్ ) :** జోగులాంబ గద్వాల జిల్లా:గద్వాల పట్టణ కేంద్రంలోని రిజిస్టర్ ఆఫీస్ సమీపంలో ఉన్న ఎస్బిఐ ఏటీఎంలో బీహార్ కు చెందిన వ్యక్తి వినోద్ ఖాని ఏటీఎం మిషన్లో 8000 జమ చేసి వెళ్లాడు. కానీ ఏటీఎం మిషన్ లో వేసిన అమౌంట్ రిటర్న్ వచ్చిన సంగతి చూసుకోలేదు బీహార్ కు చెందిన వ్యక్తి. ఆ డబ్బులు అతను ఖాతాలో పడకపోవడంతో వెంటనే పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ చేశారు స్పందించిన గద్వాల పట్టణ ఎస్సై కళ్యాణ్ కుమార్ ఏటీఎం సీసీ కెమెరా మరియు గద్వాల పట్టణ కేంద్రాలలో అమర్చినటువంటి ఏటీఎం ముందు ఉన్న సీసీ కెమెరాల ద్వారా అసలు విషయాన్ని కనుగొన్నాడు. బీహార్ కు చెందిన వ్యక్తి 8000 వేలు డబ్బులు ఏటీఎం మిషన్ లో వేసి వెళ్ళాడు కానీ అవి ఏటీఎం మిషన్ లో జమ కాకపోవడం, వెనకాల ఉన్న వ్యక్తి అట్టి డబ్బులు తీసుకెళ్లడం ఇదంతా సీసీ కెమెరాల ద్వారా పరిశీలించిన పట్టణ ఎస్ఐ కళ్యాణ్ కుమార్ గంట వ్యవధిలో డబ్బులు తీసుకున్న వ్యక్తి నుంచి 8000 రూపాయలను బీహార్ కు చెందిన వ్యక్తి వినోద్ ఖానీ కు ఎస్సై అందించడం జరిగింది. పోగొట్టుకున్న డబ్బును అందించినందుకు పట్టణ ఎస్ఐ కళ్యాణ్ కుమార్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపాడు బీహార్ వ్యక్తి. అంతేకాకుండా సమస్య తెలిసిన వెంటనే ప్రత్యేకంగా చొరవ తీసుకొని ఏటీఎం సీసీ కెమెరా, ఏటీఎం ముందు ఉన్న సీసీ కెమెరాలు పరిశీలించి డబ్బులు తీసుకున్న వ్యక్తి నుంచి రికవరీ చేసినందుకు పట్టణ ఎస్ఐ కళ్యాణ్ కుమార్ కు పలువురు మరియు వారి సిబ్బంది చందు, కిరణ్ కుమార్ అభినందనలు తెలియజేస్తున్నారు.

## రేషన్ కార్డులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్



- మహిళలకు వడ్డీలేని రుణాలను చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్

**నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ : ( రమేష్ ) :** శనివారం గద్వాల నియోజకవర్గం గట్టు మండలం కేంద్రంలోని మండల మహిళా సమైక్య భవన్ నందు ఇందిరా మహిళ శక్తి సంబరాలు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ , అడిషనల్ కలెక్టర్ లక్ష్మీనారాయణ గారు, స్థానిక సంస్థల కలెక్టర్ నర్సింగ్ రావు హాజరయ్యారు.ఎమ్మెల్యే కి మండల మహిళా సమైక్య అధ్యక్షురాలు , నాయకులు శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా స్వాగతం పలికారు ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ మండల సమైక్య భవన్ ఆవరణంలో మొక్కలు నాటడం జరిగింది తెలంగాణ రాష్ట్ర అర్హులైన నిరుపేదలకు రేషన్ కార్డులు లను ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది మహిళా సంఘాలకు సంబంధించిన రుణాల చెక్కులను ఎమ్మెల్యే కలెక్టర్ చేతుల మీదుగా మహిళలకు అందించడం జరిగింది

### ఎమ్మెల్యే మాట్లాడుతూ.....

గతంలో గట్టు మండలం ఎడారి ప్రాంతంగా ఉండేది ఈ ప్రాంతం నుండి ఇతర ప్రాంతాలకు గ్రామాల నుండి వలసలు వెళ్లేవారు. కానీ నేను ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుండి గట్టు మండలం అభివృద్ధి కొరకు అహర్నిశలు కృషి చేయడం జరిగింది ఈ ప్రాంత అభివృద్ధి కోసం నీటి సాగునీరు, రైతులకు అందించడం జరుగుతుంది. అదేవిధంగా విద్య వైద్య రంగ అభివృద్ధి కోసం కూడా కృషి చేయడం జరుగుతుంది ఇప్పుడిప్పుడే విద్యారంగం అభివృద్ధి చెందుతుంది. ప్రతి ఒక్కరూ తమ పిల్లలను చదివించాలి చదివించడం వల్ల మంచి బంగారు భవిష్యత్తు ఉంటుందని తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడం జరుగుతుంది. రైతులకు రైతుబంధు రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ 200 యూనిట్లు కరెంటు ఉచితం, ఇందిరమ్మ ఇల్లు, సన్న బియ్యం పంపిణీ ఇలాంటి అనేకమైన వంటి సంక్షేమ పథకాలను ప్రభుత్వం ఒకదాని తర్వాత ఒకటి రూపొందించి నిరుపేదలైన ప్రజలకు అందించడం జరుగుతుంది తెలిపారు తెలంగాణ రాష్ట్రంలో నిరుపేదలైన ప్రజల కోసం ప్రజలకు ఇల్లు ఉండాలని సొంతింటి కల నెరవేరాలని రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే ఇందిరమ్మ ఇళ్లలో ప్రొసీడింగ్ పత్రాలను మంజూరు చేయడం జరిగింది. లబ్ధి పొందిన ప్రతి ఒక్కరు తొందరగా ఇంటి నిర్మాణం చేసుకోవాలి కోరారు. రానివాళ్లు ఎవరు కూడా అదేర పడాల్సిన అవసరం లేదు ప్రతి ఒక్కరికి వచ్చే ధంగా ప్రభుత్వం కృషి చేయడం జరుగుతుంది.అదేవిధంగా మహిళలు కూడా ఆర్థికంగా ఎదగాలి అని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంక్షేమానికి పెద్ద పీట వేయడం జరిగింది. పురుషులతో సమానంగా మహిళలు కూడా అంది రంగాల్లో రాణించాలని సీఎం రేవంత్ రెడ్డి మహిళలను కోటీశ్వరులు చేయాలని అహర్నిశలు కృషి చేయడం జరుగుతుంది అందులో భాగంగా ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాన్ని రూపొందించి మహిళలకు మహిళా సంఘాల గ్రూపుల ద్వారా బ్యాంకుల ద్వారా రుణాలను అందించడం జరుగుతుంది. వాటి ద్వారా మహిళలు చిన్న చిన్న కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసుకొని ఆర్థికంగా ఎదగాలి అదేవిధంగా ఆర్టీసీ బస్సులను కూడా మహిళలకు అందించడం జరిగింది అదే విధంగా సోలార్ ప్రాజెక్టులో కూడా ఏర్పాటు చేయడం జరిగింది క్యాంటీన్స్, కుటీర పరిశ్రమలను ఏర్పాటు చేసుకొని మహిళలు ఆర్థికంగా ఎదగాలి ఇలా చిన్న సంస్థల నుండి పెద్ద సంస్థలు ఏర్పాటు చేసి ఆర్థికంగా ఎదిగినప్పుడే వారు కూడా కోటీశ్వరులుగా ఎదగడానికి అవకాశం ఉంటుంది అని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో నిరుపేదలైన ప్రజలకు రేషన్ కార్డు పంపిణీ చేయడం జరుగుతుంది గట్టు మండలానికి 1700 రేషన్ కార్డు మంజూరు కావడం జరిగింది. రేషన్ కార్డు ద్వారా ప్రతి ఒక్క కుటుంబానికి ప్రభుత్వం నుండి వచ్చే సన్నబియ్యం, నిత్యవసర సరుకులు లభించడం జరుగుతుంది. కాబట్టి ప్రతి ఒక్కరు రేషన్ కార్డును ఉపయోగించుకొని ప్రభుత్వం నుండి సంక్షేమ పథకాలు లబ్ధి పొందాలని కోరారు.నన్ను రెండోసారి గెలిపించి ఆశీర్వదించిన గద్వాల నియోజకవర్గ ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసమే ప్రభుత్వంతో భాగస్వామును కావడం జరిగింది గద్వాల నియోజకవర్గం ప్రజల కోసమే గద్వాల అభివృద్ధి కోసం ప్రభుత్వం మద్దతు తెలపడం జరిగింద ని తెలిపారు భవిష్యత్తులో మహిళలు అన్ని రంగాలలో రాణించాలి పురుషులతో సమానంగా ఆర్థికంగా ఎదగాలని కోరారు

### జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.....

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమం కోసం అనేకమైన సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడం జరిగింది ఇందులో భాగంగా మహిళలు కూడా ఆర్థిక ఎదగాలని ఇందిరా మహిళా శక్తి సంబరాలు ఏర్పాటుచేసి మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆర్టీసీ బస్సులను ద్వారా ఏర్పాటు చేసి సోలార్ కంపెనీ, వ్యాపార సంస్థ మహిళల ద్వారా నిర్వహించడం జరుగుతుంది. ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలలో మహిళలకు ప్రధాన కల్పించడం జరుగుతుందని తెలిపారు. కాబట్టి మహిళలు ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మహిళలు కూడా ఆర్థికంగా ఎదగాలని కోరారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కార్యక్రమంలో ఇందిరమ్మ ఇల్లు లబ్ధి పొందిన ప్రతి ఒక్కరూ త్వరగా నిర్మాణం చేసుకొని కోరారు ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకం అర్హులైన ప్రతి ఒక్కరికి అందించడమే ప్రభుత్వ ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కురవ హనుమంతు, రాష్ట్ర మాజీ చైర్మన్ గట్టు తిమ్మప్ప, మాజీ జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్ జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడు మాజీ ఎంపీపీ విజయ్, పిఎసిఎస్ చైర్మన్ వెంకటేష్, జిల్లా సీనియర్ నాయకులు రమేష్ నాయుడు, రామకృష్ణ రెడ్డి, నాయకులు ఆనంద్ గౌడు, రామాంజనేయులు, గద్వాల తిమ్మప్ప, మహేశ్వర్ రెడ్డి, సిద్ధిరామప్ప, తిమ్మప్ప, ఆలీ , సురేష్, హనుమంతు రెడ్డి,షేడ్రిక్ , ప్రవీణ్ , తిమ్మప్ప, నరేందర్ రెడ్డి, రామకృష్ణ నాయుడు, సంతోష్, సిద్దు ఆనంద్, వివిధ గ్రామాల నాయకులు, మాజీ సర్పంచులు ఎంపీటీసీలు, మహిళా సంఘం అధ్యక్షురాలు, నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి స్థానిక సంస్థల ఎన్నిక కార్యశాల కార్యక్రమం



**నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ : ( రమేష్ ) :** శనివారం జోగులాంబ గద్వాల జిల్లా పట్టణ కేంద్రంలోని డీకే బంగ్లాలో జిల్లా స్థాయి స్థానిక సంస్థల ఎన్నికల కార్యాశాల జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యదర్శి కొల్లు మాధవి, మరియు జిల్లా ఇంచార్జ్ డికె. స్నిగ్ధా రెడ్డి హాజరయ్యారు ఈ సందర్భంగా రాష్ట్ర బిజెపి కార్యదర్శి కొల్లు మాధవి మాట్లాడుతూ ఈనెల 21, 22, 23 తేదీలలో మండలాలలో స్థానిక సంస్థల ఎన్నికల వర్క్ షాప్ నిర్వహించాలని అన్నారు ఈనెల 25, 26 తేదీలలో అన్ని పోలింగ్ బూత్ కమిటీలు పూర్తిచేయాలని ఆ పోలింగ్ బూత్ లలో మీటింగ్ ఏర్పాటు చేసి కార్యకర్తలకు దిశా నిర్దేశం చేయాలని అన్నారు ఈనెల 29 ,30 తేదీలలో మహా సంపార్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి కేంద్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలను కరపత్రాలు ద్వారా డోర్ స్టిక్కర్లు ద్వారా డోర్ కు అతికించి ప్రజలకు వివరించాలని అన్నారు వచ్చే నెల 1,2,34,5 తేదీలలో మండలాలలో ఉన్నటువంటి ప్రధాన సమస్యలపై బైక్ ర్యాలీ చేపట్టి జిల్లా కలెక్టర్ వినతి పత్రాలు ఇవ్వాలని అన్నారు.ఆగస్టు 9 ,10 తేదీలలో ప్రవాస్ యోజన కార్యక్రమంలో భాగంగా బిజెపి పార్టీ అన్ని మోర్చాలు 24 గంటలు ఒక మండలంలో ఉండి స్థానిక సమస్యలు పై అక్కడ ఉన్న విద్యావంతులతో చర్చించి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ సందర్భంగా బిజెపి జిల్లా ఇంచార్జ్ డికె. స్నిగ్ధా రెడ్డి మాట్లాడుతూ.రాష్ట్రంలో త్వరలో జగనన్న స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి పార్టీ ఎక్కువ స్థానాలలో విజయకేతనం ఎగరవేయాలని కార్యకర్తలకు సూచించారు. గత 2024 ఎంపీ ఎన్నికలలో జోగులాంబ గద్వాల జిల్లాలో 13 మండలాలలో పది మండలాలు బిజెపి పార్టీకి 15 వేల మెజార్టీ వచ్చిందని 3మండలాలలో మెజార్టీ వస్తే ఈసారి జడ్పీ చైర్మన్ బీజేపీ పార్టీ కైవసం చేసుకుంటుందని కార్యకర్తలు స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి పార్టీకి మెజార్టీ తీసుకువచ్చే విధంగా పనిచేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి ,బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్లు బండల వెంకట రాములు, అక్కల రమాదేవి,అసెంబ్లీ కి పోటీ చేసిన అభ్యర్థులు బలిగేరా శివారెడ్డి, రాజగోపాల్,పట్టణ అధ్యక్షురాలు రజక జయశ్రీ ,కిసాన్ మోర్చా అధ్యక్షుడు మల్లెందొడ్డి వెంకటేశ్వర రెడ్డి, ఓబీసీ మోర్చ అధ్యక్షుడు దేవదాస్, జిల్లా మైనార్టీ మోర్చా అధ్యక్షుడు మాలిమ్ ఇసాక్, బిజెపి సీనియర్ నాయకుడు మిర్జాపురం రామచంద్రరెడ్డి, తదితరులు ఉన్నారు..

# పారిశుధ్య లోపంతో బెజ్జంకి మండల కేంద్రం

- మండలంలో అస్తవ్యస్తంగా డ్రైనేజీ వ్యవస్థ
- తక్షణమే డ్రైనేజీ సమస్యలను పరిష్కరించాలి..
- ఏఐవైఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి దొంతర వేణి మహేష్



**నేటి సాక్షి, బెజ్జంకి:** వర్షాకాలంలో నీరు నిలువ ఉంటే సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని సంబంధిత జిల్లా అధికార యంత్రాంగం ఒక పక్క సూచిస్తున్న బెజ్జంకి మండల కేంద్రంలో అధికారులు మాత్రం అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారని అఖిల భారత యువజన సమాఖ్య ( ఏఐవైఎఫ్ ) మండల ప్రధాన కార్యదర్శి దొంతర వేణి మహేష్ అన్నారు.శనివారం మండల కేంద్రంలో గతంలో నిర్మించిన డ్రైనేజీని మట్టితో పూడ్చిన మురికి కాలువను స్థానిక ఏఐవైఎఫ్ నాయకులతో కలిసి పరిశీలించారు. మండల కేంద్రంలోని ఓ డ్రైనేజీని మట్టితో పూడ్చివేసిన స్థానిక గ్రామపంచాయతీ కార్యదర్శి మాత్రం తెలిసి తెలియనట్లుగా వ్యవహరిస్తున్నారని సమస్యను పరిష్క రించాలని పలుమార్లు స్థానిక గ్రామపంచాయతీ కార్యదర్శికి కాలనీవాసులు,స్థానికులు విన్నవించిన పట్టించు కోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అసలే వర్షాకాలం మండల కేంద్రంలో రోడ్లు, డ్రైనేజీలు సరిగా లేకపోవడం రోడ్లపై, డ్రైనేజీ లో నీళ్లు నిల్వ ఉండటం వల్ల ప్రజలు వ్యాధులకు గురి అవుతున్నా స్థానిక అధికారులు పట్టించుకోవడం లేదని అన్నారు. తక్షణమే అధికారులు స్పందించి సమస్యలను పరిష్కారించాలని డిమాండ్ చేశారు.లేని పక్షం లోఅఖిల భారత యువజన సమాఖ్య ఆధ్వర్యంలో జిల్లా అధికారులకు పిర్యాదు చేస్తాము అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు రొడ్డ చరణ్,సంగెం సతీష్,అంతటి రాకేష్, నరేష్ స్థానికులు పాల్గొన్నారు.

# రాజకీయ కుట్రలతో కేసులు-ప్రజాస్వామ్య విలువలకు ముప్పు

- ఎంపీ మిథున్ రెడ్డి పై కుట్రను తీవ్రంగా ఖండిస్తున్నాం
- రాయచోటి లో జరిగిన మీడియా సమావేశం లో వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి



**నేటి సాక్షి అన్నమయ్య జిల్లా ప్రతినిధి :** రాజకీయ కుట్రలతో పెడుతున్న కేసులు ప్రజాస్వామ్య విలువలకు ముప్పు అని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు. శనివారం రాయచోటి పట్టణం వైఎస్ఆర్ సిపి కార్యాలయంలో మీడియా సమావేశంలో శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ గతంలో ఎన్నడు లేని విధంగా రాజకీయపరమైన రాజకీయప్రభావం వల్ల కేసులు పెట్టడం చాలా ఎక్కువ అయ్యాయన్నారు. ఒక వ్యక్తిని పదేపదే కుట్రపూరితంగా బ్యాడ్ చేసినటువంటి ప్రయత్నంలో భాగంగా ఎక్కువ రాజకీయ ప్రభావ కేసులు ఈ రాష్ట్రంలో గత 14 నెలల నుంచి నమోదు అయ్యాయన్నారు. అంబేద్కర్ రాజ్యాంగాన్ని పక్కన పెట్టి రెడ్ బుక్ రాజ్యాంగంను అమలు చేస్తూ వాళ్లకు నచ్చని వాళ్లపైన పథకం ప్రకారం కేసులు పెట్టుకుంటా వస్తున్నారన్నారు. అందులో భాగంగానే ఈరోజు రాజంపేట పార్లమెంట్ సభ్యులు మిథున్ రెడ్డి పైన చేసినటువంటి కుట్రలు ఇందులో స్పష్టంగా కనిపిస్తున్నాయన్నారు. ఎన్నికలు అయిన మరుసటి రోజు నుంచే పదేపదే వేటాడుతున్నట్టుగా రాజకీయపరమైన టువంటి కేసులు పైన, ఏ కేసు నిర్ధారణ కాకుండానే ,ఆధారాలు విచారణ లేకుండానే నిందలు వేయడం, పలు రకాలుగా శీర్షికలు రాయడం, వ్యక్తిగతంగా హింసిస్తున్నారన్నారు.

### పెద్దిరెడ్డి కుటుంబాన్ని టార్గెట్ చేయడం తగదు..

పెద్దిరెడ్డి కుటుంభం పై మొట్టమొదటగా ఫారెస్టులో గెస్ట్ హౌస్ఉందన్నారు.. దానిపైన ఏ ఆధారం లేదు.. తిరుపతిలో ఇంటిని పడగొట్టాలంటారు.దాని మీద ఏమీ లేదన్నారు. మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి ని వ్యక్తిగతంగా టార్గెట్ చేశారన్నారు. మదనపల్లె ఆర్ డి ఓ ఆఫీసులో అగ్ని ప్రమాదం జరిగితే,దాన్ని పెద్దిరెడ్డి చేయించి దుష్ప్రచారం చేశారని, దాని విచారణకు డీజీపీ అక్కడికి హెలికాప్టర్ లో వచ్చారని, దాదాపు సంవత్సరం అవుతున్నా ఆ కేసుకు సంబంధించి ఎందుకు ఇప్పుడు మాట్లాడలేక పోతున్నారని, ఆ కేసు ఎందుకు జరిగింది.. ఏదో జరిగిపోయింది అంటూ వారిపైన నిందలు వేసి వ్యక్తిత్వ హననం చేస్తూ వస్తున్నారన్నారు. ఈరోజుటికీ ఏ కేసునూ నిరూపించ లేకపోయారన్నారు. ఇప్పుడు కొత్తగా లిక్కర్ కేసు జరిగిందని అని కూటమి నేతలు చెప్పుచున్నారన్నారు.

### లిక్కర్ కేసు..అంకెల ఆట...

లిక్కర్ కేసులో మొట్టమొదటగా రూ 50 వేల కోట్ల అవినీతి జరిగిందని, తర్వాతరూ 30 వేల కోట్ల అవినీతి జరిగిందన్నారు. తర్వాత రూ 18 వేల కోట్లు అవినీతి జరిగిపోయిందన్నారు .మరలా రూ 3 వేలుకోట్లు అన్నారని, ఇప్పుడేమో రూ 2 వేలు కోట్లు అవినీతి జరిగిందని నోటికొచ్చినట్లు మాట్లాడుచున్నారన్నారు. లిక్కర్ కేసులో ఎటువంటి సంబంధం లేని కృష్ణమోహన్ రెడ్డి, ధనుంజయ రెడ్డి లను పన్నాగం ప్రకారం కేసులో ఇరికించి భయాందోళనలకు గురి చేశారన్నారు.ప్రజలలో వైఎస్ఆర్సిపిని ఖ్యాతిని దెబ్బతీయడం కోసం చ కుట్రపూరిత వ్యవహరిస్తూ వచ్చి ఈరోజు రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి వరకు వచ్చిందన్నారు. ఇటువంటి పద్ధతులతో ప్రజలను ఏమి చేయాలనుకుంటున్నారని ఆయన ప్రశ్నించారు. గతంలో కూడా తమ పార్టీవారిపై తప్పుడు కేసులు పెట్టారని, ఏవి నిరూపణ చేయలేకపోయారని, కక్ష్య సాధింపులు మంచి పద్ధతులు కాదనపెట్టారన్నార ఇది ఎవ్వరూ చేసిన కూడా తప్పేఅవుతుందని, ఇలాంటి చేయడం వల్ల ప్రజాస్వామ్యం విలువలు సన్నగిల్లుతాయన్నారు. ఈరోజు తప్పు చేయక పోయినా ఆ బాధను అనుభవించేవాళ్లు రేపు పొద్దున తామూ అలాగనే చేయాలనే ఆలోచనలు వస్తాయని, ఈ పరిణామాలు మంచివి కాదని హితవు పలికారు. రాజకీయాలలో ప్రతి ఒక్కరూ విలువలు కలిగి ఉండాలని, తప్పు చేసిన వాళ్ళను కచ్చితంగా శిక్షించాలి కానీ కుట్ర రాజకీయ కోణంలోనే పోతూ,దుష్ప్రచారానికి పాల్పడుతూ ఉండడం ఎంతవరకు సమంజసమన్నారు. వైఎస్ఆర్ సిపి అధినేత జగన్మోహన్ రెడ్డి తను పార్టీ పెట్టినప్పుడు నుంచి కానీ, వాళ్ల తండ్రి వైఎస్ఆర్ చనిపోయినప్పటి నుంచి కానీ ప్రజల్లోకి వచ్చినప్పటి నుంచి జగన్ పై వ్యక్తిత్వ హననం జరుగుతూనే ఉందన్నారు. జగన్ హయాంలో ఏది మంచి చేసినా దానిని ప్రజల్లోకి వెళ్లనీయకుండా దుర్మార్గంగా వ్యవహరిస్తూ వస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఏ రాష్ట్రంలోనూ జరగని విధంగా సంక్షేమ పథకాల ద్వారా రూ 3.75 లక్షల కోట్ల నిధులను ప్రజలకు పారదర్శకంగా జగన్ పాలనలో అందించడం ఒక రికార్డు అని అన్నారు. మంచిని ఎక్కడా ఈ కూటమి ప్రభుత్వం ప్రచారం జరగానీయదని, వైఎస్ఆర్ సిపి పై దుష్ప్రచారం చేయడమే కూటమి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు.

### మిథున్ కు పూర్తి మద్దతు గా నిలుస్తాం...

మిథున్ రెడ్డి ని రాజకీయ కుట్రలో భాగంగా లిక్కర్ కేసులో ఇరికించారన్నారు. అతనికి ప్రజల్లో విలువ , ఆదరణ ను దెబ్బతీయాలన్న ఉద్దేశ్యంతో కేసులో ఇరికించడాన్ని ఖండిస్తున్నామన్నారు. ఈ ప్రాంత అభివృద్ధికి మిథున్ రెడ్డి ఎంతో ఉపయోగపడ్డారని, ఈ ప్రాంతం నుంచి మూడుసార్లు ఎంపీగా గెలిచి, ప్రజలతోనూ, అందరితోనూ వ్యక్తిగతంగా మంచి అనుబంధము పెంచుకున్న వ్యక్తి అని అన్నారు.వైఎస్ఆర్ సిపి అధినేత వైఎస్ జగన్ కు అత్యంత సన్నిహితుడిగా, తోడుగా ఉన్నాడనే కుట్రతోనే ఈరోజు తనని కేసులో పెట్టి బలవంతంగా ఏదో చేయాలని ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. ఈ కుట్రలకు తను భయపడే వ్యక్తికాదన్నారు. మిథున్ రెడ్డి కానీ, వాళ్ళ తండ్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి లు ప్రజలను, పార్టీని నమ్ముకున్నటువంటి వ్యక్తులన్నారు. వాళ్లకు తాము అన్ని రకాలుగా సంఘీభావంగా తాము వుంటామన్నారు . వాళ్ళు ఎటువంటి తప్పు చేయలేదని తెలిసి కూడా రాజకీయ కుట్రలతో ఇలాగా ప్రజాప్రతినిధులను అవమానించడం మంచి పద్ధతి కాదని శ్రీకాంత్ రెడ్డి హితవు పలికారు. రాజకీయాలన్నవి విలువల మీద నడవాలని,వాస్తవాలు లేకుండా కేసులు పెట్టడం, వ్యక్తిగత విమర్శలతో ప్రజా ప్రతినిధులను భయపెట్టడం ప్రజాస్వామ్య విరుద్ధం. దీన్ని ప్రజలు సహించరని, కుట్రలు ఎన్ని పన్నినా నిజం ఎప్పుడూ గెలుస్తుంది,” అంటూ గడికోట శ్రీకాంత్ రెడ్డి తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు.మాజీ ఎంపిపి పోలు సుబ్బారెడ్డి, వైఎస్ఆర్ సిపి జిల్లా ఉపాధ్యక్షుడు పల్లపు రమేష్, సర్పంచ్ దండు నాగభూషన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ అంతరాయం

**మరికల్ ఏఈ. వెంకటనారాయణ**

**నేటిసాక్షి నారాయణపేట, జులై 19,( ఇమామ్ సాబ్) :** నారాయణపేట జిల్లాలోని మరికల్ కేంద్రంలో విద్యుత్ 33/11kv సబ్స్టేషన్లో మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతున్నదిఉదయం 11:30 నుంచి సాయంత్రం 4:00గంటల వరకు కావున మరికల్ వినియోగదారులు రైతులు మరియు కమర్షియల్ రైతులు అందరూ కూడా విద్యుత్ అధికారులకు సహకరించాల్సిందిగా మనవి చేస్తా ఉన్నాము.

# పేకాట స్థావరంపై దాడులు

**మరికల్ ఏఎస్ఐ ఎల్లయ్య**



**నేటి సాక్షి,నారాయణపేట, జూలై 19 :**పేట జిల్లాలోని మరికల్ పోలీస్ స్టేషన్ పరిధిలోలి అప్పంపల్లి గ్రామ శివారులో కొంతమంది డబ్బులు పందెం పెట్టుకుని పేకాట ఆడుతుండగా పక్క సమాచారంతో టాస్క్ ఫోర్స్, మరికల్ పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించి ఐదుగురు వ్యక్తులను పట్టుకొని వారి వద్ద నుండి 6600 రూపాయలను,05 సెల్ ఫోన్లు, పేక ముక్కలు స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్ కు తరలించిపట్టుబడిన వారి వివరాలు:1) ఆకుల ఆంజనేయులు s/o బాలస్వామి, జిన్నారం గ్రామం. 2) ఆశి రెడ్డి s/o సుధాకర్ రెడ్డి, అప్పంపల్లి గ్రామం. 3) కార్తీక్ రెడ్డి s/o బాల్ రెడ్డి, అప్పంపల్లి గ్రామం. 4) లక్ష్మీకాంత్ రెడ్డి s/o రామ్ రెడ్డి, అప్పంపల్లి గ్రామం. 5) రవీందర్ రెడ్డి s/o అనంతరెడ్డి, అప్పంపల్లి గ్రామం, మరికల్ మండలానికి చెందిన వ్యక్తులపై గేమింగ్ ఆక్ట్ ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని మరికల్ ఏఎస్ఐ ఎల్లయ్య తెలిపారు.

# ప్రమాదవశాత్తు గాయాల పాలైన యువకుడిని పరామర్శించిన...

**కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత తిరుపతయ్య**



**నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ : ( రమేష్ ) :** శనివారం గద్వాల నియోజకవర్గం మల్దకల్ మండల పరిధిలోని అమరవాయి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు లక్ష్మణ్ సోదరుడు గద్వాల జిల్లా కేంద్రంలో పని నిమిత్తం స్వగ్రామానికి తిరిగి వెళ్లే సమయంలో పరుమాల స్టేజి సమీపంలో బి.రవి ద్విచక్ర వాహనం ప్రమాదాన్నికి గురై పట్టణంలోని ఒక ప్రవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న యువకుడిని జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత తిరుపతయ్య పరామర్శించారు..అనంతరం వైద్య సిబ్బందితో మట్లాడి మెరుగైన వైద్యం అందజేయాలని సరితమ్మ సూచించారు వీరి వెంట కాంగ్రెస్ సీనియర్ నాయకులు పెద్దపల్లి అల్వాల రాజశేఖర్ రెడ్డి, గోనుపాడు శ్రీనివాస్ గౌడ్,పెదొడ్డి రామకృష్ణ, పాతపాలెం ఆనంద్ గౌడ్, పటేల్ శ్రీనివాసులు, తిమ్మప్ప, ఇందువాసి వసంత్,అయ్యప్ప తదితరులు ఉన్నారు

# స్వచ్ఛత వైపు ఒక అడుగు వేద్దాం

**ఎంపీడీవో**




**నేటి సాక్షి ప్రతినిధి, (కర్లపాలెం)జూలై19 :** స్వచ్ఛత వైపు ఒక అడుగు వేద్దామని కర్లపాలెం ఎంపీడీవో అద్దూరి శ్రీనివాసరావు అన్నారు.మూడవ శనివారం పరిసరాల పరిశుభ్రత, ప్లాస్టిక్ నిషేధం వంటి వాటిపై మండల స్థాయిలో కర్లపాలెం ఉన్నత పాఠశాల నుండి విద్యార్థుల చేత ర్యాలీతో కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న తాసిల్దార్ షాకీర్ పాషా మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకం మానవాళికి ముప్పు అన్నారు. అనంతరం అందరూ స్వచ్ఛ్ ఆంధ్ర వైపు అడుగు వేద్దామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సునీత, ఈవోపీఆర్డి, శ్రీనివాసరావు అయినంపూడి ,హెచ్ఎం విజయశ్రీ, జి శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు ఇనకొల్లు పోలీసు రావు , ఫ్రాన్సిస్, సంతోష్, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# వైసీపీ పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా మోదుగుల బసవపున్నారెడ్డి రెడ్డి



**నేటి సాక్షి ప్రతినిధి, (బాపట్ల జిల్లా)జూలై19 :** బాపట్ల నియోజకవర్గంలో మొట్ట మొదటిసారిగా వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసిన సీనియర్ నాయకులు పార్టీ తొలినాళ్ల నుండి పార్టీ పురోభివృద్ధి కోసం పనిచేసిన పిట్టలవానిపాలెం మాజీ ఎంపీపీ మోదుగుల బసవన్న రెడ్డి కి గౌరవ మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా నియమించటమైనది,ఈ నియామకంపై బాపట్ల నియోజకవర్గంలోని మోదుగుల అభిమానులందరూ ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే కాలంలో పార్టీని ఇంకా బలోపేతం చేసి బాపట్లలో జెండా ఎగురవేసే విధంగా కృషి చేస్తానని ఆయన అన్నారు కార్యకర్తలకు ఏ ఆపదైనా ఆపద ఉన్న అండగా ఉంటానని అన్నారు.

# స్మార్ట్ మీటర్ల పై ఎటువంటి అపోహలు వద్దు

**సెంట్రల్ పవర్ కార్పొరేషన్ సిఎండి పి.పుల్లారెడ్డి**




**నేటి సాక్షి ప్రతినిధి, (బాపట్ల)జూలై19 :** లో వోల్టేజ్ సమస్యలు మరియు విద్యుత్ అంతరాయాలు లేకుండా ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించాలని అందుకు అధికారులు అందరూ నిరంతరం కృషి చేయాలని సెంట్రల్ పవర్ కార్పొరేషన్ సిఎండి పి.పుల్లారెడ్డి అన్నారు .శనివారం స్థానిక బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో బాపట్ల జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. స్థానికంగా సమావేశాలు నిర్వహించి ప్రజల్లో స్మార్ట్ మీటర్ల పై అపోహలు తొలగించాలని చెప్పారు. పిఎం సూర్య గర్ పథకాన్ని ప్రజల్లోకి మరింత అవగాహన కలిగించాలని సూచించారు. విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలి, ట్రాన్స్ఫార్మర్ల ఫెయిల్యూర్ తగ్గించాలి సూచించారు. ఈ కార్యక్రమం లో టెక్నికల్ డైరెక్టర్ ఏ.మురళీకృష్ణ యాదవ్ , డైరెక్టర్ ఫైనాన్సు ఎస్.వెంకటేశ్వర్లు , డైరెక్టర్ ప్రాజెక్ట్ మూర్తి, బాపట్ల జిల్లా ఎస్ ఈ జి.ఆంజనేయులు మరియు బాపట్ల జిల్లా ఇఇ లు, డిప్యూటి ఇఇ లు, ఏఈఈలు తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ సిద్ధార్థ**



**నేటి సాక్షి ప్రతినిధి,(బాపట్ల)జూలై 19 :** వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బాపట్ల ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ సిద్ధార్థ సూచించారు. జ్వరము, జలుబు వంటి లక్షణాలు కనిపిస్తే తక్షణమే వైద్యుడిని సంప్రదించి, అవసరమైతే రక్త పరీక్షలు చేయించుకుని తగిన మందులు వాడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. **పరిశుభ్రత ముఖ్యం:** పరిశుభ్రమైన నీటిని మాత్రమే త్రాగాలని డాక్టర్ సిద్ధార్థ నొక్కి చెప్పారు. అపరిశుభ్రమైన నీటిని సేవించడం వల్ల డయేరియా వంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని హెచ్చరించారు. ప్రజలు తప్పనిసరిగా కాచి చల్లార్చిన నీటిని త్రాగాలని, వేడి ఆహారాన్ని మాత్రమే తినాలని ఆయన సూచించారు. **పాము కాట్ల పట్ల జాగ్రత్త:**ఈ మధ్యకాలంలో ఏరియా హాస్పిటల్‌లో పాము కాటుకు గురైన కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయని డాక్టర్ సిద్ధార్థ తెలిపారు. పొలాలకు వెళ్లే రైతులు, ప్రజలు షూ ధరించి పాము కాటుకు గురవకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. **రక్తదానం చేయాలని విజ్ఞప్తి:** ప్రస్తుతం ఏరియా హాస్పిటల్‌లో రక్త నిల్వలు తక్కువగా ఉన్నాయని డాక్టర్ సిద్ధార్థ వెల్లడించారు. స్వచ్ఛందంగా ఎవరైనా రక్తదానం చేయాలనుకునేవారు హాస్పిటల్ బ్లడ్ బ్యాంక్‌ను సంప్రదించాలని ఆయన కోరారు. “రక్తదానం చేయండి, ప్రాణాన్ని నిలబెట్టండి” అంటూ డాక్టర్ సిద్ధార్థ ప్రజలకు పిలుపునిచ్చారు.

# ఆర్థిక ప్రగతిపై ప్రశ్నావళి నమోదు చేయాలి



**నేటి సాక్షి,వేమనపల్లి :**ఆర్థిక ప్రగతిపై ప్రశ్నావళిని సేకరించి,నమోదు చేయాలని వేమనపల్లి ఎంపిడిఓ కుమారస్వామి కార్యదర్శులను ఆదేశించారు.పంచాయత్ అడ్వాన్స్మెంట్ ఇండెన్స్ పై మండల స్థాయి అవగాహన సమావేశాన్ని నిర్వహించారు.టీవోటీలు మాట్లాడుతూ 2023-24ఆర్థిక సంవత్సరానికి గాను సాధించిన ప్రగతిపై ఉన్న ప్రశ్నావళిని వివిధ శాఖల వారి సహకారంతో పంచాయతీ కార్యదర్శులు రెండు రోజుల్లో సేకరించాలన్నారు.వీరితో ఎంపీవో శ్రీనివాస్ రెడ్డి,ఏపీవో మధుకర్,అన్ని శాఖల అధికారులు,కార్యదర్శులు పాల్గొన్నారు.

# విద్య సంస్థల బంద్ ను విజయవంతం చేయండి

**వామపక్ష విద్యార్థి సంఘాలు**




**నేటి సాక్షి ఉప్పల్ జులై 19 :** వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వామపక్ష విద్యార్థి సంఘాలు రాష్ట్రంలో నెలకొన్న విద్యారంగా సమస్యలను పరిష్క రించాలని ఈ నెల 23 వ తేదీన తలపెట్టిన రాష్ట్ర వ్యాప్త విద్య సంస్థల బంద్ కు సంబందించిన గోడపత్రికను స్థానిక దిల్సుఖ్నగర్ సాయి చైతన్య జూనియర్ కళాశాల యందు గ్రేటర్ వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ఎస్ ఆఫ్ ఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి శంకర్,ఏ ఎస్ ఆఫ్ ఐ హైదరాబాద్ అధ్యక్షులు చైతన్య యాదవ్,పి డి ఎస్ యూ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు మంద నవీన్,పి డి ఎస్ యూ హైదరాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె గణేష్,పి డి ఎస్ యూ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సైదులు లు హాజరై బంద్ కు సంబంధించిన పోస్టర్ ఆవిష్కరించిన అనంతరం మాట్లాడుతూ గత ప్రభుత్వం విద్యార్థి వ్యతిరేక విధానాలు,ప్రజా వ్యతిరేక విధానాలు తీసుకోడం కారణంగా అధికారాన్ని కోల్పోయింది.కెసిఆర్ ను గద్దె దించే పోరాటల్లో ఈ వామపక్ష విద్యార్థి సంఘాలు ప్రధాన పాత్ర పోషించాయి.గత ప్రభుత్వం చేసిన తప్పిదలు మేము చేయము పేద విద్యార్థులకు ఇవ్వాల్సిన ఫీజు బకాయిలను పెండింగ్ పెట్టకుండా ఎప్పటికప్పుడు చెల్లిస్తామని,విద్య రంగానికి 15% నిధులు కేటాయిస్తామని,నిరుద్యోగ సమస్య తీరుస్తామని తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలనా అందిస్తామని అధికారంలోకి వచ్చిన ఈ రేవంత్ రెడ్డి సర్కార్ 2 సంవత్సరలు కావొస్తున్న కూడ ఇప్పటి వరకు పెండింగ్ బకాయిలను విడుదల చేయకపోగ కనీసం విద్య రంగం ఎదురకొంటున్న సమస్యలపై ఒక సమీక్షా నిర్వహించకుండా ఇప్పటివరకు విద్య శాఖ మంత్రిని నియమించకుండా ,ప్రభుత్వ విద్యను ధ్వంసం చేస్తూ ప్రవేట్ కార్పొరేట్ సంస్థలకు కొమ్ము కాస్తూ విచ్చలవిడిగా ప్రవేట్ యూనివర్సిటీలకు అనుమతులిస్తూ పేద,మధ్య తరగతి విద్యార్థులను విద్యకు దూరం చేసే కుట్రకు తెరలేపు తూన్నారన్నారు.ప్రజా పాలనా అని మాటల్లో చెపుతూ, ఆచరణలో అప్రజాస్వామ్య పాలనా కొనసాగు తుందన్నారు.ఇచ్చిన ఆరు గ్యారంటీలు గాలికి వదిలేసి ప్రశ్నించే వారిపైన అక్రమ కేసులు పెడుతు న్నారన్నారు.ఒకవైపు ధనిక రాష్ట్రం అంటూనే మరో వైపు ఖజానా ఖాళీగా ఉందని నిస్సిగ్గుగా మాట్లాడుతున్న తీరు చేతగాని తనానికి నిదర్శనమన్నారు.ఇప్పటికైనా సిగ్గు తెచ్చుకొని ఇచ్చిన హామీలను అమలు చేస్తూ,ఎలాంటి పెండింగ్ బకాయిలు పెట్టకుండా,విద్య రంగంలో ఉన్నా అన్ని ఉద్యోగ ఖాళీలను భర్తీ చేస్తూ, ఫీజు నియంత్రనా చట్టం తీసుకోస్తు, విద్యార్థులందరికి ఉచిత బస్సు పాసులు ఇవ్వాలని మరియు జాతీయ నూతన విద్య విధానాన్ని రద్దు చేస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయాలనీ డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 23 న తలపెట్టిన విద్య సంస్థల బంద్ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొని బంద్ ను విజవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో నాయకులు నాగరాజు,నరేష్, ఉదయ్,శ్రీకాంత్,రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలపై భారాలు వేసే స్మార్ట్ మీటర్లు వద్దు

- పాత డిజిటల్ మీటర్లే ముద్దు
- సిపిఎం పిలుపు



**నేటి సాక్షి అన్నమయ్య జిల్లా ప్రతినిధి :** ప్రభుత్వం బలవంతంగా ప్రజల ఇండ్లకు విద్యుత్ స్మార్ట్ మీటర్స్ బిగిస్తోందని,అవి స్మార్ట్ మీటర్లు కావని విద్యుత్తు చార్జీల పెంపు పేరుతో బిగించే ఆదానికి దోచిపెట్టె స్మార్ట్ మీటర్లని, స్మార్ట్ మీటర్లు వద్దు, పాత డిజిటల్ మీటర్ల ముద్దు,అని సిపిఎం నాయకులు రైల్వే కోడూరులో క్యూఆర్ కోడ్, కరపత్రాలు పంచి ప్రచారంహచేశారు. సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సిహెచ్. చంద్రశేఖర్ మాట్లాడుతూ ఈ మీటర్ల ఖర్చు, 10 సంవత్సరాల పాటు, కరెంట్ బిల్లులో వేసి వసూలు చేస్తారన్నారు.హాసెల్ ఫోన్ రీఛార్జ్ మాదిరి, కరెంటు వాడకుండానే అడ్వాన్స్ గా అమౌంట్ పే చేయాలి అన్నారు. సెల్ ఫోన్ రేట్లు లాగా విపరీతంగా చార్జీలు పెంచుకోవచ్చు అన్నారు. వ్యాపార సంస్థలకు ఇప్పటికే బిగించినచోట్ల, వేలాది రూపాయలు, బిల్లులు అధికంగా వస్తున్నాయి అన్నారు. గత వైసిపి ప్రభుత్వం, ట్రూ ఆఫ్ చార్జీ ల పేరుతో 32 వేల కోట్లు 2019 ముందు వాడిన కరెంట్ కి నష్టాల పేరుతో వసూలు చేసారన్నారు. గతంలో ప్రతిపక్షంలో ప్రస్తుత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారు స్మార్ట్ మీటర్లు పగలగొట్టండి, టిడిపి అండగా ఉంటుందని, చెప్పి అధికారంలోకి వస్తానే, అదేవిధంగా, స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నారు అన్నారు, ఏడాదిలోకూటమి ప్రభుత్వం, 2700 కోట్లు, రకరకాల పేర్లతో అదనంగా వసూలు చేస్తారన్నారు, తిరిగి నేడు ఇంధనం సర్దుబాటు చార్జీల పేరుతో 850 కోట్లు, వసూలు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. శనివారం పంచాయతీ కార్యాలయం ఆవరణంలో సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ ప్రచురించిన స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించే క్యూఆర్ స్కాన్ కోడ్ కరపత్రాలను ప్రజలతో కలసి ఆవిష్కరించారు, విద్యుత్ స్మార్ట్ మీటర్ల ద్వారా పేదల మీద ప్రభుత్వం వేస్తున్న భారాలు,నష్టాలను ప్రజలకు వివరించారు. ప్రజల మీద విద్యుత్ భారాలు వేస్తే 1999 లో భషీరా బాగ్ ఉద్యమంతో 10 సంవత్సరాలు పైగా ప్రజలు టిడిపికి అధికారాన్ని దూరం చేసిన సంగతి గుర్తు చేశారు.స్మార్ట్ మీటర్లు ద్వారా సంపద ఒకరి దగ్గరే కేంద్రకరించబడి ఆర్థిక అసమానతలు పెరిగి ఆర్థిక సంక్షోబానికి కారణమవుతాయన్నారు.స్మార్ట్ మీటర్లతో మధ్యలో విద్యుత్ ఆగిపోతే చిన్నపిల్లలు, బాలింతలు, వృద్ధులు, మహిళలు హాస్పిటల్స్,తీవ్ర ఇక్కట్లకు లోనవుతారన్నారు. స్మార్ట్ మీటర్ల వినియోగంతో రైతులు, దళితులతో పాటు కొన్ని వృత్తుల వారు ఉచిత కరెంట్ కోల్పోతారని ఆవేదన చెందారు.ప్రజల నుండి వ్యతిరేకత మొదలు కాకముందే ప్రభుత్వం స్మార్ట్ మీటర్ల బిగింపు కార్యక్రమాన్ని రద్దు చేసుకోవాలని, ప్రజలు దీని వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు.హా ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు, పి. జాన్ ప్రసాద్, బండారు రాజశేఖర్, ఎన్ పెంచలయ్య, లతీఫ్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థినిలు ఆత్మ విశ్వాసంతో చదవాలి

- మానసిక ఒత్తిడిని జయించాలి .
- ఇష్టంతో చదువుతేనే ఉన్నత శిఖరాలకు...
- కేటి దొడ్డి కస్తూర్బా విద్యార్థినీలకు అవగాహన చేసిన బిజెపి జిల్లా డీకే స్నిగ్ధ రెడ్డి



**నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ : ( రమేష్ ) :** శనివారం కేటి దొడ్డి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల పాఠశాలను స్నిగ్ధా రెడ్డి సందర్శించారు.. నాలుగు రోజుల క్రితం ఆత్మహత్యాయత్నం కు పాల్పడిన సాయి శృతి సంఘటనపై స్పందించిన ఆమె విద్యార్థినీలకు ఆత్మవిశ్వాసం పై అవగాహన చేశారు తల్లిదండ్రులు ఎంతో కష్టపడి పిల్లలను చదివించాలని కోరుకుంటారని తెలిపారు. వారికి తగినట్లు విద్యార్థినిలు చదువును ఇష్టంతో చదవాలని సూచించారు అప్పుడే అనుకున్న లక్ష్యాన్ని సాధించగలుగుతారని వివరించారు.. అన్ని రంగాలలో మహిళలు దూసుకుపోతున్నారని వారిని ఆదర్శంగా తీసుకుంటే మీరు కూడా వారి లాగానే ముందుంటారని వివరించారు.. హెూం సిక్ అనేది కొద్ది రోజులు ఉంటుందని నేను కూడా హాస్టల్లో కొంత అనుభవించానని వివరించారు.. అయితే మనలాగే అందరూ ఇక్కడే ఉంటారు కాబట్టి వాళ్లందర్నీ చూస్తూ మన భయాన్ని పోగొట్టుకొని మన లక్ష్యాన్ని ముందుకు తీసుకుపోవాలని విద్యార్థినీలకు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు ,మాజీ జిల్లా అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి ,అసెంబ్లీ కి పోటీ చేసిన అభ్యర్థులు బలిగేరా శివారెడ్డి, ఓబీసీ మోర్చ అధ్యక్షుడు దేవదాస్, కేటి దొడ్డి మండల అధ్యక్షుడు శ్రీ పాద రెడ్డి, భగత్ రెడ్డి, బిజెపి నాయకులు గాంజసాయి, నాగమల్లయ్య, రంగ స్వామి తదితరులు ఉన్నారు..

# సింగల్ యూస్ ప్లాస్టిక్ నిషేధము పై అవగాహన

- ప్లాస్టిక్ నిర్మూలనకు అందరం కలిసి కృషి చేయాలి: చందోలు ఎస్సై శివకుమార్



**నేటి సాక్షి ప్రతినిధి,(పిట్టలవానిపాలెం) జూలై19 :** స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర లో భాగముగా పిట్టలవానిపాలెం మండలం పరిధిలోని మంతెనవారిపాలెం గ్రామ పంచాయితీ నందు మండలం ప్రత్యేక అధికారి మరియు డివిజనల్ అభివృద్ధి అధికారి, బాపట్ల డివిజన్ సి. హెచ్. విజయలక్ష్మి ఆధ్వర్యములో అందరు మండలం స్థాయి అధికారులు, గ్రామస్థాయి అధికారులు, విద్యార్థులు మరియు గ్రామస్తులు పాల్గొనగా సింగల్ యూస్ ప్లాస్టిక్ నిషేధము పై వ్యాపారం నిర్వహించు యజమానులకు సూచనలు జారీ చేయడము జరిగినది. ఈ కార్యక్రమంలో చందోలు ఎస్సై శివకుమార్ పాల్గొని విద్యార్థులచే ప్రత్యేక ర్యాలీ నిర్వహించి ప్లాస్టిక్ పై అవగాహన కల్పించే విధంగా మానవ హారముగా ఏర్పడి ప్రతిజ్ఞ చేయడము జరిగినది. తదుపరి ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ నిర్మూలనకు మనమందరం కలిసి ప్లాస్టిక్కు తరిమి కొట్టి ఆరోగ్యాన్ని సంపూర్ణంగా జీవించుకునే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన అన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
ఆదివారం
20 జూలై 2025



# హామీల అమలులో విఫలమైన కూటమి ప్రభుత్వం

- నమ్మించి మోసాగించడం చంద్రబాబు నైజం
- జగనన్న రాజ్యం మళ్లీ వస్తేనే పేదల కష్టాలు తీరుతాయి




**నేటి సాక్షి అన్నమయ్య జిల్లా ప్రతినిధి :**రాయచోటి రూరల్ మండలంకు సంబంధించి బాబు ష్యూరిటీ..మోసం గ్యారెంటీ.. రీ కాలింగ్ చంద్రబాబూస్ మ్యానిఫెస్టో పై రాయచోటి వైఎస్ఆర్ సిపి కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాజీ ఎంఎల్ఏ రమేష్ కుమార్ రెడ్డి, జెడ్ పి మాజీ చైర్మన్ సుగవాసి బాల సుబ్రమణ్యం, మాజీ ఎంపిపి పోలు సుబ్బారెడ్డి, వైఎస్ ఆర్ సిపి జిల్లా ఉపాధ్యక్షుడు పల్లపు రమేష్, మాజీ ఏపిఐఐసి డైరెక్టర్ శ్రీనివాసులు రెడ్డి, ఎంపిటిసి లు, సర్పంచ్ లు, పార్టీ నాయకుల తో కలసి పాల్గొన్న వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి ఎన్నికల హామీలను అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు. శనివారం రాయచోటి పట్టణము ఎస్ ఎన్ కాలనీ యందున్న వైఎస్ఆర్ సిపి కార్యాలయం లో రాయచోటి రూరల్ మండల వైఎస్ఆర్ సిపి కమిటీలు, అనుబంధాల విభాగాలు, సర్పంచ్ లు, ఎంపిటిసి లు,నాయకులు, కార్యకర్తలతో చంద్రబాబు ష్యూరిటీ ..మోసం గ్యారంటీ .. చంద్రబాబూస్ రీకాలింగ్ మ్యానిఫెస్టో పై సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్ఏ రమేష్ కుమార్ రెడ్డి, జెడ్ పి మాజీ చైర్మన్ సుగవాసి బాలసుబ్రమణ్యం, మాజీ ఎంపిపి పోలు సుబ్బారెడ్డి, వైఎస్ఆర్ సిపి జిల్లా ఉపాధ్యక్షుడు పల్లపు రమేష్ , మాజీ ఏపిఐఐసి డైరెక్టర్ శ్రీనివాసులై రెడ్డి, పార్టీ నాయకులతో కలసి శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ... చంద్రబాబు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చక అన్ని వర్గాల ప్రజలను మోసాగిస్తున్నారన్నారు. ఆడబిడ్డ నిధి, నిరుద్యోగ భృతి, 'అన్నదాత సుఖీభవ', 20 లక్షల ఉద్యోగాల కల్పన ,నిరుద్యోగ భృతి వంటి హామీలను అమలు చేయలేదన్నారు. చంద్రబాబు పాలనతో ప్రతి కుటుంబానికి జరిగిన నష్టం ఎంత? చంద్రబాబు మోసాలపై ప్రజలను చైతన్యం చేయాలన్నారు. రీకాలింగ్ చంద్రబాబూస్ మ్యానిఫెస్టో గుర్తుకు తెస్తూ..' అనే కార్యక్రమాన్ని రాయచోటి రూరల్ మండల పరిధిలో విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులను ఆయన కోరారు. చంద్రబాబు మోసాల మ్యానిఫెస్టో ను ప్రజల్లోకి తీసుకెళ్లాలిక్యూఆర్ కోడ్ స్కాన్ చేయగానే ప్రజాగళం, సూపర్‌సిక్స్, సూపర్ సెవెన్ హామీలు వస్తాయన్నారు అంతే కాకుండా చంద్రబాబు చేసిన దగా, పచ్చి మోసం వివరాలు కూడా వస్తాయన్నారు. గత ఏడాది ఇవ్వకుండా ఎగ్గొట్టింది ఎంత? ఇక ఈ ఏడాది రావాల్సిన మొత్తం ఎంత? అనేది కూడా తెలుస్తుందన్నారు.కూటమి ప్రభుత్వానికి తీవ్ర వ్యతిరేఖత: హిందూపురం పార్లమెంట్ పరిశీలకులు రెడ్డెప్పగారి రమేష్ కుమార్ రెడ్డి ఏడాదిలోనే కూటమి ప్రభుత్వానికి తీవ్ర వ్యతిరేఖత వచ్చిందని హిందూపురం పార్లమెంట్ పరిశీలకులు రెడ్డెప్పగారి రమేష్ కుమార్ రెడ్డి అన్నారు. సపరిపాలనలో తొలి అడుగు అంటూ టి డి పి చేస్తున్న ప్రచారాన్ని ప్రజలు ఎవ్వరూ నమ్మడం లేదన్నారు. చంద్రబాబు మోసాలను ఎండగడదాం: జెడ్ పి మాజీ చైర్మన్ సుగవాసి బాల సుబ్రమణ్యం ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్ళి, చంద్రబాబు మోసాలను ఎండగడుదామని జెడ్ పి మాజీ చైర్మన్ సుగవాసి బాల సుబ్రమణ్యం అన్నారు. బాబు షూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో వైఎస్ఆర్ సిపి నాయకులు డా సత్య నారాయణరెడ్డి, బోరెడ్డి నారాయణరెడ్డి, ప్రతాప్ రెడ్డి, దేవేంద్ర, సుధాకర్, చరణ్, తిరుపాల్ నాయుడు, వెంకట్రామిరెడ్డి, రమణ, సర్పంచ్ నాగేశ్వర, రఘునాథ రెడ్డి,శంకరయ్య, మాజీ సర్పంచ్ రాజు, హరి, కౌన్సిలర్ కసిరెడ్డి నరసింహారెడ్డి, సుబ్బారెడ్డి, అరుణ్ కుమార్ రెడ్డి, శాతవాహన సంఘ జిల్లా అధ్యక్షుడు నాగేంద్ర, వెంకట్రామిరెడ్డి, ప్రసాద్, శంకర్ రెడ్డి, రమణా రెడ్డి,ఖాదర్ వలీ, రెడ్డెప్ప రెడ్డి , ఎర్ర బయన్న,నల్ల బయన్న, రామాంజులురెడ్డి, అమర నాద రెడ్డి,రాజారెడ్డి,మహేష్ రెడ్డి, దివాన్ సాబ్, ఎంపిటిసి లు విశ్వనాధ నాయుడు, రామ్మోహన్ నాయుడు, గంగిరెడ్డి, రామ్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లాను ప్లాస్టిక్ రహిత జిల్లాగా మార్చాలి

**ప్లాస్టిక్ ను నిషేధించి గాజు సీసాలు,గుడ్డ సంచులు వాడాలి-ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ**




**నేటి సాక్షి ప్రతినిధి, (బాపట్ల జిల్లా) జూలై 19 :** బాపట్ల జిల్లాలోని ప్లాస్టిక్ వాడకం నిషేధించాలని జిల్లా కలెక్టర్ జే వెంకట మురళి అన్నారు. బాపట్ల జమ్మలపాలెం రోడ్డులోని డంపింగ్ యార్డ్ వద్ద బాపట్ల పురపాలక సంఘం ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛంద కార్యక్రమం లో భాగంగా స్వచ్ఛభాపట్ల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ జై వెంకట మురళి, బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ,బాపట్ల బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి మాట్లాడుతూ బాపట్ల జిల్లా ప్రజలు సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడకం పూర్తిగా నిషేదించాలని అన్నారు. ఎక్కడ దుకాణాలలో కానీ ఫంక్షన్ హాల్ లో కానీ ప్లాస్టిక్ వాడరాదని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడటం వలన అంతులేని రోగాలు వస్తాయని ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వాడకం నిషేధించి గాజు సీసాలు, గుడ్డ సంచులు వాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ, ఆర్డిఓ గ్లోరియా,డిస్టిక్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ పరంధామ రెడ్డి, బాపట్ల తాసిల్దార్ సలీమా, మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, పట్టణ సిఐ రాంబాబు, మున్సిపల్ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు బాపట్ల పట్టణంలోని పాఠశాలల కళాశాలల విద్యార్థినీ విద్యార్థులు ఎన్సిసి క్యాడెట్లు తదితరులు పాల్గొన్నారు.

# మక్తల్ ఇందిరా మహిళా శక్తి సంబరాలలో రాష్ట్ర మంత్రి



**నేటి సాక్షి,నారాయణపేట, జులై 19, ( ఇమామ్ సాబ్) :** నారాయణపేట జిల్లాలోని మక్తల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాలకు సంబంధించిన మహిళా సమాఖ్య సంఘాల ఆధ్వర్యంలో నేడు ఇందిరా మహిళా శక్తి సంబరాలను నిర్వహించారు. ఈ సంబరాలకు ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక డైరీ డెవలప్మెంట్ క్రీడలు యువజన సర్వీసులు మరియు మత్స్యశాఖ మంత్రివర్యులు డా వాకిటి శ్రీహరి గారు, నారాయణపేట జిల్లా కలెక్టర్ శ్రీమతి సిక్తా పట్నాయక్ గారు. ఈ సందర్భంగా వారు మక్తల్ నియోజకవర్గంలోని అమ-రచింత, నర్వ మరియు ఉట్కూర్ మండలాల్లోని మహిళా సమాఖ్య సంఘాలకు 1,08,00,000/-(ఒక్కకోటి ఎనిమిది లక్షల రూపాయలు)లతో ప్రభుత్వం అందించిన 3 ఇందిరా మహిళా శక్తి ఆర్టీసీ బస్సులను ప్రారంభించారు. అనంతరం సంబరాల సమావేశంలో వారు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం మహిళల ప్రగతికి పెద్దపీట వేసిందని తెలిపారు. అందులో భాగంగానే ఇందిరమ్మ ఇండ్ల పేరిట ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లను ప్రభుత్వం మొదలుపెట్టింది అన్నారు. ఇందిరా మహిళా క్యాంటీన్ ల పేరుతో మహిళా సంఘాల ద్వారా క్యాంటీన్ లను ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు. ప్రభుత్వం 2845 మహిళా సంఘాలకు 2023-24 మరియు 2024-25 సంవత్సరంలో వడ్డీలేని 8,28,31,000/- రుణాలను అందించిందని తెలియజేశారు. ఆత్మకూర్ మరియు మక్తల్ మండలాల మహిళా సమాఖ్య సంఘాలకు ఇందిరా మహిళా శక్తి సోలార్ పవర్ ప్లాంట్ కొరకు 6,00,00,000/-(ఆరుకోట్ల రూపాయలు) చెక్కును అందించారు. ప్రమాద భీమా చెక్కులను, మినీ గోధముల చెక్కులను, లోన్ భీమా చెక్కులను మహిళా సమాఖ్య సంఘాలకు అందించారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య సంఘాల నాయకులు మరియు ప్రభుత్వ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య హై స్కూల్ లో ఘనంగా బోనాల సంబరాలు

**నేటి సాక్షి - లక్షెట్టిపేట,(రేగుంట ప్రసాద్):** పట్టణంలోని శ్రీ చైతన్య హై స్కూల్ లో ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు అమ్మవారి వేషధారణలో, పోతురాజుల వేషాలు ధరించి నృత్యాలతో అలరించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు బోనాలతో డప్పు చప్పులతో నృత్యాలతో పాఠశాలలో సందడి నేలకోంది. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపల్ ఎం. అశ్విని మాట్లాడుతూ.. బోనాల పండుగ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. ఈ సంవత్సరం వర్షాలు విరివిగా కురవాలని పంటలు బాగా పండాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ డీన్ సుధాకర్, ప్రైమరీ ఇంచార్జ్ శైలజ, ప్రీ ప్రైమరీ ఇంచార్జీ అశ్విని, పిఈటీ రమేష్ , టీచర్స్ బృందం తదితరులు పాల్గొన్నారు.



# ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రిని ఆహ్వానించిన ఎమ్మెల్యే



**నేటి సాక్షి, దేవరకద్ర జులై 19 :** మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం పరిధిలోని మూసాపేట్ మండలం వేముల గ్రామం వద్ద నూతనంగా నిర్మించిన ఎస్ జి డి (కో-జెంట్) ఫార్మా కంపెనీ రెండో యూనిట్ ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని శనివారం దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, ఫార్మా జనరల్ మేనేజర్ దీపక్ సూద్ ఆహ్వానించారు. దీనికి ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించినట్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు.

# బాధితుడ్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**నేటి సాక్షి, దేవరకద్ర జులై 19 :** హైదరాబాద్ లోని నీమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న బాధితుడ్ని శనివారం దేవరకద్ర నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి పరామర్శించారు. కౌకుంట్ల మండలం దాసరి పల్లి గ్రామానికి చెందిన అడ్డాకుల సుధాకర్ రెడ్డి నీమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి సుధాకర్ రెడ్డి చికిత్స పొందుతున్న ఆసుపత్రికి వెళ్లి బాధితుడ్ని పరామర్శించారు. బాధితుడికి మెరుగైన వైద్యం అందించాలని మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి వైద్యులను కోరారు.

# విన్నర్స్ పాఠశాలలో ఆషాడ బోనాల మహోత్సవం




**నేటి సాక్షి, కొడిమ్యాల 19- జూలై:** కొడిమ్యాల మండల కేంద్రంలోని విన్నర్స్ పాఠశాలలో శనివారం బోనాల మహోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పిల్లలు పలు రకాల వేషధారణలో అలంకరించుకొని విద్యార్థినిలు బోనాలు ఎత్తుకొని ఆకర్షణీయంగా ప్రజలను ఆకట్టుకున్నారు. పాఠశాల యాజమాన్యం పిల్లలకు చదువుతోపాటు మన సాంస్కృతిక సాంప్రదాయాలు ఆటలు పాటలతో పాటు చదువు మన సాంప్రదాయాల పట్ల అవగాహన కలిగి ఉండేలా చూస్తున్నామని కరస్పాండెంట్ చిలువేరి అరవింద్ అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది. విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్నా చింతలమానేపల్లి ఎస్ఐ



**నేటి సాక్షి కొమరం.భీమ్ ఆసిఫాబాద్ ప్రతినిధి. ప్రతినిధి జులై 19 :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా చింతలమానెపల్లి మండలం డబ్బా గ్రామానికి చెందిన బొల్సెట్టి బాపుకు ముగ్గురు తమ్ముళ్ళు ఉన్నారు. బాపును ఓ పాడుబడ్డ కొట్టంలో చెత్తా చెదారంలో పడేసి వదిలి వెళ్ళిన ఘటన డబ్బా గ్రామంలో చోటు చేసుకుంది దీంతో స్పందించిన చింతలమానేపల్లి ఎస్ఐ ఇస్లావత్ నరేష్ బోల్సెట్టి బాపు ను పరమార్చించారు ఆకలితో అలమటించి పోతున్న బాపుకు అరటి పండ్లు మామిడి పండ్లు చేపులు దానిమ్మ పండ్లను అందజేసి మానవత్వం చాటుకున్నారు పెద్దన్న బాపును ఓ పాడుబడ్డ కొట్టంలో చెత్తా చెదారంలో పడేసి వదిలి వెళ్ళిన ముగ్గురు తమ్ముళ్లను పిలిపించిన ఎస్ఐ కౌన్సిలింగ్ నిర్వహించారు

ఈ కార్యక్రమంలో ఎస్ఐ తో పాటు పోలీస్ సిబ్బంది గ్రామస్థులు పుప్పాల మల్లేష్ రూపేష్ ఎస్ ఆర్ ఎస్. యూత్ అధ్యక్షుడు గుర్లే శ్రీనివాస్ తదితరులు ఉన్నారు

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
22
ఆదివారం
20 జూలై 2025

# వెల్గటూర్ లో యువకుడి దారుణ హత్య

- ముగ్గురు నిందితులు అరెస్ట్
- విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న డిఎస్పి రఘు చందర్



**నేటి సాక్షి, జగిత్యాల ప్రతినిధి ( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** వెల్గటూర్ పోలీస్ స్టేషన్ లో జగిత్యాల డిఎస్పి రఘు చందర్ శనివారం రోజున విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు వెల్గటూర్ మండలంలోని కొటిలింగాల రోడ్డుపై వైన్స్ షాప్ వెనుకవైపున ఒక యువకుడు.నరికి చంపబడిన ఘటన చోటు చేసుకుంది. మృతుడు సల్లూరి మల్లేశ్ (26 సంవత్సరాలు), నెతకాని కులానికి.చెందినవాడు కిషన్ రావుపేట గ్రామం వెల్గటూర్ మండలం నివాసి.మృతుడు నిందితుడు నైనాల రాజిరెడ్డి (1) రాజయ్య కుమార్తెను ప్రేమ పేరుతో గత కొంతకాలంగా వేధించేవాడని, ఆమెను ప్రేమించకపోతే, మార్ఫ్ చేసిన ఫొటోలు సోషల్ మీడియాలో పెడతానంటూ బెదిరించేవాడని, ఆమె ఎక్కడికైనా వెళ్ళినా వెంబడించేవాడని నిందితులు ఆమె తరఫున వెల్గటూర్ పోలీస్ స్టేషన్ లో గతంలో పలు కేసులు పెట్టారు. మృతుడిపై రౌడీషీట్ కూడా నిర్వహణలో ఉంది. అదే సమయంలో మృతుడు కూడా Al. A2లపై SC/ST కేసు.పెట్టగా Al. A2 లు రిమాండ్ కు వెళ్లి వచ్చినారు. అలాగే 2022 సం. నుండి వీరి ఇరువురి మధ్య అదే విషయంలో గొడవలు జరుగుచున్నవి.ఈ నేపథ్యంలో, 17.07.2025 మృతుడు A1 ఇంటికి వెళ్లి, అతని కుమార్తె ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయంలో బెదిరించి. తనతో రావాలని బలవంతంగా ప్రయత్నించాడు. ఆమె నిరాకరించగా, ఇంటిపై రాళ్లు విసిరాడు. వెంటనే ఆమె తండ్రి A1 కు ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చింది. అప్పటికి Al లక్షేట్ పేట్ లో ఆటో నడుపుతూ ఉండగా.అతను తిరిగి ఇంటికి వచ్చి. తన తమ్ముడు A2 (నైనాల మల్లారెడ్డి) కు విషయం చెప్పాడు. A2 తన స్నేహితుడు -చింతల హరీష్ (A3) ను కోత్తపల్లి రోడ్డులో ఎక్కించుకొని ఇద్దరూ కలిసి కిషన్ రావుపేట వచ్చారు.అక్కడ ముగ్గురు కలిసి మొదట మృతుడిపై ఫిర్యాదు చేయాలని పోలీస్ స్టేషన్ కు వెళ్లాలని నిర్ణయించుకున్నారు. A1 తన కుమార్తెను మరియు పాత కేసుల డాక్యుమెంట్స్ తీసుకురావాలని చెప్పి వెనుకాల ఆటోలో వెళ్ళినాడు. A2. A3 వెల్గటూర్ బైపాస్ రోడ్డుకు చేరుకున్నప్పుడు మృతుడు బైక్ పై వెళ్లేది చూసి అతన్ని ఆపి కొట్టడం ప్రారంభించారు. ఈ విషయం A1 కు కాల్ చేసి చెప్పారు.A1 తన ఇంట్లో నుండి బయలుదేరి అక్కడికి చేరుకుని మృతుడిపై దాడి చేశాడు. ఆ సమయంలో కొంతమంది స్థానికులు కూడా వచ్చి వారిని శాంతింపజేసే ప్రయత్నం చేశారు. పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్లాలని సూచించారు. దీంతో పోలీస్ స్టేషన్ కు తీసుకేల్తున్నట్లు చెప్పి A2. A3లు మృతుడిని బలవంతంగా A1 ఆటోలో వెనక కూర్చోబెట్టి, తేసుకుపోయినారు. అయితే ముందుగానే వేసుకున్న ప్రణాళిక ప్రకారం, వారు పోలీస్ స్టేషన్ కు కాకుండా, కొటిలింగాల రోడ్డులోని వైన్స్ షాప్ వెనుకకి ఆటో మళ్లించి ఆపి, A1 తను ముందే ఇంటి నుండి తీసుకువచిన తన దగ్గర ఉన్న కత్తితో మృతుడిని పొడవడం ప్రారంభించాడు. ఈ దాడిలో A3 కి కూడా చేతిపై గాయం అయింది. అనంతరం మృతుడిని ఆటో నుండి లాగి బయటికి తెచ్చి నిర్దాక్షిణ్యంగా కత్తితో పొడిచి హత్య చేశారు. మృతుడు మృతి చెందినట్లు నిర్ధారించిన తరువాత, వారు అక్కడినుండి పారిపోయారు. శనివారం రోజున నిందితులు A1 A2 A3 లను అరెస్ చేసి వారి వద్ద నుండి హత్యకు ఉపయోగించిన కత్తి, ఆటో, రక్తపు బట్టలు, సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకోనవైనది. నిందితులను రిమాండ్ కు కోర్ట్ కు పంపడం జరుగుతుంది అని తెలిపారు ఇట్టి నేరస్తులను పట్టుకొనుటలో పాల్గొన్న ధర్మపురి సిఐ రాం నరసింహారెడ్డి వెల్గటూర్ ఎస్సై ఉమాసాగర్ ఏఎస్ఐ లు సూర్య నారాయణ రాజ్ రాజేశం హెడ్ కానిస్టేబుల్ హర్ష రాజు కానిస్టేబుల్ పూర్ణ సాయి రత్న సాగర్ రాజేష్ లక్ష్మణ్ పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇళ్ల పేరుతో భారీ స్కాం



**నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ : ( రమేష్ ) :** గద్వాల్ నియోజకవర్గంలోని కేటి దొడ్డి మండలం మెంత్తం ఇందిరమ్మ ఇళ్ల పేరుతో భారీ స్కాం జరుగుతున్నట్లు కేటి దొడ్డి మండల బి ఆర్ఎస్ అధ్యక్షుడు గాజుల కృష్ణ శనివారం మీడియాతో ఆవేదన వ్యక్తం చేశారు ఇందిరమ్మ ఇళ్ల పేరుతో ఒక్కొక్క ఇల్లు కి ఒక్కొక్క రేటు ఫిక్స్ చేసి లంచాలు వసూలు చేస్తున్నట్లు మీడియాతో అన్నారు అదేవిధంగా నిజమైన నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు అదే విదంగా డబ్బులు ఉన్న వాళ్లకు పది ఎకరాలు పొలం ఉన్న వాళ్లకు ఇందిరమ్మ ఇళ్ల ఇచ్చి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారు ఈ సందర్భంగా మండిపడ్డార్కుటి దొడ్డి మండలం కాకుండా గా గద్వాల జిల్లాలో మొత్తం ఇదే రీతిలో జరుగుతుంది అని దుయ్యబట్టారు కావున ఇప్పటికైనా అధికారులు స్పందించి నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ల అందించాలని ఈ విషయంలో జిల్లా కలెక్టర్ దృష్టి పెట్టి నిరుపేదలకు ఇల్లు వచ్చే విధంగా చూడాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు..

# వైభవంగా తిరుచ్చి సేవ

**అలంకరణలో భక్తులకు స్వామివారి దర్శనం..**



**నేటి సాక్షి, దేవరకద్ర జులై 19 :** మహబూబ్ నగర్ జిల్లా లోని మన్యంకొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో శనివారం రాత్రి స్వామి వారి తిరుచ్చి సేవ పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రతి శనివారం రాత్రి స్వామి వారి తిరుచ్చి సేవ పూజా కార్యక్రమాన్ని సాంప్రదాయ రీతిలో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగానే ఈ పవిత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానంలోని గర్భగుడి నుండి శోభాయ మానంగా అలంకరించిన తిరుచ్చి వాహనంపై స్వామి వారిని దేవస్థానం ముందున్న మండపం కొరకు ఊరేగింపుగా తీసుకువచ్చారు. పురోహితుల వేదమంత్రాలు, సన్నాయి వాయిద్యాలు, భక్తుల హరినామశ్చరణ, కాగడాల వెలుతురుల మధ్య స్వామి వారి సేవ ముందుకు కదిలింది. దేవస్థానం ముందున్న మండపంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు అనంతరం స్వామివారిని మళ్లీ గర్భగుడిలోకి తీసుకెళ్లి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారు దేవస్థానం పురవీధుల గుండా తిరుచ్చి వాహనంపై ఊరేగుతు భక్తకోటికి దర్శనం విశేష దినోత్సవం సందర్భంగా స్వామివారిని వివిధ రకాల పూలు, ఆభరణాలతో సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. దీంతో స్వామివారు అలంకరణలో భక్తకోటికి దర్శనం ఇచ్చారు. స్వామి వారిని చూసి భక్తులు తన్మయం చెందారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్, వంశపారంపర్య ధర్మకర్త అళహరి మధుసూదన్ కుమార్, అళహరి రామకృష్ణ, ఈఓ శ్రీనివాసరాజు, పర్యవేక్షకుడు నిత్యానంద చారి, పాలకమండల సభ్యులు, దేవస్థానం పురోహితులు, సిబ్బంది వివిధ ప్రాంతాలను తరలివచ్చిన భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల పనితీరు అభినందనీయం

**జిల్లా విద్యాధికారి కె.రాము**



**నేటి సాక్షి,ఎండపల్లి(రియాజ్):** ప్రాథమిక పాఠశాల గుల్లకోట ఉపాధ్యాయుల పనితీరు అందరికి ఆదర్శంగా ఉందని జిగిత్యాల జిల్లా విద్యాధికారి కె. రాము అన్నారు. ప్రభుత్వం ప్రతి నెల మూడవ శనివారం రోజును "నొ బ్యాగ్ డే" గా జరుగుకోవాలని ఇచ్చిన ఆదేశాల మేరకు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల గుల్లకోట "బోనాల పండుగ" నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా విద్యాధికారి కె.రాము మాట్లాడుతూ.. ప్రధానోపాధ్యాయులు చందూరి రారెడ్డి ప్రధానోపాధ్యాయులుగా ఉత్తమ పనితీరుతో పాఠశాల విద్యార్థుల క్రమశిక్షణ, పచ్చదనం – పరిశుభ్రతతో పాటు పాఠ్య, సహపాఠ్య అంశాలను చక్కగా నిర్వహించడంతో పాటు గ్రామస్థులకు, తల్లిదండ్రులకు నాణమైన విద్య అందించడానికి విశ్వాసం పెంచడం వలన పాఠశాల విద్యార్థుల సంఖ్య 185 చేరిందని, ఇంత ఎక్కవ సంఖ్య గల విద్యార్థులు ఉన్న ప్రాథమిక పాఠశాల గుల్లకోట అని ఉపాధ్యాయులను, ప్రధానోపాధ్యాయులు రాజరెడ్డిని అభినందించారు. పాఠ్య పుస్తకాలలోని పాఠశాలతో పాటు, మన దేశ, రాష్ట్ర సంస్కృతి సాంప్రాదాయాలను ప్రాథమిక స్థాయిలనే విద్యార్థులు "బాసాలు" వంటి కార్యక్రమం లను ఎంతో చక్కగా నిర్వహించారని, పోతరాజులు, పులి వేషధారణ, డప్పుల మోతతో తోరణాలతో పాఠశాలల పండుగ వాతావరణాన్ని ప్రవచించింప చేయడం అభినందనీయమని, ప్రభుత్వ పాఠశాలలకు ఆదర్శంగా గుల్లకోట పాఠశాల నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో సెక్టోరియల్ అధికారి రాజేష్, మండల విద్యాధికారి రాంచంద్రం, ప్రధానోపాధ్యాయులు చందూరి రాజారెడ్డి, ఉపాధ్యాయులు ఎస్,రమాదేవి, ఆర్.మాలతి, వి.ప్రశాంత్, కె.క్రిష్ణారెడ్డి, శీరిష, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

- ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో పాల్గొన్న నారాయణ పేట్ ఎమ్మెల్యే



**నేటి సాక్షి నారాయణపేట, జులై 19 :** నారాయణ పేట్ నియోజకవర్గం లో ని కోయిలకొండ మండలంలో ఆచార్య పూర్ గ్రామ పంచాయతీ లోని వీరభద్ర స్వామి గుడి దగ్గర గల ఫంక్షన్ హాలులో కోయిలకొండ మండల ఇందిరా మహిళా శక్తి సంబరాలలో మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ గారితో కలిసి పాల్గొన్న నారాయణ పేట్ ఎమ్మెల్యే గౌరవ చిట్టెం పర్ణిక రెడ్డి సందర్భంగా మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదిగే విధంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టింది.828 మహిళా సంఘాల సభ్యులకు 94 లక్షల 64 వేల వడ్డీ లేని రుణాలు పంపిణీ బ్యాంక్ ద్వారా 61 సంఘాలకు 5కోట్ల రూపాయలు పంపిణీ ప్రమాదవశాత్తు మరణించిన మహిళా సంఘాల సభ్యులకు పదిలక్షల చొప్పున 5 మందికి 36 లక్షల 49 వేల రూపాయల చెక్కుల పంపిణీ ప్రజా ప్రభుత్వం వచ్చిన వెనువెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పించింది. ఉచిత బస్ ప్రయాణమే కాకుండా మహిళా సంఘాలకు రుణాలు ఇచ్చి వారిని, ఆ బస్సులకు ఓనర్లుగా చేసి మహిళా సంఘాలకు ఉపాధి కల్పించాం. ప్రతి మహిళ ఆర్థికంగా ఎదగాలని, ప్రతి కుటుంబం అభివృద్ధి చెందాలని, అన్ని రంగాల్లో వారిని ముందంజలో ఉంచాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాం.కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల కోసం తీసుకుంటున్న చర్యల వల్ల పది మందికి ఉపాధి కల్పించే విధంగా మహిళలు ఎదిగారు. విద్యార్థులకు స్కూల్ యూనిఫాం లు కుట్టే కాంట్రాక్ట్, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్, పెట్రోల్ బంకులు, గ్రామీణ ప్రాంతాల్లో పౌల్ట్రీ, పాడి పశువుల పెంపకం వంటి వినూత్న పథకాలు ప్రారంభించాం.వడ్డీలు, చక్ర వడ్డీలు అప్పుల బాధకు కుటుంబాలు బలి కాకుండా మహిళ సంఘాలకు వడ్డీ లేని రుణాలు ఇస్తున్నం. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సంఘాలకు వ్యాపారం ఏర్పాటు చేసుకోవడానికి ప్రభుత్వము వడ్డీ లేకుండా రుణ సదుపాయం కల్పించి, సంవత్సరంలోపే 21 వేల కోట్లకు పైగా ఋణాలను మహిళా సంఘాలకు ఇచ్చాము.అంతేకాక విప్లవాత్మకమైన నిర్ణయం తీసుకుని...మహిళా సంఘం సభ్యురాలుగా ఉండి ఏదైనా ప్రమాదంలో మృతి చెందితే వారికి 10 లక్షల ఇన్సూరెన్స్ లోన్ బీమా అందిస్తున్నాం. మహిళలు వంటగదికే పరిమితం కాకుండా రాష్ట్రాభివృద్ధి లో భాగస్వాములను చేస్తున్నం, పెద్దపెద్ద కార్పొరేట్లకే పరిమితమైన పరిమితం అయిన సోలార్ విద్యుత్ ప్లాంట్లను మహిళా సంఘాలకు అప్పగించాం గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. రేవంత్ రెడ్డి గారు మహిళలకు పెద్దన్నగా ఉంటూ అండగా ఉంటూ ప్రజా పాలన అందిస్తున్నారు.ఈ ఐదేళ్ల పాలనలో మహిళా సంఘాలకు లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ నిర్ణయం తీసుకుంది, ఇప్పటికే మొదటి ఏడాదిలో మహిళ సంఘాలకు 21 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇచ్చాం.10 సంవత్సరాలు పరిపాలించిన బీఆర్ఎస్ పార్టీ మహిళా సంఘాలను గాలికొదిలేశారు. ప్రజా ప్రభుత్వం మనందరిది. సమాజంలో కుటుంబ వ్యవస్థ కీలకం. ఆ వ్యవస్థను నడిపేది మహిళ. వారిని ఆర్థికంగా బలోపేతం చేస్తే రాష్ట్రం ముందుకు సాగుతుందని నమ్మి ఇందిరమ్మ ఇండ్లు కూడా మహిళల పేర్ల మీదే ఇచ్చాం. అంతేకాక ఇచ్చిన హామీ మేరకు ఒక్కొక్కటిగా ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నాం, ఇప్పటికే 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, 500 కే సిలిండర్, 10 లక్షల, ఆరోగ్యశ్రీ రెండు లక్షల రుణమాఫీ, 500 బోనస్, 13000 వేల కోట్లు వెచ్చించి రేషన్ ద్వారా సన్న బియ్యం ఇస్తున్నం. రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలనేదే ప్రభుత్వ లక్ష్యం, తెలంగాణ మహిళలు..మహిళ సాధికారతలో దేశానికి ఆదర్శంగా నిలవాలి, ఇతర రాష్ట్రాలన్నీ మన రాష్ట్రం నుంచి ప్రేరణ పొందేలా రూపొందిస్తున్న ప్రభుత్వ పథకాలను మహిళా సంఘాలు పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలి, మీ ప్రేమ, అభిమానాలు, ఆశీర్వాదం ప్రజా ప్రభుత్వం పై ఉండాలి.తదనంతరం మహిళా శక్తి సంబరాల్లో భాగంగా జిల్లా కలెక్టర్, స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి మహిళా సంఘాలకు చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి గారు.ఈ కార్యక్రమంలో పార్టీ ప్రజాప్రతినిధులు, వివిధ సెల్ నాయకులు,మహిళ సంఘాల మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని దిగ్విజయం చేసినందుకు ధన్యవాదాలు

# మహిళా సాధికారతే ప్రభుత్వ ధ్యేయం:మంత్రి అడ్లూరి



**నేటి సాక్షి, ఎండపల్లి:** మండలంలోని రాజారాంపల్లి స్థానిక ఎస్.ఆర్ గార్డెన్స్ లో శనివారం ప్రభుత్వం తరఫున నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి సంబరాలలో సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ లు పాల్గొన్నారు. ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో భాగంగా వడ్డీ రాయితీ కింద 4 వేల 683 స్వశక్తి సంఘాలకు 5 కోట్ల 70 లక్షల రూపాయల చెక్కులను, స్త్రీ నిధి బ్యాంకు ద్వారా 40 పట్టణ మహిళా పొదుపు సంఘాలకు 32 లక్షల రూపాయల చెక్కులను, వీటితో పాటు ఇందిరమ్మ ఇండ్ల పంపిణీలో భాగంగా 10 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను పంపిణీ చేసి, నూతనంగా మంజూరు అయిన 5 ఆర్టీసీ బస్సులను మంత్రి ప్రారంభించారు. అనంతరం మంత్రి అడ్లూరి మాట్లాడుతూ.. రాష్ట్రంలోని స్వయం సహాయక సంఘాలకు సాధికారత కల్పించడానికి, అన్ని జీవనోపాధి అంశాలలో మహిళలను బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం మహిళా శక్తి కార్యక్రమాన్ని అమలు చేస్తున్నదని, కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన లక్ష్యంగా వివిధ రకాల కార్యక్రమాలను ప్రభుత్వం చేపట్టడం జరుగుతుందని, మహిళా జీవితాల్లో వచ్చిన మార్పును గుర్తు చేసుకుంటూ సంబరాలు చేసుకునేందుకు ఈ కార్యక్రమం నిర్వహణ జరుగుతుందన్నారు. మహిళలకు బ్యాంకు లింకేజీ రుణాలు అందించడంతో పాటు లోన్ బీమా, ప్రమాద బీమా వంటి పథకాలను అమలు చేస్తున్నామని, మహిళల ఆదాయం పెంచేందుకు స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు, పాడి పశువుల పెంపకం, ఇందిరా శక్తి క్యాంటీన్, ఆర్టీసి అద్దె బస్సులు, పాఠశాలలకు ఏకరూప దుస్తులు కుట్టడం వంటి అనేక మార్గాలను అన్వేషిస్తున్నామని, ఇందిరా మహిళా శక్తి క్యాంటిన్ వంటి వివిధ వ్యాపారాలు చేయడం ద్వారా నెలకు మహిళలకు అదనపు ఆదాయం లభిస్తుందని ఆర్టీసి కి పెట్టిన అద్దె బస్సు ద్వారా నెలకు 70 వేల రూపాయల ఇస్తున్నామని, మహిళా సంఘాలు వారికి అందే రుణాలతో చిన్న చిన్న వ్యాపారాలు ప్రారంభించాలని, మహిళా సంఘాల్లో ఉన్న సభ్యులు ప్రమాదవశాత్తు మరణిస్తే 10 లక్షల రూపాయలు, మహిళ సభ్యులు సాధారణంగా మరణిస్తే 2 లక్షల రూపాయల వరకు లోన్ బీమా అమలు అవుతుందని, అమ్మ ఆదర్శ పాఠశాలలో భాగంగా ధర్మపురి నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలలో అవసరమైన మౌలిక వసతుల ఏర్పాటులో మహిళలను భాగస్వామ్యం చేస్తూ వారికి పనులను కేటాయించడం జరిగిందని, 127 ప్రభుత్వ స్కూళ్లలో మరమ్మతులు చేయించామని, ధర్మపురి నియోజకవర్గం కు 5 కొత్త బస్సులు ధర్మపురి, బుగ్గారం, గొల్లపల్లి, వెల్గటూర్, ధర్మారం కు మంజూరు అయినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.ఎస్ లత, రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్, డీఆర్డీవో రఘువరన్, తహశీల్దార్ అనిల్ కుమార్, మహిళా సంఘాల సభ్యులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
ఆదివారం
20 జూలై 2025



# రాష్ట్ర ప్రభుత్వ కక్షపూరిత వైఖరిపై ప్రధానమంత్రి, హోం మంత్రికి ఫిర్యాదు

- **ఆంధ్రప్రదేశ్‌లో ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల పట్ల రాష్ట్ర ప్రభుత్వ కక్షపూరిత వైఖరిపై ప్రధానమంత్రి, హోం మంత్రికి తిరుపతి ఎంపీ ఫిర్యాదు**

**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది మొదలు ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తుందని ప్రధాని నరేంద్రమోడీకి, కేంద్ర హోం మంత్రి అమిత్ షా తోపాటుగా పలువురికి తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి లేఖ రాశారు. లేఖ లోని వివరాలు పరిశీలించినట్లయితే రాష్ట్రంలో పనిచేసే సీనియర్ పోలీస్ అధికారులను ముఖ్యంగా ఇండియన్ పోలీస్ సర్వీస్ (ఐపిఎస్), నాన్-కేడర్ ఎస్పీలు, అడిషనల్ ఎస్పీలు, డీఎస్పీలు, సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు మొత్తం 199 మంది అధికారులను "వెకెన్సీ రిజర్వ్, కంపల్సరీ వెయిట్" అనే పేరుతో పోస్టింగ్ లేకుండా, జీతం ఇవ్వకుండా వేదించడం దురదృష్టకరమని ఎంపీ విచారం వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని 2025 మార్చి 12న పార్లమెంటులో జీరో అవర్ లో ప్రస్తావించడం జరిగిందని ఎంపీ గుర్తు చేశారు.నలుగురు ఐపీఎస్ అధికారులు, నలుగురు నాన్ కేడర్ ఎస్పీలు, ఒక ఏపీఎస్పీ కమాండెంట్ తోపాటు 27 మంది అడిషనల్ ఎస్పీలు, 42 మంది డిఎస్పీలు (సివిల్, ఎపీఎస్పీ), 119 మంది సివిల్ పోలీస్ ఇన్‌స్పెక్టర్లును ఇవాల్టికీ వీరిని మంగళగిరిలోని డీజీపీ కార్యాలయానికి అటాచ్ చేసి, పోస్టింగ్ ఇవ్వకుండా, జీతం ఇవ్వకుండా కూర్చోబెట్టి ఉంచుతున్నారని తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఉదయం, సాయంత్రం హాజరు నమోదు చేస్తూ వీరికి హౌస్ రెంట్ అలవెన్స్ కూడా చెల్లించడం లేదని తెలిపారు. కుటుంబ పోషణ, పిల్లల చదువు, వృద్ధుల వైద్యం వంటి ప్రాథమిక అవసరాలు కూడా తీర్చుకోలేని దుస్థితిలో వీరు ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ అభియోగాలు, విచారణలు లేకపోయినా ఇలా వీరిపై కక్ష సాధింపుతో వేదించడం రాజ్యాంగ ఉల్లంఘన కిందకి వస్తుందని ఎంపీ అన్నారు. ఐఏఎస్, రెవెన్యూ అధికారులకు పోస్టింగ్ లేకపోయినా జీతాలు చెల్లించబడుతుండగా, పోలీస్ అధికారులకు జీతాలు చెల్లించబడటం లేదని ఈ వివక్ష మరింతగా బాధాకరమని విచారం వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా రాష్ట్రంలో ఇంత మంది ఐఏఎస్, ఐపీఎస్ లకి పోస్టింగ్ ఇవ్వకుండా రాష్ట్రంలో ఐఏఎస్, ఐపీఎస్ ల కొరత ఉందని పక్క రాష్ట్రాలలో పని చేసే వారిని ఆంధ్రప్రదేశ్ కి పంపవలసిందిగా కేంద్ర ప్రభుత్వానికి లేఖలు రాయడం రాష్ట్ర ప్రభుత్వ కక్ష సాధింపు ధోరణికి నిదర్శనమని అన్నారు.గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన మార్గదర్శకాలకూ ఇది వ్యతిరేకమని, సీనియర్ పోలీస్ అధికారులను ఉద్దేశపూర్వకంగా పోస్టింగ్ లేకుండా ఉంచడం ద్వారా ప్రజల పన్నుల సొమ్మును వృథా చేయడమేనన్నారు. ఈ చర్యల ద్వారా పాలనా పారదర్శకతను, నైతికతను, రాజ్యాంగ విలువలను తుంగలో తొక్కారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అందువలన కేంద్ర హోం మంత్రిత్వ శాఖ తక్షణం ఈ వ్యవహారంలో జోక్యం చేసుకొని అందరికీ తగిన పోస్టింగులు వెంటనే కల్పిస్తూ పెండింగ్ జీతాలు, అలవెన్సులు చెల్లించాలని కోరారు. ఈ అక్రమ వైఖరికి బాధ్యత వహించే అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

# అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాల అమలు





- **రుద్రంగి మండలాన్ని అన్నీ రంగాల్లో అభివృద్ధి చేస్తా**
- **రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**
- **నూతన రేషన్ కార్డులను పంపిణీ చేసిన ప్రభుత్వ విప్**

**నేటి సాక్షి ప్రతినిధి, రుద్రంగి : ( కోక్కుల వంశీ ) :**రాష్ట్రంలోని అర్హులైన పేదలందరికీ ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలు చేస్తుందని, ఇందులో భాగంగా నూతన రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నామని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.శనివారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ రుద్రంగి మండల కేంద్రంలోని శుభం గార్డెన్స్ లో రుద్రంగి మండలానికి చెందిన లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ,నూతన రేషన్ కార్డుల మంజూరు ప్రక్రియ నిరంతరాయంగా కొనసాగుతుందని అన్నారు. పేద ప్రజలకు రేషన్ కార్డు ఒక గుర్తింపు కార్డు గా మారిందని, దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు రేషన్ కార్డు తో పాటు గత ఉమ్మడి రాష్ట్రంలో 2 లక్షల రూపాయల ఆరోగ్యశ్రీ కార్డు అప్పటి ప్రభుత్వం అందించిందని, ప్రస్తుతం మన ప్రజా ప్రభుత్వంలో నూతన రేషన్ కార్డు పొందిన ప్రతి కుటుంబానికి 10 లక్షల రూపాయల ఆరోగ్యశ్రీ పథకం వర్తిస్తుందని అన్నారు.రేషన్ కార్డు ద్వారా సన్న బియ్యం సరఫరా చేయడం ఉగాది నుంచి ప్రారంభించామని, దీనితో రేషన్ కార్డ్ ప్రాముఖ్యత గణనీయంగా పెరిగిందని అన్నారు. రేషన్ కార్డు పొందిన లబ్ధిదారుల్లో భవిష్యత్తులో అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తున్నామని అన్నారు. ధనిక రాష్ట్రం తెలంగాణను గత పాలకులు అప్పుల కుప్పగా మార్చి ఆర్థిక వ్యవస్థను విధ్వంసం చేశారని ప్రభుత్వ విప్ ధ్వజమెత్తారు. ఆర్థికంగా రాష్ట్రం ఇబ్బందులు పడుతున్నప్పటికీ గత పాలకుల హయంలో ప్రారంభించిన పథకాలను కొనసాగిస్తూనే, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన మాట మేరకు ఒక్కొక్క హామీ అమలు చేస్తున్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల వ్యవధిలో రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితి 10 లక్షలకు పెంపు, మహిళలకు ఆర్టిసి బస్సులో ఉచిత బస్సు ప్రయాణం పథకాలను ప్రారంభించామని అన్నారు.ఆరోగ్య శ్రీ, వ్యవసాయానికి ఉచిత విద్యుత్ ఫీజు రీయింబర్స్ మెంట్ వంటి పథకాలను కొనసాగిస్తూ అదనంగా పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు 500 రూపాయల గ్యాస్ సిలిండర్ సరఫరా చేస్తున్నామని, 25 లక్షల రైతులకు 2 లక్షల వరకు పంట రుణ మాఫీ, సన్న వడ్లకు క్వింటాళ్ల 500 బోనస్, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రెసిడెన్షియల్ పాఠశాలలో 40% డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్ చార్జీల పెంపు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం వంటి అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల చేపట్టామని అన్నారు.

### రుద్రంగి మండల అభివృద్ధికి కృషి

రుద్రంగి మండల కేంద్రంతో పాటు మండలాన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్తానని విప్ పేర్కొన్నారు.. ఇప్పటికే మండల కేంద్రంలో 30 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని, రుద్రంగి మండల కేంద్రంలో ఏటీసీ కళాశాల మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.. కోటి 50 లక్షలతో గ్రామం మధ్యలో సిసి రోడ్డు నిర్మాణం చేసినట్లు పేర్కొన్నారు..

### రాజన్న ఆలయ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు

రాజన్న ఆలయా అభివృద్ధికి, రోడ్డు వెడల్పు పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని తెలిపారం.. కొందరు మాట్లాడుతూ బ్రిడ్జి నిర్మాణం పనులు ఎప్పుడు పూర్తి చేస్తారని అంటున్నరని కానీ మీరు 2015 కొబ్బరి కాయ కొట్టి కనీసం భూ సేకరణ కూడ చేయలేదన్నారు.. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రితో మాట్లాడి 6 కోట్ల నిధులు భూ సేకరణ కోసం మంజూరి చేయడం జరిగిందన్నారు రానున్న రోజుల్లో ప్రజలందరూ ఏకతాటి పైకి వచ్చి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ఆశీర్వాదాలు అందజేయాలని పేర్కొన్నారు ..

# ఆర్జీ 2 జిఎం కు మాజీ ఎమ్మెల్యే వినతి పత్రం

- **రామగుండం లో కక్షసాధింపు పాలన నడుస్తోంది**
- **టిబిజికెఎస్ నాయకులను బదిలీల పేరిట ఇబ్బందులు పెడుతున్నారు**



**నేటి సాక్షి గోదావరిఖని (రమేష్) :** రామగుండం లో కక్ష సాధింపు పాలన సాగుతుందని ,సింగరేణి లో రాజకీయ జోక్యం ఎక్కువ అయ్యింది. తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం నాయకులను బదిలీలతో వారిని మానసికంగా అందోళనకు గురిచేస్తున్నారని రామగుండం మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్ అన్నారు. టి.బి.జి.కె.ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు రామమూర్తి నాయకులు బాలసాని కోమురయ్య బదిలీలు నిలిపి వేయాలని శనివారం ఆర్జీ 2 జిఎం కు మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ వినతి పత్రం అందించారు. అనంతరం మిడియాతో మాట్లాడుతూ... తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రామమూర్తి, నాయకులు బాలసాని కొమురయ్య లను అకారణంగా బదిలీ చేయటం అత్యంత విచారకరం అన్నారు. ఎలాంటి ఫిర్యాదులు లేనప్పటికిని ఈ బదిలీలు చేయటం కార్మిక వర్గాన్ని భయభ్రాంతులకు గురి చేసే చర్యగా అన్నారు.మాదాసి రామమూర్తికి 13 నెలల సర్వీసు, బాలస్వామి కొమరయ్యకు 8 నెలల సర్వీస్ మాత్రమే ఉంది. పదవి విరమణకు దగ్గరగా ఉన్న సమయంలో బదిలీ చేయటం ఆ కుటుంబాలను మానసికంగా, ఆర్థికంగా ఇబ్బంది పెట్టి చర్య మాత్రమే అవుతుందన్నారు ఏకపక్షంగా, ఆకారణంగా చేసిన బదిలీలను రాజకీయ ప్రేరేపిత చర్య అని, పనిలో ప్రతిభ, వృత్తి పట్ల నిబద్ధత కలిగిన ఉత్తమ ఉద్యోగులను బదిలీ చేయడం సంస్థకే నష్టదాయకం అన్నారు. ఒకే కుటుంబం, ఒకే లక్ష్యం, ఒకే గమ్యం నినాదంతో పనిచేసి సింగరేణి సంస్థ లో రాజకీయ జోక్యాన్ని కూడా తీవ్రంగా ఖండిస్తున్నామని , బదిలీ చేసిన వారిమి సర్వీస్ కాలాన్ని, వారి పనితీరులను పరిగణలోకి తీసుకొని మానవతా దృక్పథంతో తక్షణమే వారి బదిలీలను నిలుపు చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో నాయకులు అయులి శ్రీనివాస్,నారాయణదాసు, మారుతి, ప్రభాకర్ రెడ్డి, తిరుపతి తదితరులు పాల్గొన్నారు

# జిడికె 11ఇంక్లైన్ గనినీ ఆకస్మిక తనిఖీ

**జిఎం డి.లలిత్ కుమార్**



**నేటి సాక్షి గోదావరిఖని(రమేష్) :**ఈ రోజు జిడికె 11ఇంక్లైన్ గనినీ అర్జీ.1 ఏరియా జిఎం శ్రీ డి.లలిత్ కుమార్ ఆకస్మిక తనీకి చేయటం జరిగింది.ఈ సందర్భంగా ముందుగా గని ఏజెంట్ కార్యాలయం నందు గనికి సంబంధించిన మ్యాపులను పరిశీలించారు, గని యొక్క వివిధ సీమ్ ల ప్యానెల్ మరియు గని యొక్క ప్లాన్ లను పరిశీలించటం జరిగింది. గని యొక్క ఉత్పత్తి, ఉత్పాదకతను, గని లొ తీసుకోవల్సిన రక్షణ చర్యల గురించి వివరించటం జరిగింది. తధనంతరం గని లోని 3 సీమ్ ఎల్.హెచ్.డి సెక్షన్ నందు పని స్థలము లను పరిశీలించారు, గని లోని ఎల్.హెచ్.డి సెక్షన్ లోని అన్ని పని స్థలాలలో వెంటిలేషన్ ఇన్స్ట్రుమెంట్స్ తో గాలి క్వాలిటీ మరియు క్వాంటిటీ చెక్ చేశారు. కార్మికులు అందరూ వెంటిలేషన్ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు నడకదూర భారం తగ్గించడానికి ఫోర్ సిమ్ టు డిప్ మ్యాన్ రైడింగ్ చైర్ లిఫ్ట్ త్వరగా స్టార్ట్ చేయాలని కోరారు. రెండు నెలలలోమ్యాన్ రైడింగ్ స్టార్ట్ చేపిస్తామని జిఎం చెప్పారు. మెటీరియల్ ట్రాన్స్పోర్ట్ కోసం ఎండ్ లెస్ హాలరు, ఎల్.హెచ్.డి. పెట్టమని తెలియజేశారు. మెటీరియల్ మోయడానికి కష్టమైన పని స్థలంలో ఇబ్బందిగా ఉన్నందున పని స్థలాలకు దగ్గరగా ఏర్పాటు చేయాలని జిఎంను కోరారు. కష్టమైన పని పరిస్థితిలో కార్మికులు పనిచేస్తున్నందుకు జిఎం వారిని అభినందించారు. ఉద్యోగులు ఆహారపు అలవాట్లు ఆరోగ్యం పై జాగ్రత్తలు పాటిస్తూ రక్షణతో కూడిన ఉత్పత్తి తీయాలని కోరారు.

రక్షణ మరియు సేఫ్టీ కి సంబంధించిన ఏర్పాట్లు చూడాలని గని అధికారులకు మరియు సూపర్వైజర్లకు సూచనలను చేశారు. గనిలో వెంటిలేషన్ కోసం తీసుకుంటున్న చర్యలను తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు. మరింతగా ఇంప్రూవ్మెంట్ చేయాలని కంప్లైంట్స్ రాకుండా పనిచేయాలని సూచించారు. ప్రతి ఒక్కరు తప్పని సరిగా రక్షణతో పని చేయాలని, అధికారుల మరియు సూపర్ వైజర్ల యొక్క సలహాలను పాటిస్తూ రక్షణతో పని చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో గని ఏజెంట్ చిలక శ్రీనివాస్, గని మేనేజర్ బి. మల్లేశం, గని వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ యాస శ్రీనివాస్, గని అసిస్టెంట్ పిట్ సెక్రెటరీ జి.నరేష్ ఇతర అధికారులు పాల్గొనడం జరిగింది.

# వ్యక్తిపై కత్తులతో దాడి తీవ్ర గాయాలు

**ఆసుపత్రికి తరలింపు.**



**నేటి సాక్షి,నారాయణపేట, జులై 19:**పేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలో మహబూబ్నగర్ దారిలో కురువ వెంకటేష్ పై గుర్తుతెలియని కొందరు వ్యక్తులు శనివారం రాత్రి 8:30 గంటల ప్రాంతంలో కత్తులతో దాడి చేశారంటూ.... తీవ్ర గాయాలతో ఉన్న అంబులెన్స్ లో మరికల్ పట్టణంలోని దర్శిని హాస్పిటల్ కు తరలించారు. ఈ విషయంపై గ్రామస్తులు మరికల్ పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఆసుపత్రికి ఆసుపత్రికి పరిశీలించారు.

# శిశు మంమదిర్ లో బోనాల సందడి



**నేటి సాక్షి, కరీంనగర్:** ఆషాఢ బోనాలను పురస్కరించుకొని కరీంనగర్‌లోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ హై స్కూల్‌లో శనివారం బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు బోనం వండి, అమ్మవారికి సమర్పించారు. ఈ సందర్భగా ప్రధానాచార్యలు సముద్రాల రాజమౌళి మాట్లాడుతూ సంస్కృతి, సంప్రదాయాన్ని కాపాడుకుంటూ తెలంగాణ వైభవాన్ని, బోనాల విశిష్టత రాబోయే తరాలకు అందించాలని పిలుపునిచ్చారు. అమ్మవారు, పోతరాజు వేషధారణలో విద్యార్థులు ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.